VISALAANDHRA VIJAYAWADA Phone No. 876

8 పేజీలు రెండణాలు రిజిష్టర్డు నెం A 193

వినియోగదారుల సంఘంపట్ల ఉత్సాహం కనబడడం లేదట

లండన్, సెప్టెంబరు 15

కర్నూలు రాజ్యాల 'వినియోగదారుల సంఘం' పనిని విమర్శిస్తూ ఆశించినంత ఉత్సాహం నిర్మిత దేశాలలో కనబడటంలేదని లండనులో రాజకీయజ్ఞులు అభిప్రాయపడ్డారు. పైపెచ్చు ఆ పథకం ప్రమాదభరితమని బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు మీద నిర్మిత దేశాలవారంతా భావిస్తున్న విషయం కూడా మీకు తెలిసివున్నారు.

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: ఆదివారం సెప్టెంబరు 16, 1956 ★ సంచిక 207

చైనా సాయుధబలాల్లో నుంచి 27 లక్షల సైనికుల తగ్గింపు

పెకింగ్, సెప్టెంబరు 16

చైనా సాయుధ బలాల్లోనుంచి 27 లక్షల మంది సైనికులను తగ్గిస్తూ చైనా జాతీయ శాసనసభ స్థాయీ సంఘం నిర్ణయించింది.

నాజర్ ప్రతిపాదించిన సమావేశానికి భారత, రష్యాల సమ్మతి

చైనా, పాకిస్తాన్ మొదలయిన మరొక 18 దేశాలుకూడా సమ్మతించాయని కెయిరోలో అధికారప్రకటన

నాజర్ ఆహ్వానంపై కెయిరోకు కృష్ణమీనన్ ప్రయాణం

కెయిరో, సెప్టెంబరు 14

సూయజ్ విషయమై 'సంప్రతింపుల సమితి'ని ఏర్పరిచేందుకు ప్రపంచంలోని అన్ని దేశాలతోనూ ఒక సమావేశం జరపాలని నాజర్ ఇటీవల చేసిన ప్రతిపాదనకు సోవియట్, భారత దేశాలతో సహా ఇరవైయొక్క దేశాలు సమ్మతిని తెలిపాయి. ఈజిప్టు ప్రభుత్వ సమాచారశాఖ అధికారి ఈ విషయాన్ని ప్రకటించారు.

టర్కీ, సిరియా, పాకిస్తాన్, ఇండోనేషియా, లిబియా, సౌదీఅరేబియా, యెమెన్, పోలండ్, స్పెయిన్, చెకోస్లొవేకియా, హంగరీ, బల్గేరియా, యుగోస్లావియాలు.

తూర్పుజర్మనీ ప్రధాని ప్రకటన

బెర్లిన్, సెప్టెంబరు 14

నాజర్ ప్రతిపాదనకు తూర్పు జర్మనీమద్దతని తూర్పుజర్మనీ ప్రధాని ఒటో గ్రోటెవాల్ నేడు పత్రికా గోష్ఠిలో ప్రకటించారు. 1888వ సంవత్సరపు ఒప్పందమైన కంటికం చేసిన జర్మన్ సామ్రాజ్యానికి వారసుణ్ణి కనుక నేనూ, కాలువ వినియోగదారుల తరఫున ఈ సమావేశంలో పాల్గొనే అధికారం తూర్పు జర్మనీకున్నదని అయన తెలిపారు.

కైరోకు కృష్ణమీనన్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

ఈజిప్టు అధ్యక్షుడు కర్నల్ నాజర్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ వి. కె. కృష్ణమీనన్ రేపు విమానంపై కైరోకు బయలుదేరుతున్నారు. బ్రిటిష్ పార్లమెంటులో సూయజ్ సమస్యపై చర్చ జరగడానికి పూర్వమే ఈ ఆహ్వానం వచ్చిందని తెలుస్తోంది.

కెయిరోకి సోవియట్ పైలట్ నావికుల ఆగమనం

స్పెయిన్, యుగోస్లావ్ నావికులుకూడా

కెయిరో, సెప్టెంబరు 14

సూయజ్ కాలువలో పైలట్‌లుగా పనిచేయడానికి రావలసిన సోవియట్ నావికులలో మొదటిజట్టు కెయిరో చేరుకొన్నదని ఈజిప్టు అధికారవార్తా సంస్థ అయిన మెడటి ఆసియా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

సోవియట్ పైలట్‌లు మాత్రమేగాక స్పెయిన్, పోలండు, యుగోస్లావియా మొదలయిన దేశాలనుండి కూడా నావికులు వచ్చారు.

బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలకు తమకు మానుకోవలసిన పాత కంపెనీ ఉద్యోగులు, పైలట్ నావికులకు ఈజిప్టు 'అధికారుల ప్యాస్‌పోర్టులిచ్చి కెయిరోకు రానివ్వడానికి అన్ని సౌకర్యాలూ కలిగిస్తున్నాను. అంతా కట్టుబట్టుకొని 14 వ తేదీకి పనులు మానివేయాలని బ్రిటిష్, ఫ్రెంచి పెత్తనం కింద ఉన్న పాత సూయజ్ కంపెనీ ఆదేశించడం వల్ల సూయజ్ కాలువలోని ఈజిప్టు తరఫున పనిచేస్తున్న మిగతా సిబ్బంది అంతా ఒకే నాటికి ప్యాస్‌పోర్టుల కోసం ఎగబడ్డారు. అయినా విసుగులేకుండా, ఈజిప్టు అధికారులు రాత్రిం బవళ్లూ పనిచేసి వాళ్లకు ప్యాస్‌పోర్టు లిస్తున్నారు. ఈరోజు సెలవురోజు అయినప్పటికీ సెలవు మానుకొని పనిచేస్తున్నారు.

సూయజ్ కాలువ సిబ్బందిలో 852 మందికి పైగా తమ ఆదేశాన్ననుసరించి రేపటికుండి పనులు మానివేస్తారని సూయజ్ కంపెనీ పారిస్‌లో ఒక ప్రకటన చేసింది. వీరిలో 240 మంది పైలట్ నావికులు.

నావలేవీ నిలిచిపోలేదు

పోర్టుసయీద్, సెప్టెంబరు 15

ఈ వేళ అర్ధరాత్రివరకే సూయజ్ కాలువనుండా ఉత్తరానికీ, దక్షిణానికీ ప్రయాణం చేయవలసిన నౌకల్నీ, ఒక్కటయినా మిగలకుండా కాలువనుండా వెళ్ళిపోయాయి. ఉదయాన్నే దక్షిణదిక్కుగా ప్రయాణం చేయడానికి 15 నౌకలు సిద్ధంగా ఉన్నాయి.

సూయజ్ పై కొలంబో రాజ్యాల సంప్రతింపులు

నిరంతరంసాగుతూండాలని అయాదేశాల దౌత్యప్రతినిధులకు ప్రధాని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

సూయజ్ సమస్య క్లిష్టంగా వున్నంత కాలమూ కొలంబో రాజ్యాలు అయిదూ పరస్పరం సంప్రతింపులు జరుపుకొంటూ వుండాలని ప్రధాని నెహ్రూ నేడు సూచన చేశారు.

ప్రధాని ఆహ్వానాన్ని పురస్కరించుకొని బర్మా, ఇండోనేషియా, లంక, పాకిస్తాన్ దౌత్య ప్రతినిధులు నేటి ఉదయం విదేశాంగ శాఖ కార్యాలయంలో కలుసుకొన్నప్పుడు ఈ సూచన చేశారని అధికార కేంద్రాలు తెలుపుతోంది.

సూయజ్ సమస్య తాజా పరిణామాలనుగురించీ, దాని తీవ్రతనుగురించీ ప్రధాని నెహ్రూ తన దృక్పథాన్ని ఈ దౌత్య ప్రతినిధులకు వివరించారు. ఇవన్నీ వారి రాజధాని సంప్రతింపులకు ఇప్పటికీ అవకాశం కలదని అయన చెప్పినట్లు తెలుస్తోంది.

కొలంబో రాజ్యాల పరస్పర సంప్రతింపులు సాగించడం అవసరమని అయన నొక్కి చెప్పారు. కాగా త్వరలో ఈ రాజ్యాల ప్రధాన మంత్రుల సమావేశం జరపడంవల్ల సూయజ్ సమస్యకు సంబంధించినంతవరకు కలిగే ప్రయోజనం ఏమీ వుండబోదని కూడా అయన చెప్పారు.

బర్మా దౌత్యప్రతినిధి యుథాన్ హూంగ్, ఇండోనేషియా దౌత్యప్రతినిధి కాజిన్నాసిస్, లంక దౌత్యప్రతినిధి పీరిస్, పాకిస్తాన్ దౌత్యప్రతినిధి ఫిదా హుసేన్ ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఈ సమావేశంలో శ్రీ కృష్ణ మీనన్, విదేశాంగ కార్యదర్శి దర్గా, కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ దేశాయి కూడా పాల్గొన్నారు. సమావేశం గంటన్నరసేపు జరిగింది.

పశ్చిమ రాజ్యాల పథకానికి పాక్ విముఖత

కరాచీ, సెప్టెంబరు 14

సూయజ్ కాలువ 'వినియోగదారుల సంఘాన్ని' ఏర్పరచేందుకు పశ్చిమరాజ్యాలు చేసుకొన్న పథకాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం నేడుఖండించింది. పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడిక విడుదల పత్రికాగోష్ఠిలో స్పష్టం చేశారు.

సూయజ్ సమస్యను ఐ. రా. సమితిలో పెట్టాలని మరొకసారి అయన అన్నారు.

సూయజ్ విషయమై సంప్రతింపుల పద్ధతిని ఏర్పరిచేందుకు అన్ని దేశాలతోనూ సమావేశం జరపాలన్న నాజర్ ప్రతిపాదనకు పాకిస్తాన్ ప్రభుత్వం సమ్మతించింది.

పాక్ విదేశాంగమంత్రి అయిన మలిక్ ఫిరోజ్‌ఖాన్‌నూన్ ఈజిప్టు రాయబారి నేడు కలుసుకున్నారు.

ముస్లింలీగ్ ధోరణి

సూయజ్ కాలువ విషయమై అధ్యక్షులు నాజర్ ఇస్తున్న హామీలు అంగీకార యోగ్యములని ముస్లింలీగ్ కార్యవర్గం తీర్మానించింది.

అందులోనూ, అంతర్జాతీయ సలహా పాటించేందుకు ఈజిప్టు అంగీకరిస్తున్నప్పుడు, ఇక సూయజ్ విషయమై విశేష ఆందోళన అవసరం మన్నవి ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రజల్లో వ్యాపించడం ప్రారంభమైంది

కాలువ వినియోగదారులసంఘాన్ని ఏర్పాటుచేస్తున్న దేశాలు కాలువ ద్వారా నౌకలను నడిపించడానికి తమ పైలట్లనే ఉపయోగించి ప్రయత్నించిన పక్షంలో ఘర్షణ సంభవిస్తుందని భావిస్తున్నారు.

అట్టి పరిస్థితిలో ఈజిప్టుకి చెందిన మార్గాలుంటాయి: అలాంటి పైలట్లను అనుమతించడం – అంటే లొంగిపోవడమన్నమాటే; లేకపోతే అడ్డుకోవడం – అంటే యుద్ధానికి సిద్ధపడడమన్నమాటే.

సామ్రాజ్యవాదుల ఉమ్మడి పెత్తనానికి సూయజ్ నువదలం

కెయిరో రేడియో ప్రకటన

లండన్, సెప్టెంబరు 14

"సూయజ్ కాలువను సామ్రాజ్యవాదుల ఉమ్మడి పెత్తనంకింద ఉంచే ఏ వ్యవస్థనూ ఈజిప్టు సమ్మతించదు" అని కెయిరో రేడియో నేడు ఖచ్చితంగా తెలియజేసింది.

సూయజ్ కాలువ విషయమై సంప్రతింపుల సంఘాన్ని ఏర్పరిచేందుకు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు మూడూ కలిసి ఒక పథకాన్ని తయారు చేశాయని డల్లెస్ చేసిన ప్రకటన పూర్తి పొరపాటని ప్రసారం చేసిన కొంటనే కెయిరో రేడియో పై ప్రకటన చేసింది.

"సామ్రాజ్యవాద వర్గం అర్థం ఒక్కటే. ఈజిప్టు తన స్వాధీనమైన హక్కులపైనే, స్వాధీనాధికారాలపైన దురాక్రమణ సాగించేందుకు శాంతి ప్రభుత్వాలు నిర్ణయించుకున్నాయనేది ఒక్కటే దీని అర్థం.

"సూయజ్ కాలువ వ్యవహారాలను నిర్వహించే హక్కుకోసం ఈజిప్టు పూర్తిగా ఉంది. కాలువపై తన సార్వభౌమాధికారాలను ఏ మాత్రమూ తగ్గించుకోవడానికి ఈజిప్టుకు లేదు. అయినప్పటికీ, సూయజ్ సమస్య శాంతియుత పరిష్కారానికి ఈజిప్టు విముఖం ఏమీకాదు," అని కెయిరో రేడియో తెలిపింది.

ooooooo

ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ

కలకత్తాలో అక్టోబరు ఆఖరున

కలకత్తా, సెప్టెంబరు 14

అక్టోబరు 31 నుండి 24 వరకూ కలకత్తాలో ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయమహాసభ జరుగుతుందని పార్టీ పశ్చిమ బెంగాల్ శాఖ కార్యదర్శి శ్రీ సురేశచంద్ర చౌధరి అన్నారు.

సాధారణంగా పార్టీ మహాసభ డిసెంబరులో జరగడం పరిపాటి అనీ, వచ్చే ఎన్నికల దృష్ట్యా ఈ ఏడాది అక్టోబరులో జరుగుతుందనీ అయన వివరించారు.

ఈజిప్టు సహకారం లేనిదే పాశ్చాత్య పథకం పనిచేయదు

బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యలు

లండన్, సెప్టెంబరు 15

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు తలపెట్టిన 'సూయజ్ వినియోగదారుల సంఘం' సక్రమంగా పనిచేయగలగడంపూర్తిగా ఈజిప్టు సహకారం మీదనే ఆధారపడి ఉన్నదని ఇంచుమించు బ్రిటిష్ పత్రికలన్నీ వ్యాఖ్యానిస్తున్నాయి.

కాలువలో పూడిక తీయడం, సిగ్నల్స్ ఇవ్వడం, మొదలైన పనులన్నిటికీ ఈజిప్టు సహకారం అత్యవసరమనీ, అది లేకపోతే ఈ పథకం ఏమీ పనిచేయదనీ అంటున్నాయి.

'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రిక ఇలా రాస్తూంది:

"ఈజిప్టు సహకరించకపోతే బలవంతంగా కాలువను సూయజ్ కాలువ నుండా నడిపించు కోవాలనే ఉద్దేశం ఎవరికీలేదు. అలా చేయాలనుకోవడాన్ని సాధ్యం కాదు. ఎందువల్లనంటే ఈజిప్టు తలచుకుంటేనాలు కాలువలో రాకపోకల నన్నిటినీ పూర్తిగా స్తంభింప చేయగలదు."

కొత్త సంస్థానికి మేనేజింగ్ డైరెక్టరుగా ఒక అమెరికన్ ఉండకూడదని కూడా ఈ పత్రిక రాసింది.

సూయజ్ కాలువలో పడుతూ వస్తున్న పైలట్ నావికులు మొదలయిన వారి వందరినీ పారిపోకుండా చూడమని కోరుతారనీ, అక్కడ నుండి ఎవ్వరూ పడిపోతే అప్పుడు విమానాలలో సూయజ్‌కు వెళ్ళి తిరిగి పనులలో చేరేందుకు వారిని సిద్ధంగా ఉంచుతారనీ బ్రిటిష్ పత్రికలు నేడు వెల్లడి చేశాయి. తిరిగి పనుల్లోకి వెళ్లేటప్పుడు కొత్తగా ఏర్పడే 'వినియోగదారుల సంఘం' ఉద్యోగులుగానే వారు వెళ్తారట.

సూయజ్ కాలువనుండా ఇంతవరకు రోజుకి 40-50 నౌకలు చొప్పున ప్రయాణం చేసేవనీ, ఇప్పటి సిబ్బంది అంతా వచ్చి చేసిన తరువాత 15-20 నౌకలన్నా ఎక్కువ ఈజిప్టువారు నడపలేరనీ, అందువల్ల ఆది సోమవారాల నాడు కాలువ రెండు మొదట్లోనూ 30-40 నౌకలు నిలవ వుండిపోతాయనీ 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రిక ఊహాగానం సాగించింది.

వినియోగదారుల సభనుండి రష్యాఇండియామినహాయింపు

తమను బలపరచిన దేశాలకు మాత్రమే బ్రిటన్ ఆహ్వానాలు

లండన్, సెప్టెంబరు 14

సూయజ్ కాలువ వినియోగదారుల సంఘాన్ని ఏర్పరచటానికి నిమిత్తం బుధవారంనాడు బ్రిటిష్ ప్రభుత్వం లండనులో ఒక సమావేశం తలపెట్టిందని బ్రిటిష్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

కెనాల్ లండన్ సమావేశంలో డల్లెస్ పథకాన్ని బలపరిచిన 18 దేశాలూ బ్రిటను, అమెరికా, ఫ్రాన్సులు మినహా తక్కిన 15 దేశాలకూ ప్రభుత్వం ఆహ్వానాలు పంపిందని ఈ ప్రకటన తెలిపింది.

బ్రిటన్, అమెరికా ఫ్రాన్సు ప్రభుత్వాలు మూడింటి తరఫునా బ్రిటన్ ఈ ఆహ్వానాలు పంపింది.

లండన్ సమావేశంలో డల్లెస్ పథకాన్ని వ్యతిరేకించిన సోవియట్, భారత, లంక, ఇండోనేషియా దేశాలకు ఆహ్వానాలు పంపలేదని విదేశాంగ శాఖాధికారులు తెలిపారు.

ఈ ఆహ్వానాలు పంపేముందు ఈ 15 దేశాల దౌత్య ప్రతినిధులతోనూ, బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ తన కార్యాలయంలో సంప్రతింపులు జరిపారు.

రేపు అయన పారిస్‌వెళ్ళి ఫ్రెంచి విదేశాంగమంత్రి పినేతో మంతనాలు జరుపుతారు.

బుధవారం సమావేశం ప్రారంభిస్తుండగానే, బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికా విదేశాంగ మంత్రులు ముగ్గురూ ప్రత్యేకంగా సమావేశమై సమాలోచనలు జరుపుతారు.

లండన్ సమావేశం సోమవారం డల్లెస్ పయనం

వాషింగ్టన్, సెప్టెంబరు 14

సూయజ్ విషయమై చర్చలకొరకు అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ సోమవారం విమానంలో లండన్ వెళ్తున్నారని అమెరికా ప్రభుత్వ కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.

సూయజ్ సమస్యపై నే డిక్కడ డల్లెస్‌కీ, బ్రిటిష్ మంత్రులకీ చర్చలు జరిగినమీదటే లండనులో సమావేశం జరిగిందని ఈ ప్రకటన తెలిపింది.

ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆస్ట్రేలియా ప్రధాని, ఇటీవల కాలువలో చర్చలు జరిపిన కర్నల్ నాజర్ మంత్రివర్గ కమిటీ అధ్యక్షుడూ అయిన కామన్వెల్త్ మెంజీస్‌కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

లండన్ సమావేశంలో డల్లెస్ పథకాన్ని బలపరిచిన 18 దేశాల ప్రతినిధుల సమావేశాన్ని బ్రిటిష్ ప్రభుత్వం తిరిగి పిలిచేందుకు బ్రిటిష్ ప్రభుత్వం ఆహ్వానం మీదనే డల్లెస్ వెళ్తున్నారని, ఈ ప్రకటన వివరించింది. ఆ సమావేశం బుధవారం జరుగుతుందట.

1888వ సంవత్సరపు ఒప్పందం ప్రకారం సూయజ్ కాలువ తన అంతర్జాతీయ ప్రాధాన్యాన్ని తిరిగి సంపాదించేందుకు శాంతియుత మార్గాల ద్వారా ప్రయత్నించవలసి అమెరికా అధ్యక్షుని ఆ ప్రకటన తెలిపింది.

నెహ్రూ ప్రకటనకు ఐ.ఎన్.టి.యు.సి. వర్గాల అభినందన

ఐ.ఎన్.టి.యు.సి. కార్యాలయం, సెప్టెంబరు 14

సూయజ్ కాలువ వినియోగదారుల సంఘాన్ని ఏర్పరచాలని పశ్చిమ రాజ్యాలు చేపట్టిన పథకంలో యుద్ధప్రమాదం ఇమిడి ఉన్నదని భారత ప్రధాని నెహ్రూ, గట్టిగా ఖండించడాన్ని ఐ. ఎన్. టి. యు. సి. ప్రతినిధి వర్గాలు అధికభాగం ఎంతగానో అభినందించింది. ఆసియా-ఆఫ్రికా గ్రూపునకు సంబంధించిన వారే కాకుండా, ఇతర ప్రతినిధివర్గాలు కూడా అభినందించాయి.

నెహ్రూ ఖండన సభాలంలో వచ్చిందని కూడా వారంటున్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. అత్యంత శీఘ్రంగా ఉద్దేశం బ్రిటన్, ఫ్రాన్సులకు ఉన్నదని ఎవరూ అనలేకపోగా, సభాలంలో ప్రధాని నెహ్రూ, లంక ప్రధాని బండారు నాయకే కూడా, ఖచ్చితంగా ప్రకటించిన వైఖరి, ఐ. ఎన్. టి. యు. సి. ఎదుటికి తెచ్చేందుకు బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు తమ సముఖతను ఇప్పుడు సుస్పష్టం చేయడానికి ఉపకరించిందని వీరంటున్నారు.

పశ్చిమ రాజ్యాలు ఐ. ఎన్. టి. యు. సి. పూర్తిగా అత్యంత శీఘ్రంగా అనుకూలపరచుకోవడానికి అందోళన ఒక దశలో ఐ. ఎన్. టి. యు. సి. వర్గాలు అలముకుంటే.

ఇప్పుడు, సూయజ్ చర్య అవసరమైనప్పుడు సమస్యను ఐ. ఎన్. టి. యు. సి. ఎదుట పెడతామని పశ్చిమ రాజ్యాలవారు ఖచ్చితంగా ప్రకటించడం ఈ ఆందోళనను తొలగించింది. ఐ. ఎన్. టి. యు. సి. కార్యకర్తల సత్ప్రవర్తనలు చేయగలవనే అభిప్రాయం కూడా వుంది.

ఐ. ఎన్. టి. యు. సి. లో ఈజిప్టు కార్యవర్గ ప్రతినిధీ, ఇరాక్ ప్రతినిధీ ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శిని నిన్న విడివిడిగా కలుసుకున్నారు.

సూయజ్ సమస్యపై భద్రతాసమితికి ఫిర్యాదు

ఈజిప్టు ప్రభుత్వ నిర్ణయం

కెయిరో, సెప్టెంబరు 14

వినియోగదారుల సంఘం పథకాన్ని అమలుజరుపుతామని పశ్చిమరాజ్యాలు ప్రకటించడంతో, ఈ చర్య తన సరిహద్దులలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తుందని భద్రతా సమితికి ఫిర్యాదు చేయడానికి ఈజిప్టుప్రభుత్వం నిశ్చయించింది.

గత 48 గంటలలో అధ్యక్షుడు నాజర్, మిత్రదేశాలైన ఇండియా, సోవియట్, ఇండోనేషియా, లంక మున్నగువాటితో సూయజ్ సమస్యను భద్రతాసమితికి నివేదించడం గురించి సంప్రదించినట్లు తెలుస్తున్నది. భద్రతాసమితికి ఈ సమస్యను తీసుకుపోవచ్చునని ఈజిప్టుకు నాజర్‌కు చెప్పినట్లు అనధికారవార్తలు తెలుపుతున్నాయి.

వినియోగదారుల సంఘంతో ఈజిప్టు సహకరించని పక్షంలో తాము భద్రతా సమితికి వెళ్ళనున్నామనీ, "ఇతరమార్గాలు" అవలంబించడమా చేయగలమని బ్రిటన్–ఫ్రాన్సులు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే. దీని అర్థం బలప్రయోగంతో తమ నౌకలను కాలువనుండా తీసుకువెడతామని పశ్చిమ రాజ్యాలు పరిగణించవచ్చునని ఈజిప్టులోనూ, ఇతర తూర్పు ప్రదేశాలలో ఎక్కడ ప్రజలు చేరినా ఈజిప్టు భూభాగంపై మరొక యుద్ధం ప్రారంభమవుతుందా అనే విషయం గురించి చర్చించుకుంటున్నారు.

వినియోగదారులసంఘం కార్యకలాపాలకు ఈజిప్టు ప్రభుత్వం అడ్డు వచ్చినట్లయితే, తమ హక్కులను స్థాపించుకోవడం కోసం బ్రిటన్, ఫ్రాన్సులు అవసరమైన చర్యలు తీసుకుంటాయని ఈరెండు ప్రకటించడంతో సంఘర్షణ తప్పదనే అభిప్రాయం ప్రజలలో వ్యాపిస్తోంది.

కెయిరోలో నేడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నదని పి. టి. ఐ ప్రత్యేక విలేఖరి రాస్తున్నాడు. క్లబ్బులలో, హోటళ్ళలో, బహిరంగ ప్రదేశాలలో ఎక్కడ ప్రజలు చేరినా ఈజిప్టు భూభాగంపై మరొక యుద్ధం ప్రారంభమవుతుందా అనే విషయం గురించి చర్చించుకుంటున్నారు.

వినియోగదారులసంఘం కార్యకలాపాలకు ఈజిప్టు ప్రభుత్వం అడ్డు వచ్చినట్లయితే, తమ హక్కులను స్థాపించుకోవడం కోసం బ్రిటన్, ఫ్రాన్సులు అవసరమైన చర్యలు తీసుకుంటాయని ఈరెండు ప్రకటించడంతో సంఘర్షణ తప్పదనే అభిప్రాయం

యుద్ధం తప్పదా?

ఈజిప్టు ప్రజలలో వ్యక్తమవుతున్న ఆందోళన

కెయిరో, సెప్టెంబరు 14

కాలువగురించి జాతీయం సూయజ్ సమస్యపై యుద్ధంతప్పదనే అభిప్రాయాన్ని ఇక్కడివ్వరూ అంతగా పట్టించుకోవడంలేదు; ఈ వారం వారంత ధీమాగాలేరు. సాయుధ సంఘర్షణని నివారించలేమనీ అనే అభిప్రాయం ప్రజలలో వ్యాపిస్తూంది.

కెయిరోలో నేడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నదని పి. టి. ఐ ప్రత్యేక విలేఖరి రాస్తున్నాడు. క్లబ్బులలో, హోటళ్ళలో, బహిరంగ ప్రదేశాలలో ఎక్కడ ప్రజలు చేరినా ఈజిప్టు భూభాగంపై మరొక యుద్ధం ప్రారంభమవుతుందా అనే విషయం గురించి చర్చించుకుంటున్నారు.

వినియోగదారులసంఘం కార్యకలాపాలకు ఈజిప్టు ప్రభుత్వం అడ్డు వచ్చినట్లయితే, తమ హక్కులను స్థాపించుకోవడం కోసం బ్రిటన్, ఫ్రాన్సులు అవసరమైన చర్యలు తీసుకుంటాయని ఈరెండు ప్రకటించడంతో సంఘర్షణ తప్పదనే అభిప్రాయం

విశాఖ, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో త్వరలో చౌకడిపోలు

స్థాపించనున్నట్లు రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ పాయ్ ప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 15

చౌక నిత్యావసర డిపోలను ఇక పనిచేయబోయే విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలలోనూ సహకారసంఘాలు నెల్లూరుజిల్లాలోనూ స్థాపిస్తామని రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ పాయ్ నేడు సర్వులవారికి చెప్పారు.

ఈ జిల్లాల్లో ఉపాధ్యాయులూ, ప్రభుత్వోద్యోగులూ మున్నగు మధ్యతరగతివారు ఎక్కువగావున్న కేంద్రాలలో మాత్రమే ఈ డిపోలను ప్రారంభిస్తామని చెప్పారు. అక్కడ అక్షరజ్ఞానం కలిగిన వారు కాబట్టి ఈ డిపోలను సమర్థవంతంగా నడపగలరని తాము నమ్ముతున్నామని ఆయన తెలిపారు.

ఈ డిపోలలో నిత్యావసర వస్తువులు (రేషనింగ్ సరుకులు) ఏమున్నా అవి కాలు, పడి పడకొండరకాలవి మాత్రమే వుంటాయి అన్నారు.

ఈ డిపోలను సహకార సంఘాలు నిర్వహిస్తాయన్నారు. ఈ డిపోలకు కావలసిన నిత్యావసర వస్తువులు కేంద్రం నిల్వల నుండి విడుదల చేస్తామన్నారు.

రాష్ట్రం అంతటా కూడా ఈ చౌక డిపోలను ఎందుకు నెలకొల్పరాదనీ, ఇప్పుడు చౌకడిపోలు కావాలని ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించగా, ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని తీరా సహకారులు తెలుపుతున్నారు.

ఈ డిపోలలో నిత్యావసర వస్తువులు ఎక్కడా కొనడంలేదని శ్రీ పాయ్ చెప్పారు.

మద్రాసులో ప్రస్తుతం వున్న 1000 డిపోల ఆధునీకరణ పని ఈ నాటి నుండి ప్రారంభిస్తున్నామన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ చౌక డిపోలలో కేంద్రం నిత్యావసరాలు అమ్మడం సాధ్యం కాదని ఆయన చెప్పారు. కాగా ఆంధ్ర రాష్ట్రం నిత్యావసరాలను ఈ డిపోలలో అమ్మగలదా అని అడిగారు.

ఈ డిపోలలో నిత్యావసర వస్తువులు కొనుక్కోవాలి అని కోరారు.

ఈ డిపోలలో నిత్యావసర వస్తువులు (రేషనింగ్ సరుకులు) ఏమున్నా అవి కాలు, పడి పడకొండరకాలవి మాత్రమే వుంటాయి అన్నారు.

ఈ డిపోలను సహకార సంఘాలు నిర్వహిస్తాయన్నారు. ఈ డిపోలకు కావలసిన నిత్యావసర వస్తువులు కేంద్రం నిల్వల నుండి విడుదల చేస్తామన్నారు.

రాష్ట్రం అంతటా కూడా ఈ చౌక డిపోలను ఎందుకు నెలకొల్పరాదనీ అని విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ చౌకడిపోలు కావాలని ఎవరూ కోరడంలేదని తీరా సహకారులు తెలుపుతున్నారు.

నిత్యావసర వస్తువులు ఎవరూ కొనడంలేదని శ్రీ పాయ్ చెప్పారు.

మద్రాసులో ప్రస్తుతం వున్న 1000 డిపోల ఆధునీకరణ పని ఈ నాటి నుండి ప్రారంభిస్తున్నామన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ చౌక డిపోలలో కేంద్రం నిత్యావసర వస్తువులు అమ్మడం సాధ్యం కాదని ఆయన చెప్పారు. కాగా ఆంధ్ర రాష్ట్రం నిత్యావసర వస్తువులను ఈ డిపోలలో అమ్మగలదా అని అడిగారు.

అనంతపురంలో ఇటీవల కమ్యూనిస్టు ప్రజా సోషలిస్టుపార్టీలవారు సంయుక్తంగా చేసిన ఒక కరపత్రం నుండి ఆయన ఫిరకలు వివరాలు ఎత్తిచూపుతూ నిత్యావసరాలు 1956 నాటి నాటికీ పోల్చిచూస్తే 1955లో కంటేనమాట నిజమేనని 1952-53 నాటి ధరలతో పోల్చిచూస్తే ఏమీ కాదని చెప్పారు.

మన రాజకీయాలు :

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీలో నాయకత్వానికి పోటాపోటీలు

విశాలాంధ్ర ఏర్పడేసమయమూ, నూతన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమవ్వబోయే ముహూర్తం సమీపించేకొద్దీ ఒకవైపు పోటీ దగ్గరకు వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమ ముఖ్యమంత్రి ఎవరా ? అనే ప్రశ్న అందరోటా వినబడుతోంది.

హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు తొలి రాష్ట్రశాసనసభా నాయకత్వానికి పోటీ చేయమంటున్నారు. రాష్ట్ర రాజకీయ రంగం వదలి, పార్లమెంటు రాజకీయాల్లో ప్రవేశించాలని అభిలషించుకున్నట్లు రూఢిగా తెలుస్తుంది. అందుచేత నూతన ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి పోటీ తీవ్రరూపం దాల్చవచ్చు. ఉభయ ప్రాంతాల కాంగ్రెసునాయకుల్లోనూ తీవ్రభిన్నాభిప్రాయాలు ప్రారంభమయ్యాయి' వివిధ గ్రూపుల మధ్య మంతనాలు సాగుతున్నాయి.

ఆంధ్రలోని గ్రూపులు

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘంలో శ్రీ సంజీవరెడ్డి - అల్లూరి గ్రూపు బలంగా వుంది. రాష్ట్ర కాంగ్రెసులో మెజారిటీయే గాక జిల్లా కాంగ్రెసు సంఘాల్లోకూడా హెచ్చు భాగం వీరివేపుల్లో వున్నాయి.

కర్ ఎన్నికలతర్వాత కాంగ్రెస్‌లో చేరిన లోక్ పార్టీవారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షపదవికి శ్రీ గోపాలరెడ్డి రంగాగారిని పోటీపెట్టి ఓడిపోయారు. ఐతే ఈ గ్రూపువారు ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగ్రూపుతో కలసి వున్నందువల్ల ఆంధ్ర అసెంబ్లీలో తగినంత ప్రాబల్యం కలిగివున్నారు.

ఐతే ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రతి విషయంలోనూ తాము చెప్పినట్లు నడవకపోతే నేమి, నాకు దురకమనీ గోపాలరెడ్డిగారపై లోక్ గ్రూప్ వారికి అసంతృప్తివుంది. అందుచేత తమ నాయకుడైన శ్రీ గోగినేని రంగనాయకులు గారిని రాష్ట్ర రాజకీయాల్లోకి తెచ్చి, యూనైటెడ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి నాయకుణ్ణి చేయాలనే తాపత్రయం వుంది. అందుకొరకు వీరు ఆంధ్ర శాసనసభ్యులలో విశ్వప్రయత్నం చేస్తున్నారు. బలహీనులను కొనివేయడం కూడ జరుగుతోంది.

సంతకాల సేకరణ

కాని రంగనాయకులగారిని నాయకుడిగా ఎన్నుకోవాలని వీరు చేసిన కృషికి 35 సంతకాలకంటే హెచ్చు రాలేదని తెలుస్తోంది. దానితో గోపాలరెడ్డి గ్రూపు నుంచి విడిపోవాలనే ప్రయత్నం విరమించారు. రంగా-గోపాలరెడ్డి గ్రూపులు రెండూకలసి సంజీవరెడ్డి గ్రూపును ఓడించాలనే నిర్ణయానికి వచ్చారు.

కొత్తయెత్తుగడ కొంతవరకు ఫలించిందని ఈ గ్రూపువారు చెప్పుకుంటున్నారు. వీరి గ్రూపును బలపర్చే "ప్రజారాజ్యం" పత్రికలు తమకు 101 మంది వున్నట్లు బాహాటంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఐతే వీరు సంతకాల సేకరించడంలో ఎవరు నాయకుడనే సమస్యను తేల్చకుండా, మెజారిటీ అభిప్రాయాన్ని బట్టి నిర్ణయించుదామని వ్యవహారం సాగించుతున్నారట. అందుచేత సంజీవరెడ్డి గ్రూపును ఓడించాలనే ఉమ్మడి లక్ష్యం ఒకవైపున వీరికున్నా, రెండో వైపున రంగా - గోపాలరెడ్డి గ్రూపుల మధ్య మనస్పర్థలు లేక పోలేదు.

భూస్వాముల పాబల్యం

ఐతే రంగా-గోపాలరెడ్డి గ్రూపుల మధ్య ఉభయులకూ సన్నిహితమైన ఒక రాజకీయ లక్ష్యం కూడా లేక పోలేదు. అదేమిటంటే అమృతసర్ కాంగ్రెస్ ఆమోదించిన భూ సంస్కరణలను, ద్వితీయ ప్రణాళికలో చేర్చవలసిన అమలు జరుపకుండా అడ్డుపడాలనే విషయంలో వీరంతా ఏకైక లక్ష్యం కలిగి వున్నారు.

నెల్లూరు జిల్లాలోని బడాభూస్వాములలో ఎక్కువమంది శ్రీ గోపాలరెడ్డి గ్రూపుకు అండగా వున్నారు. గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ధనిక భూస్వాములలో ఎక్కువమంది రంగా గ్రూపు పక్కన వున్నారు. వల్లపల్లిరాజా, కొలగపూడి రామకృష్ణ, హరిశ్చంద్ర ప్రసాద్ వంటివారి డబ్బు సహాయం మెండుగా వుంది. భూసంస్కరణలను అమలు జరపకుండా అరికట్టేందుకు, కాంగ్రెసు సంస్థను, మంత్రివర్గాన్ని స్వాధీనం చేసుకోవాలని వీరు యీ భూస్వాములతా తాపత్రయ పడుతున్నారు.

సంజీవరెడ్డి - అల్లూరి గ్రూపు

రెండో గ్రూపులోకూడ భూస్వాములు వున్నారు. కాని వారికి అంతగా ప్రాబల్యంలేదు. అంతేగాక బ్రిటీషు వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న పాత కాంగ్రెసువాదులలో ఎక్కువమంది ఈ గ్రూపులోనే వున్నారు. అందుచేత సమాజంగా కాంగ్రెసు తీర్మానాలను, రెండవ ప్రణాళికలోని భూసంస్కరణలను అమలు జరపాలనే వైఖరి వీరిలో స్పష్టతకువచ్చి వుంది. రాష్ట్ర కాంగ్రెసు సంఘం భూసంస్కరణల విషయమై చేసిన తీర్మానం అందుకొక నిదర్శనం. ఎన్నికల తరువాతి, కిర్నూలు జిల్లా కాంగ్రెసు సంఘాలుకూడ అలాగే తీర్మానించాయి. తూర్పు కృష్ణాలో హెచ్చుమంది పాత కాంగ్రెసువాదులు జల్లపల్లి గ్రూపుకు వ్యతిరేకించడంకూడ అదేవైపు ఖరుని తెలుపుతుంది.

ఐతే ఈ గ్రూపు నాయకులు ఆంధ్ర అసెంబ్లీలోగాని, మంత్రివర్గంలోగాని తాము కావాలంటున్న భూసంస్కరణలకై వారు నిలబడి పోరాడలేదు. కనుకనే వీరంతా అమలు జరిపేందుకు కృషి చేయలేదు కాలంతారి బిల్లును మంత్రి అభివృద్ధి నిరోధకంగా ప్రభుత్వం మార్చుతూంటే మిదలకుండా తిరిగొంటారు. అందుచేత తాము చేసే వాదనలకు బద్ధులై నిలబడతారనే విశ్వాసం ప్రజల్లో సంపాదించలేక పోయారు. కాని విశాలాంధ్ర నిర్మాణం విషయంలోమాత్రం ఇతర ప్రజాస్వామ్యవాదులందరితో కలసి గట్టిగా కృషి చేశారు.

తెలంగాణా కాంగ్రెస్‌లో గ్రూపులు

తెలంగాణా కాంగ్రెసు వారిలో రావు—రెడ్డి గ్రూపులు ప్రధానమైనవి. తెలంగాణా ప్రజా కాంగ్రెసు, ఎక్కువ జిల్లా కాంగ్రెసు సంఘాలు రంగారెడ్డి, చెన్నారెడ్డిగార్ల గ్రూపు చేతుల్లో వున్నాయి. నిరంకుశ భూస్వాముల్లో ఎక్కువమంది, విసునూరు రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాపరెడ్డి వంటివారు ఈ గ్రూపుకు అండగా వున్నారు. విశాలాంధ్ర నిర్మాణాన్ని వ్యతిరేకించుతూ చివరకూ ఈ గ్రూపు పోరాడింది. కర్నూలు జిల్లా సమాజకు తొత్తులుగా పనిచేసిన వారిలో ఎక్కువమంది ఈ గ్రూపులో వున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి గ్రూపుకు తెలంగాణా కాంగ్రెసు శాసనసభా పార్టీలో మెజారిటీవుంది. విశాలాంధ్ర నిర్మాణంకొరకు ఇతర ప్రజాస్వామ్యవాదులందరితో కలసి కృషిచేశారు. ఈ గ్రూపులోకూడ భూస్వాములున్నారు. కర్షకులలోనూ, పట్టణ మేధావుల్లోనూ ఎక్కువమంది ఈ గ్రూపును బలపరుస్తున్నారు. పాత కాంగ్రెసువాదులలోనూ, నైజాం వ్యతిరేక పుడ్యమాల్లో పాల్గొన్న వారిలోనూ అత్యధిక సంఖ్యాకులు ఈ గ్రూపులో వున్నారు.

భూసంస్కరణలపై వైఖరి

హైద్రాబాద్‌లో ప్రవేశపెట్టిన భూసంస్కరణలను తిరగతోడాలనే ప్రయత్నం రెడ్డిగ్రూపు. వీరి నాయకుడైన చెన్నారెడ్డిగారికి గోగినేని రంగనాయకులగారితో సన్నిహిత సంబంధముంది. నూతన ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలను అమలు జరుగకుండా అరికట్టాలనే ఉమ్మడి లక్ష్యంతో వీరిద్దరూ చేగులకలిసే అవకాశముంది. తమ చేతుల్లోవున్న రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని వినియోగించుకొని రాబోవు ఎన్నికల్లో తమ వారిని ఎక్కువ మందిని తెచ్చుకుని, శాసనసభా పార్టీలో కూడ తమ గ్రూపుకు మెజారిటీ సంపాదించాలనేది వీరి తాపత్రయం.

తెలంగాణాలోని భూసంస్కరణలను, ఆంధ్రప్రాంతానికంతటికీ విస్తరింపజేయడానికి రావు గ్రూపులోని వారు సుముఖులని చెప్పుకుంటున్నారు. వీరు సంజీవరెడ్డి గ్రూపుకు సన్నిహితంగా వుంటున్నారనీ, ఉభయులూ కలసి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభా పార్టీలో నాయకత్వం కొరకు పోటీ చేస్తారనీ తెలుస్తూంది. ఐతేఇప్పటిదాకా శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు పోటీచేయమనే అంటున్నారు.

హైదరాబాదు నిరసన

కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకుని ఎన్నికకు విషయంలో గ్రూపుల మధ్య తీవ్రవాదాలు రచ్చకెక్కినందుకు, కొందరు సంతకాల సేకరణకు పూనుకున్నందుకూ కాంగ్రెసు హైకమాండు నిరసన తెలిపిందనీ, మాజీ లోక్ పార్టీ వారిని సంజాయిషీ అడిగిందనీ వార్తలు వచ్చాయి.

ద్వితీయ ప్రణాళికను, అందులోని భూసంస్కరణను తాము అమలు జరుపుతామని చెబుతూ సంజీవరెడ్డి గ్రూపు హైకమాండు విశ్వాసాన్ని తిరిగి సంపాదించడానికి ప్రయత్నించుతూంది. సంగా - చెన్నారెడ్డి గ్రూపు తమకు అండగావున్న భూస్వాముల దమ్ములో కాంగ్రెసు శాసనసభా పార్టీలో మెజారిటీ సంపాదించాలని విశ్వప్రయత్నం చేస్తోంది.

కొలది రోజుల్లో అవతరించనున్న ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీలోని ఈ అంతరంగిక గుర్రుగుటలకు చాలప్రాముఖ్యతవుంది. వీనిలో ముఖాముఖి క్షుణ్ణం, పదవీకాంక్షలతోపాటు ఇతర సమస్యలుకూడా ముడిపడి వున్నాయి. ముఖ్యంగా ద్వితీయ ప్రణాళికలో సూచించిన మేరకైనా భూ సంస్కరణలు అమలు జరగాలా లేదా అనే విషయం ఇమిడివుంది. అందుచేత యావదాంధ్రదేశంలోనూ వున్న ప్రజాస్వామ్యవాదులంతా ఈ విషయాలను జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది.

పరిశ్రమ నిర్వహణలో కార్మికుల పాత్ర

విదేశాల్లో పరిశీలనకు ప్రతినిధి బృందం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

పరిశ్రమల నిర్వహణలో కార్మికులు పాల్గొనే విధానాన్ని యూరపు దేశాలలో పరిశీలించడంకోసం యాజమానులూ, కార్మికులూ ప్రభుత్వాధికారులూ గల ఒక ప్రతినిధి బృందం త్వరలోనే ఇక్కడనుంచి బయలుదేరనున్నది. దీనికి కార్మికశాఖ కార్యదర్శి శ్రీ విశ్వనాథ్ నాయకత్వంవహిస్తారు.

వీరు బెల్జియం, వారాలపాటు ఫ్రాన్సు, జర్మనీ, ఇంగ్లండు, పశ్చిమ జర్మనీ, స్వీడన్, యుగోస్లావియాలలో పర్యటిస్తారు.

విశాఖపట్నం రేవు రవాణాశాఖకు అప్పగింత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

ఇంతవరకూ రైల్వేశాఖవారి ఆధీనంలోవున్న విశాఖపట్నం రేవును ఇటువైపు రవాణాశాఖవారికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వం ఈవిషయమై ఒక ప్రకటనచేస్తూ అసలు ఈ రేవును యుద్ధ రవాణా సంఘంవారు 1946 లో రైల్వే శాఖకు అప్పగించారనీ నాటి నుంచీ దీన్ని రవాణాశాఖకు అప్పగించాలని ప్రభుత్వం ఆలోచిస్తూనే వుందనీ చెప్పుకొన్నారు. పార్లమెంటు అందవాల సంఘంవారు ఈ రేవును రవాణాశాఖకు అప్పజెప్పాలని సిఫార్సు చేసినందున ఇప్పుడు అప్పగిస్తున్నామన్నారు. దీనివల్ల పెద్ద రేవులన్నీ ఒకే మంత్రిత్వ శాఖకింద వుంటాయన్నారు.

మతోద్రేకాలు రెచ్చగొట్టే ప్రయత్నాలకు నిందన

ఎనిమిదిమంది తూర్పు బెంగాల్ శాసనసభ్యుల సంయుక్త ప్రకటన

ఢాకా, సెప్టెంబరు 14

కర్ఫ్యూల కారకులు కొందరు తూర్పు పాకిస్తాన్‌లో మతోద్రేకాలను రెచ్చగొట్టి కొత్త రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పనులను తప్పక్రిందులు చేయడానికి ప్రయత్నిస్తున్నారని నేడు తూర్పు పాకిస్తాన్ శాసన సభ్యులు ఎనిమిది మంది ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఈ వేళనే ముస్లింలీగ్ శాసనసభ్యుడు ఫజ్లుల్ కాదిర్ చౌదరి ఒక బహిరంగసభ జరిపి ఇస్లాం మతప్రవక్తపై నిందలు వేసిన వారిమీద చర్యలు తీసుకోవాలని, భారత ప్రభుత్వానికి గట్టి అభ్యంతరి తెలపాలని ఒక తీర్మానం చేయించారు.

ఆ సభ అనంతరం నగరంలో దుండగీళ్ళు చెలరేగి సినిమా హాలుల మీద రాళ్ళుదేయడం, మిఠాయి దుకాణాలు దోచుకోవడం ప్రారంభించారు. నారాయణగంజ్‌లో ఒకరు కొట్టారు కూడా.

ఈ ఘటనలతో నగరంలో వున్న కొద్దిపాటి హిందువులు భయభ్రాంతులయి వీధుల్లోకి రావడం మానివేశారు.

అవామీలీగ్ శాసన సభ్యులూ, పోలీసు బలగాలూ వీధులలోకి వచ్చి శాంతికిభంగం కలిగించవలదని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాష్ట్రంలో మతకల్లోలాలు పుట్టించి, కొత్త వీర్పడిన అభివృద్ధికర, ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని చిక్కుల్లో పెట్టేటందుకై కొందరు స్వార్థపరులు తహతహలాడుతున్నారనీ వారి వలలో పడవద్దనీ 'సంఘవాద్' అనే దినపత్రిక సంపాదకీయంలో నేడు ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ఆహారి సమస్యను పరిష్కరించేటందుకై నూతన రాష్ట్రప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను భగ్నపరచడానికే ఈ అల్లరి రేపుతున్నారని ఇత్తెఫాక్, ఇత్తేహాద్ అనే దినపత్రికలు కూడా వ్రాశాయి.

బొంబాయిలో భారతీయ విద్యాభవన్ ప్రకటించిన మత ప్రవక్తలపై పుస్తకములో మహమ్మదుపై నిందలున్నాయనే పాకును ఇక్కడ కల్లోలకారకు లుపయోగించుకొంటున్నారు ఈ పుస్తకాన్ని భవనంవారు ప్రచారంలోంచి ఉపసంహరించారు కూడ.

హైదరాబాద్‌లోని కార్మికుల సమ్మె వ్యతిరేకి వాయిదా

శ్రీ మక్దూం మొహియుద్దీన్ ప్రకటన

హైద్రాబాద్, సెప్టెంబరు 14

జీతాల పెంపుదలకోసం సెప్టెంబరు 18వ తేదీనుండి హైద్రాబాద్‌లో జరుగవలసిన కార్మికుల సమ్మె వ్యతిరేకి వాయిదా వేయబడింది.

ఈ విషయాన్ని నేడు అఖిల హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ మక్దూం మొహియుద్దీన్ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

తమదాను సంప్రతింపులద్వారా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే దృష్ట్యా ఈనిర్ణయాన్ని తీసుకొన్నామని శ్రీ మక్దూం తెలిపారు.

సమ్మె నోటీసు యిచ్చిన కార్మిక సంఘాలన్నీ మధ్యవర్తిత్వపు సంప్రతింపులలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అయితే సమ్మెకోసం ప్రయత్నాలను విరమించవద్దని ఆయన హెచ్చరిక చేశారు ఈ మధ్య కాలంలో కార్మికులు తమ సంఘాలను సంఘటిత పరచుకోవాలని కోరారు.

సోషలిస్టుల నాయకత్వాన గల మజదూర్ సంఘం నేటి రాత్రి వరకూ సమ్మె వాయిదా వేయడం విషయమై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

సూయజ్ సమస్య

ఢిల్లీ దౌత్యవర్గాల్లో తీవ్రసంచలనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

సూయజ్ కాలువ వాడకంపార్లమెంటుని ఏర్పరచాలని పశ్చిమ రాజ్యాలవారు చేసిన ప్రకటనతో రెండవ రోజుకూడా ఢిల్లీ దౌత్యవర్గాలలో తీవ్ర సంచలనం గోచరిస్తోంది.

ప్రధాని నెహ్రూ నేటి మధ్యాహ్నం విశేషాంగ శాఖ కార్యాలయంలో సోవియట్ రాయబారి మెన్షికోవ్‌ని కలుసుకొన్నారు. వారు ఈ యుద్ధ సూయజ్ సమస్యను గురించే చర్చించి వుంటారని తెలుస్తోంది. విశేషాంగ శాఖ కార్యాలయానికి ఈజిప్ట్, ఇటలీ, ఇరాక్ దేశాల రాయబారులు కూడా వచ్చారు. ఆయా రాజధానులకు సూయజ్ సంక్షోభం ప్రారంభమైన నాటినుంచీ ఈజిప్ట్ రాయబారి మహ విశేషాంగ శాఖ కార్యాలయానికి తిరగ వస్తున్నారు. నేడాయన తమ ప్రభుత్వం పంపిన ఒక లేఖను విశేషాంగ కార్యదర్శి శ్రీ దత్తుకు అందజేశారు.

ఇటలీ రాయబారి భారతవిశేషాంగ కార్యదర్శిని కలుసుకొనడానికి చాలా ప్రాముఖ్యం వుందని దౌత్యవర్గాల వారంటున్నారు. కాలవవాడకంపార్లమెంటు సంఘంపట్ల ఇటలీ ప్రభుత్వం అంత సుముఖంగాలేదని అవధిభారతవర్గాల వారంటున్నారు. శాంతియుత పంథ్రతింపులద్వారానే ఈ సమస్యను పరిష్కరించాలని ఇటలీ ప్రభుత్వం భావిస్తున్నట్లు చెపుతున్నారు.

ఇరాక్ రాయబారి శ్రీ వి. కృష్ణమీనన్‌ని కలుసుకొన్నారు. సూయజ్ సంక్షోభం విషయంలో ఇరాక్ చాల చిత్రమైన స్థితిలో వుందని ఇక్కడి పరిశీలకులంటున్నారు. ఇరాక్ పశ్చిమరాజ్యాలు నిర్మించిన బాగ్దాద్ కూటమిలో వుంది. అందుకని బ్రిటిష్ ప్రభుత్వం ఒత్తిడికి లోనయి అరబ్ లీగులోకూడా ఇరాక్‌కు సభ్యత్వం వుంది. అందుకని ఈజిప్ట్‌పట్ల మనసా అభిమానం వుండడం సహజం. రోజు రోజులలో ఇరాక్ రాయబారి ఈజిప్ట్‌పట్ల సానుభూతి చూపించారు. కాని మొన్న లండన్‌లో జరిగిన 22 దేశాల సమావేశంలో బ్రిటనుకు అనుకూలంగా ఓటువేశారు.

శ్రీ కృష్ణమీనన్ లండన్, పారిస్, న్యూయార్క్ ఎక్కడికైనా వెళ్ళడానికి సర్వసిద్ధం వున్నట్లు వార్తలు వస్తున్నాయి అయితే ఈ వార్తలను నేటి రాత్రివరకూ అధికారులెవ్వరూ ధృవీకరించలేదు.

నేడు కేంద్ర మంత్రివర్గం సమావేశం అయింది ఈ సమావేశంలో సూయజ్ సంక్షోభాన్ని గురించి చర్చలు జరిగాయనుకొంటున్నారు.

రవాణాశాఖ నౌకా విభాగంవారు కూడా ఈ సమస్యను గురించి చర్చించారు. సూయజ్ కాలవనుండా రాకపోకలు బంద్ అయిపోతే భారతదేశానికి ఏటా రు. 80 కోట్ల నష్టం వస్తుందని వారు అంచనా వేస్తున్నారు.

కాంగ్రెసు శాసనసభ నాయకత్వ సమస్య

ప్రకాశంగారితో సంజీవరెడ్డి గారి భేటీ

విజయవాడ, సెప్టెంబరు 15

ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మాజీ ముఖ్యమంత్రి ప్రకాశంపంతులుగారిని నేడు కలుసుకొన్నారు. వారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసనసభ నాయకుని ఎన్నిక సమస్యను చర్చించినట్లు తెలుస్తోంది.

రంగాగోపాలరెడ్డి అనుయాయులు ప్రారంభించిన సంతకాల కార్యక్రమం ఆగిపోవడంతో అది పూర్తిగా విఫలమైనట్లేనని ఇక్కడ అభిజ్ఞులైన కాంగ్రెసు వర్గాలవారంటున్నారు. సంతకాలు చేసిన వారిలో చాలామంది కాంగ్రెసు అధిష్టాన వర్గంవారి ఆదేశాన్ని ప్రజల్లో వచ్చిన విముఖతను పురస్కరించుకొని ఆ ఉద్యమంతో తెగతెంపులు చేసుకొన్నట్లు తెలుస్తోంది.

సంతకాలు చేసినవారిలో కొందరూ ఆ సంతకాలు సేకరించిన నాయకులలో కొందరూ ఇప్పుడు శ్రీబూర్గులరామకృష్ణరావుగారి అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నారనికూడా కాంగ్రెసు వర్గాలవారంటున్నారు.

సంతకాల ఉద్యమం నిర్వాహకులను సందర్శించడంకోసం అధిష్టాన వర్గంవారు వారిని ఢిల్లీకి పిలిపించారని కూడా ఈ వర్గాలవారంటున్నారు.

ఎన్నికల ఒప్పందంపై ప్ర.సో. పార్టీలో విభిన్నధోరణులు

నేటినుంచి సమావేశం కానున్న జాతీయ కార్యవర్గంలో తీవ్రచర్చలు సంభవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం సెప్టెంబరు 16 నుంచీ పదిరోజులపాటు బొంబాయిలో జరుగుతుంది. ఈ సమావేశంలో కమ్యూనిస్టుపార్టీతో ఎన్నికలపొత్తు అనే ప్రధాన చర్చనీయాంశంగా వుండగలదనుకొంటున్నారు.

ప్రజా సోషలిస్టుపార్టీ ఎన్నికల వ్యూహం, ముసాయిదా ఎన్నికల ప్రణాళిక అక్టోబరులో కలకత్తాలో జరుగనున్న మహాసభలో ప్రతిపాదించవలసిన తీర్మానాలను గురించి కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

వచ్చే ఎన్నికలలో వామపక్షాలు పరస్పరం పోటీలకు దిగి దక్షిణ పక్షాలకు బలం చేకూర్చరాదనీ అందుకని ప్రజాసోషలిస్టుపార్టీ కమ్యూనిస్టుపార్టీతో ఎన్నికలపొత్తు కుదుర్చుకోవాలనీ శ్రీ జయప్రకాశ్ నారాయణ లోగడ సూచించారు. కార్యవర్గం కిందటికంటే ఇప్పుడు సమావేశమైనపుడు ఈ సూచనపై చర్చలుజరిగాయి. కాని తీవ్రభేదాభిప్రాయాలు పొడసూపడంవల్ల అప్పుడా సూచనపై ఎట్టి నిర్ణయమూ చేయలేదు. ఆ సూచనను చర్చించవలసిందిగా కింది సంఘాలకూ, పార్టీ సభ్యులకూ విజ్ఞప్తిమాత్రం చేశారు.

ఆ ప్రకారం చర్చలు జరిగాయి. తిరువాన్కూరు కొచ్చిన్-కులబార్ ప్రజాసోషలిస్టుపార్టీలు, పశ్చిమబంగాల్ ప్రజాసోషలిస్టుపార్టీ ఈసూచనకు సుముఖత నూపాయి. ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్, మధ్యప్రదేశ్, బరిస్సా, పెప్సూ పార్టీలు ఆ సూచనను వ్యతిరేకించాయి.

ప్రతిపాదిత వాదం

ఎన్నికల పొత్తు సూచనను వ్యతిరేకించేవారు చేసే వాదన ఇది :

మత పార్టీలు, కమ్యూనిస్టు, కాంగ్రెసు పార్టీలతో ఎట్టి ఎన్నికల ఏర్పాటూ చేసుకోవలదని గయ తీర్మానంలో చేసిన నిర్వచనం ఇప్పటికీ కూడా వర్తిస్తుంది. ఆ సిద్ధాంతాన్ని మార్చడానికి తగిన పరిణామాలేవీ దేశంలో జరగలేదు. ఇక సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 20 వ మహాసభ ఫలితంగా కమ్యూనిస్టుపార్టీ దృక్పథంలో మార్పు ఏమైనావచ్చిందా అంటే అది వ్యూహానికి సంబంధించిన మార్పేకాని వారి ప్రాథమిక దృక్పథంలోమాత్రం మార్పేమీ లేనట్లేదు. మొన్న మార్చిలో జరిగిన సమావేశమైన అంతర్జాతీయ సోషలిస్టుకాన్ఫరెన్సు తీర్మానమే ఇందుకు ఉదాహరణ. వాయిదేసిన తీర్మానంలో కమ్యూనిస్టుపార్టీ ఎక్కువ కడలలో వచ్చిన మార్పులు వారి సిద్ధాంతాలు నిజంగా మారాయి అని చెప్పడానికి తగినంత గట్టిగా లేవనీ వారి నియంతృత్వం మారిందని రుజువు పరచడానికి చాలనీ పేర్కొన్నారు. అందుకని నియంతృత్వ పార్టీలతో ఐక్యసంఘటన నిర్మించవారాదని ప్రజాతంత్ర సోషలిజం లోగడ చేసిన నిర్ణయాన్ని మార్చుకొనవలసిన పని కనిపించడం లేదన్నారు.

పైగా కమ్యూనిస్టులు కూడా జబ్బస్తీ ఎత్తుగడలను విడిచిపెట్టలేదనడానికి బర్మా, పైనా సరిహద్దుసంఘటనలే సాక్షి.

అదీకాక ఇప్పుడు దేశంలో కొన్ని ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీ పలుకుబడి తగ్గిపోతోంది. ఇలాంటి దశలో వారితో పొత్తు పెట్టుకొనడం అంటే ఆ పార్టీకి తిరిగి పుట్టి చేయూర్చడమే కాగలదు.

అనుకూలుర వాదం

శ్రీ జయప్రకాశ్ నారాయణ, ఆయన సూచనను బలపరిచేవారూ చేసే వాదం ఇది :

దేశంలో వామపక్షాలన్నీ చీలిపోయి వుంటే వచ్చేఎన్నికలలో కాంగ్రెసును గట్టిగా ప్రతిఘటించడం అసంభవమైపోతుంది. ఎలాంటి ఎన్నికల ఒప్పందాలను చేసుకొన్నా వాటివల్ల ప్రజాసోషలిస్టుపార్టీ సిద్ధాంతాలనూ ఎత్తుగడలనూ మచ్చుకొనవలసిన పని లేదు. కమ్యూనిస్టు, సోషలిస్టు, కాంగ్రెసుల మధ్య ముక్కోణపు పోటీలు లేకుండా చూడ్డమే ఈ ఎన్నికల ఒప్పందం లక్ష్యం. ఇలాంటి ముక్కోణపు పోటీలవల్ల వామపక్షాల వోట్లు చీలిపోతాయి.

కాంగ్రెసుతో పొత్తు

అసలు ఎన్నికల పొత్తు చేసుకొనవలసివస్తే అది కాంగ్రెసుతో చేసుకొనడమే మంచిదని వాదించేవారు కూడ కొందరు ప్రజా సోషలిస్టు పార్టీలో వున్నారు కాంగ్రెసువారు సోషలిస్టు తిరపో సమాజనిర్మాణాన్ని తమ లక్ష్యంగా పెట్టుకొన్నారు. కాబట్టి, ఇలాంటి పొత్తు అవసరం అని వీరంటున్నారు.

లాంఛన ప్రాయమైన ఒప్పందం లేకపోయినప్పటికీ కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీలమధ్య ఏదో ఒకరికి మైన సర్దుబాటు వుండడం మంచిది అనేవారు కూడా కొందరుండివున్నారు ఇదిఒకరకమైన "కోక్యా-హెల్యా" విధానమనీ ప్రతిపక్షశక్తి క్షీణించకుండా ఎవరికికల బలంతో వారు కాంగ్రెసుతో పోటీచేయడానికి ఇది ఉపయోగిస్తుందనీ వారంటున్నారు.

అతివాద పక్షాలతో ఎన్నిక సర్దుబాట్లు

పశ్చిమ బెంగాల్ ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుని ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 14

ఎన్నికల సర్దుబాటుకోసం పశ్చిమ బెంగాల్ ప్రజాసోషలిస్టుపార్టీ ఇతర అతివాద పక్షాలతో సంప్రతింపులు జరుపుతూందని పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. సి. బెనర్జీ ప్రకటించారు.

వచ్చే ఎన్నికలలో ముక్కోణపు పోటీలు రాకూడదని అతివాద పార్టీలన్నీ భావిస్తున్నాయనీ, దానికి సర్దుబాట్లు చేసుకొంటే చాలనీ, ఒడంబడికలు అవసరమనీ తమ అభిప్రాయంగా శ్రీ బెనర్జీ అన్నారు

తమ పార్టి వచ్చే ఎన్నికలలో నాలుగు అంశాల ప్రణాళికతో పోటీలో దిగుతుందన్నారు వానిలో నిరుద్యోగ నివారణా, అవసరవస్తువుల ధరల తగ్గింపు ముఖ్యం.

ధరల పెరుగుదలకు అసమ్మతి తెలుపుతూ సెప్టెంబరు 25 న రాష్ట్రవ్యాపితంగా హర్తాల్ జరపడానికి విజ్ఞప్తి చేశామనీ, ఆదాడు ప్రతిపక్షాల బలాబలాలు బయట పడగలనని ఆయన అన్నారు.

రంపచోడవరంలో హాస్పిటల్ భవనం

రాజమండ్రి, సెప్టెంబరు 13

ఇక్కడికి 88 మైళ్ళలో వున్న రంపచోడవరంలో కొత్త హాస్పిటలు భవనానికి ఆంధ్ర ఆటవిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ గౌతులచ్చన్న నిన్న ప్రారంభం చేశారు.

హైద్రాబాద్‌లో జరిగిన తమిళ మహాకవి భారతి ఉత్సవాలకు లోక్ సభ స్పీకర్ అధ్యక్షత వహించారు.

హైదరాబాద్‌లో న్యాయంగా వ్యవహరిస్తే పారిశ్రామిక శాంతి సాధ్యమే

కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. ఎన్. గోవిందన్‌నాయర్ వివరణ

అలెప్పీ, సెప్టెంబరు 14

యజమానులు కార్మికులతో 'సక్రమంగా వ్యవహరిస్తే' తిరువాంకూర్ - కొచిన్‌లోని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు శాఖ పారిశ్రామిక శాంతిని కాపాడ్డానికి శక్తివంచన లేకుండా పనిచేస్తుందని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. ఎన్. గోవిందనాయర్ ప్రకటించారు.

ఈ మధ్య భారీ శ్రమల మంత్రి శ్రీ ఎం. ఎం. పా, రాష్ట్ర పరిపాలనా నిర్వహణాధికారి శ్రీ పి. ఎస్. రావుగార్లు రాష్ట్రంలో పరిశ్రమలు కాలూనుకొనేటందుకై రాష్ట్రంలో కొన్నేళ్లపాటు పారిశ్రామిక శాంతి కావాలని విజ్ఞప్తి చేశారు. దానికి సమాధానంగా శ్రీ గోవింద నాయరు పత్రికా విలేఖరుల సభలో ప్రసంగిస్తూ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుకోడానికి "తగు అవకాశాలు" వున్నాయన్నారు.

ట్రేడ్ యూనియన్

సీరియల్

సుంచోంగ్ డైరీ

రచన: రోమన్ కిమ్

అనువాదం: శ్రీ కొడవటిగంటి

4

ఈ యుద్ధంకూడా మొదటినుంచీ అంచనాలు తప్పింది.

అమెరికాకు ఎంతో పేరు ప్రతిష్ఠలు తెచ్చిన అత్యుత్తమమైన డివిజను అను మకార్థర్ కొరియాకు పంపాడు. 1945 ఫిబ్రవరిలో తగులబడిపోతున్న మనీలా నగరంలోకి ముందుగా ప్రవేశించినది మొదటి ఆర్మర్డ్ డివిజన్. అందుకే జపాను లొంగిపోయాక ముఖ్యపట్టణంలోకి ప్రవేశించే గౌరవాన్ని మకార్థర్ ఈడివిజనుకిచ్చాడు. లుజోన్ ద్వీపాన్ని పట్టుకుని, మా అగ్ర వ్యూహా రచయితా అయిన యువుషితా నాయకత్వంకింద గల పైన్యాలను నిర్వంసం చేసినది ఏడవ డివిజను. "జపానికి తక్కువకాని రెండవది" అన్న గౌరవాన్ని సంపాదించిన రెండవ డివిజను కార్మండ్ తీరానా, బ్రెట్టులోనూ, బోహీమియాలో మొట్టమొదట చేరినది. మొదటి సర్జెంట్ డివిజను గ్వడాల్ కెనాల్‌లోనూ, ఫిలిప్పీన్సులోనూ చాలా ఖ్యాతి సంపాదించుకున్నది. పెసిఫిక్ యుద్ధంలో ఈ డివిజను 18,837 బహుమానాలను సంపాదించుకున్నది. మా సేనలో గార్డ్సు, కువుమోతో, కనజాన డివిజన్లకు గల స్థానమే అమెరికన్ సేనలో ఈ పైన చెప్పిన డివిజన్లకున్నది.

అమెరికా సేనకు చెందిన నా ప్పజనరల్‌ను మాక్ కొరియాకు పంపాడు. నార్మండీనుంచి ఆ ప్రిన్సిపాయా దాకా యుద్ధం చేస్తూ వెళ్ళిన 20 వ కోర్కుకు ఆయన కుడు వాట్సన్ వారకా. పాటన్‌కూడా ఆయన కీర్తిని అనుభవించాడు. పాటన్‌కింద చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఉండిన హులబార్డ్‌గ ఉన్నాడు మొదటి సేనకు చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఉండిన విలియమ్ కీన్ ఉన్నాడు. ఉత్తర ఆఫ్రికాలో కీర్తి గడించిన లారెన్స్ కెయిజర్ ఉన్నాడు. 24 వ డివిజను "విక్టరీ డివిజన్" అన పేరు సంపాదించి పెట్టిన విలియమ్ ఎఫ్. డీన్ కూడా ఉన్నాడు.

ఇన్ని ప్రసిద్ధ అమెరికన్ డివిజన్లూ ఉండగా ప్రసిద్ధ అమెరికన్ జనరల్‌లూ ఇప్పుడు చేస్తున్న ఒక్క కృషీ ఏమిటంటే, పూసాన్ తీరమునుంచి సముద్రంలోకి తోలబడకుండా తమ్ముతాము కాపాడుకోవటం.

వీళ్ళు ఆఫ్రికాలో జర్మనులను పరిగెత్తించారు. పెసిఫిక్ దీవులలో శత్రువుల్ని కచ్చిడి చేశారు. కాని కొరియా ద్వీపకల్పంమీద వీరి పప్పు ఉడకలేదు. ఎందుచేత?

మాక్‌ను ఈమాట అడగటానికే వాషింగ్టన్ నుంచి విమానం మీద కాల్బలసైన్యాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ అయిన కాలిన్స్ విమానబలాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ అయిన డెన్నర్లు వెళ్లారు.

ముందుగా వాళ్ళు చేసిన పని తప్పు ఎవరిదా అని వెతకటం. దక్షిణకొరియా బలాలను దెబ్బతీయడమే తప్ప ఆత్మరక్షణ నేర్పవందుకుగాను రాబర్ట్సూ అవమానించి యింటికి పంపేశారు. ఉత్తరాదివాళ్ళు యుద్ధం చెయ్యరనీ అంతా సత్యంగా జరిగిపోతుందనీ చెప్పినందుకు అమెరికా కేంద్ర రహస్యశాఖకు అధిపతి అయిన అడ్మిరల్ హిల్లెన్స్ కొయెటర్‌ను డిస్మిస్ చేశారు. మాస్కోలో ఒక ప్రముఖ రాయబారిగా ఉండిన జనరల్ వీడెల్ స్మిత్‌ను ఆయనకు బదులుగా వేసుకున్నారు. అమోఘమైన అమెరికన్ డివిజనులు భంగపాటు చెందినందుకు, విక్టరీ డివిజన్ శాస్తా తియుజోన్‌లో "విశాఖపం" డివిజను అయినందుకూ, యుద్ధమంత్రి జాన్సన్‌కు అక్షింతలు పడ్డాయి.

ఒక్క మాక్ మాత్రం ఏ మాటాపడలేదు. కిందటి యుద్ధంలో ఆయన బతాన్‌నుంచి పరారీ అయిపోయినందుకు క్షమించారు. ఇప్పుడు కూడా దక్షిణ కొరియా సేనల విచ్ఛిత్తి మొదలుకుని తియుజోన్‌లో దుస్సంఘటన వరకూ అన్నింటికీ ఆయనను క్షమిస్తున్నారు.

కాని అన్నింటికన్న దారుణమేమంటే పథకం శాస్త్ర భగ్నం కావటం. దాని ఆచరణ ఆరంభంలోనే ఇంత విపత్తు కలుగుతుందని ఎవరన్నా అనుకున్నారా?

నియోల్‌నుంచి ఎంత ఆత్యవధిగా పారిపోవలిసి వచ్చిందంటే, ముళ్ళపైన కాగితాలు వాకిలిని చెయ్యటానికి కూడా లేకపోయింది. బాంబ్యాంగ్ సెన్, రక్షణమంత్రి సిన్ సన్ మోల ఇనపపెట్టెలలో ఉండిన పత్రాలన్నీ ఉత్తర కొరియావాళ్ళు చేతికి చిక్కాయి. ఉత్తరకొరియాపై వాడికి గాను తియాసుచేసిన పథకానికి సంబంధించిన రహస్య వివరాలను ఉత్తరాది పత్రికలు రోజు రోజూ ప్రచురించసాగాయి. వాటిలో మా బృందం తయారు చేసిన పత్రాలు కూడా ఉన్నాయి.

5

తరవాత స్థిమితంగా కథే, ఆయన మోకా, ఇదు మొదలైనవాళ్ళతో సంప్రదించి, విషయాలన్నీ సేకరిస్తాను. ప్రస్తుతానికి జరిగిన తీరుతో సంక్షిప్తంగా రాస్తాను. విశదాలలోకి వెళ్ళే వ్యవధిలేదు. పరిస్థితి కాస్త చక్కబడ్డాక ఓపికగా రాసుకోవచ్చు. ఇప్పటికి దీనితోనే సరిపెట్టుకోవాలి.

అమెరికన్ సైన్యంలో ఒక్కొక్కటిగా అనేక లోపాలు గోచరించాయి. కిందటి యుద్ధంలో ఈ సేనలు పారిపోతున్న జర్మన్ సేనలను వెంబడించివప్పుడు గాని, మాక్ బలాలు నిరాయుధంగా ఉన్న మా బలాలు ఆధీనంలోనుంచి ఒక్కొక్క దానినే వశపరచుకొన్నప్పుడు గాని ఈ లోపాలు తెలియరాలేదు.

నేను తొందరపడి ఆక్షేపించదలచుకోలేదు. అందుచేత ఈ లోపాలను గురించి రాయను. నా కళ్ళతో ప్రత్యక్షంగా చూసిన విషయాలను మాత్రమే రాస్తాను.

తియుజోన్ నుంచి చెనోంగ్ వెళ్ళే దారి వంబడి రోడ్డుపై బజాకాలూ, శరణార్థులూ బదిలేసి వుండటం చూచాను. 24వ డివిజన్ వాళ్లు ట్రక్కులలో దక్షిణానికి పారిపోతూ, వాహనాలు తేలిక చేసుకు సేటందుకు వాటిని పారేసి వెళ్ళారు.

ఉత్తర కొరియావాళ్ళ టాంకులు పెనక ప్రాంతంలో కనిపించాయని పుకారు పుట్టగానే తియుజోన్‌లో కలగారు పుట్టింది. దక్షిణ కొరియా బలాలను గాలికి వదిలి అమెరికనులు పారిపోయారు. ముందు టాంకులూ, తరవాత ఫిరంగులూ నిష్క్రమించాయి.

గ్వడాల్ కెనాల్‌లోనూ, ఫిలిప్పీన్సులోనూ, ప్రత్యేకించి ఓకినవాలోనూ అమెరికనులు బాగా యుద్ధం చేశారు. నాకు తెలుసు. పెయిటేలో దిగినాక 24వ డివిజను చాలా గొప్పపేరు వచ్చింది. మరి ఇదంతా ఏమిటి? అమెరికన్ సేనలో గల లోపాలన్నీ కొరియాలో ఎందుకు బయటపడ్డాయి. వాళ్ళకి కలియబడి యుద్ధం చెయ్యటమంటే భయం. రాత్రిపూట యుద్ధమంటే భయం. తమ బలాలకు పక్కపోటు తగులుతుందంటే భయం. నీగ్రో బలాలు గాని, తాయిహాన్ దళాలు గాని వెనక దెబ్బతాకుతే ఎప్పుడు అమెరికన్ సైనికులెన్నడూ వారికి సహాయం చెయ్యలేరు.

టాంకులనువిధ్వంసంచేసే బజూకా చాలా మంచి ఆయుధం. టాంకును పడగొట్టటానికి రెండు అంగుళాల బజూకా కూడా అవసరంలేదు. రెండున్నర అంగుళాలది చాలు. కాని టాంకు లేగినంత సమీపానికి రావాలికదా. టాంకు తమకేసేసుకుస్తూ కనబడితేచాలు. అమెరికనులు బజూకా కింద పడకుండా చేసుకుంటారు. దరిఅయిన ప్రదేశాల్లో ఉన్న ప్రతిచెట్టు బజూకా రూపంగా అస్త్రం.

తమకు కలిగిన బజూకాలతో పైన కొరియనులు చాలా తృప్తి పడ్డారుట.

నేను స్వయంగా గమనించినదాన్ని బట్టి నా అభిప్రాయమేమంటే ప్రత్యేకించి ప్రమత్తులూ ఉండవలసిన విధి వారిదే. పసిఫిక్ యుద్ధసమయంలో ఈ సేనలు పారిపోతున్న జపానీ దీవులలో ఉండిన అమెరికన్ సైనికులకు ఒక విచిత్రమైన వ్యాధి పట్టుకుంది. దానికి "అనాస" వ్యాధి అని పేరు పెట్టారు. ఉన్నట్లుండి వాళ్ళకు మతిపోయి వెక్కి వెక్కి ఏడిచేవాళ్ళు. అరిచేతుల్లో కాళ్ళకు సేవాళ్ళు. ఆఖరుకు ఆత్మహత్యా చేసుకునేవాళ్ళు. ఈ జబ్బుకు భారీగా దళాలకు దళాలు గురికావటం జరిగేది. మరఫిరంగులు పెట్టి కొట్టటం తప్ప వ్యాధినివారణకు మార్గాంతరం ఉండేదికాదు.

కొరియాలో చాలామంది అమెరికన్ సైనికులకూ, అధికారులకూ "వరి వ్యాధి" కలిగింది. దీనికి కారకులు ఉత్తర కొరియన్ సైనికులే కాదు. గెర్లాలు కూడా. "ఆశ్చర్యం! కొండలు కాలస్థాయి రాళ్ళు కాలస్థాయి, వరి పొలాలు కాలస్థాయి, లోయల్లో ఉండే అడవిపువ్వులుకూడా కాలస్థాయి!" అని ఒక అమెరికన్ కర్నల్ ఒక విలేఖరితో చెప్పినట్టు పాక్ చాంగ్యాంగ్ నాతో అన్నాడు.

నోనాన్‌కు దక్షిణాన రహదారి మధ్యని అనేకమంది అమెరికన్ ఆఫీసర్లు మతులుపోవటం నేనుచూచాను. అటుగా ట్రక్కులు వెళుతున్న వాళ్ళెవరో వాళ్ళను కాల్చారు. ఇంకోసారి ఒక దళంమీద పక్కనున్న కొండమీదనుంచి కాల్పులు జరిగేసరికి అందరూ చెల్లాచెదరుగా పారిపోయారు. కొందరు సైనికులు మటుకు ఉన్నచోటే నిలబడి చేతులెత్తారు. అయితే వారిని యుద్ధఖైదీలుగా పట్టుకునేందుకు ఎవరూ రాలేదు. కొంచెం సేపు అలాగే నిలబడ్డమీదట వాళ్ళు సిగిరెట్లు వెలిగించి సాగిపోయారు.

అమెరికన్ సైనికులతో ఎన్నోసార్లు పోరాడిన జపానీ సైనికాధికారిని, నేను వారిని పిరికివారనటం భావ్యంకాదు. మరి దీనికంతా ఏమనాలి.

నేను ఎంతమంది అమెరికన్ ఆఫీసర్లతో, సైనికులతో ఆఖరికి మాట్లాడానో అంతమందీకూడా త్వరలో తమకు ఆటంబాంబూ, హైడ్రోజన్ బాంబూ పంపిస్తారని హామీ (ట్రూమన్) మీదా, మాక్ మీదా ఆశలన్నీ పెట్టుకుని ఉన్నారు. వాళ్ళదాన్నే నమ్ముకుని ఉన్నారు. డ్యూపాంట్ కంపెనీవాళ్ళు కాలిఫోర్నియాలో హైడ్రోజన్ బాంబుఫాక్టరీ కడుతున్నట్టు ప్రతిఒకరూ చెబుతున్నారు. ఎవరో కర్నల్ ఫింక్స్ అనేవాడు, యుద్ధ పరిశోధనాలయాధిపతి, తుపాకీ గుండ్లకు దుర్బేధ్యంగా ఉండే కైలాన్ కవచాన్ని కనుగొన్నాడు. ప్లాస్టిక్ కవచాలు కనిపెట్టాడనికూడా వాళ్ళు చెప్పుకుంటున్నారు. యుద్ధంలో గెలవటానికి తమ ధైర్య సాహసాలమీదా, తెలివితేటలమీదా ఆధారపడటానికి మాలుగా వాళ్ళు కొత్తరకం అస్త్రాలమీద ఆధారపడుతూ ఈ అభేద్య కవచాలకోసం ఎదురుచూస్తున్నారు.

అనేకమంది ఆఫీసర్లూ, సైనికులూ తమ శత్రువుల్లో తెల్లని చేతిమచ్చలు దాచుకుంటారు – జపానీయులు తాయత్తులు దాచుకున్నట్టుగా. ఈ చేతిమచ్చలు వారు ఉపయోగించరు. లొంగిపోవాలిసి వచ్చినప్పుడు తీసి చూపటానికి మాత్రమే వాటిని ఉంచుకుంటారు.

ఆ మధ్య ఒకవాడు యుద్ధానికి బయలుదేరి ఒక పైమానికుడు విమానంలో ఎక్కుతుండగా చూచాను. అతని తోలుసంచీలో – కొరియా, చైనా, జపాను, మంచూరియా భాషలలో – "నేను అమెరికన్ పైమానికుణ్ణి. నన్ను చంపవద్దు. ఆహారమూ నీళ్లూ కావలిసి వోటికి వచ్చాండి" అని రాసిఉంది.

ఈ అమెరికన్‌లు కొరియన్లకు "గూర్ఖా" అనిపేరు పెట్టారు. "గూర్ఖా మనుషులు కారు. వాళ్ళని పట్టుకుని చంపినట్టు చంపిపారెయ్యండి" అని సైనికులకు హెచ్చరిస్తారు.

అమెరికన్లకు గెరిల్లాలంటే భయం. విధ్వంసక దళాలంటే మరీనూ. ఈ విధ్వంసక దళాలవాళ్ళు పగలూ రాత్రీ వాళ్ళను తప్పించుకుని రాత్రి వేళ వస్తారు. వాళ్ళు తమను హెడ్ క్వార్టర్స్‌మీద మాత్రమే దాడి చేస్తారు. వాళ్లు నిశ్శబ్దంగా పనిచేస్తారు. కత్తులు మాత్రమే ఉపయోగిస్తారు. పొగలాగ అదృశ్యమైపోతారు. మరీ దారుణ మేమంటే వాళ్ళు అనుకోని వేళల, అనుకోనిచోట్ల దెబ్బతీస్తారు. అంటే వాళ్ల రహస్యశాఖ చాలా సమర్థతతో పని చేస్తున్నదన్నమాట. అమెరికన్ సైనికులు విడిసి ఉన్న ప్రాంతాల ఉండే కొరియన్లందరినీ గెర్లాలకు అంతో ఇంతో తోడ్పడే వారుగా పరిగణించాలని లెఫ్టినెంట్ జనరల్ వాకర్ అభిప్రాయమూ, ప్రతి రహస్యశాఖఅభిప్రాయమూకూడానూ. అందుచేత గెర్లాలనుంచి తమ్ముతాము కాపాడుకునేందుకు అమెరికన్లు అనుమానితు లందరినీ మీదా చర్యలు తీసుకుంటున్నారు.

కిందటివారం నేనూ, హామ్-హామ్ కలిసి ఎగ్వాన్‌కు దక్షిణంగా కారులో పోతూండగా కాలిబాటవెంబడి బాగుగా నడుస్తూ ముగ్గురు కొరియన్ అమ్మాయిలు కనిపించారు. వారికి ఏడెనిమిదేళ్లుంటాయి. వాళ్ళ నెత్తి మీద తట్టల్లో కుండలున్నాయి. హామ్-హామ్ వాళ్ళనుదగ్గరికిపిలిచి, ఎక్కడికి పోతున్నారని అడిగాడు. కొండ వెనకఉన్న తమగ్రామానికి పోతున్నామని చెప్పారు. హామ్-హామ్ రివాల్వరు తీసి ముగ్గుర్నీ కాల్చాడు. కొండ మీదిగా వస్తూ ఇంకో చిన్నపిల్ల కనిపించింది. నన్ను ఆ పిల్ల సంగతి చూడమన్నాడు. తరవాత ఆతను జాగురికి మెచ్చుకుని, "ఈ గూర్ఖాకు వయసూ, సెక్సూ ఒక ముసుగు మాత్రమే" అన్నాడు.

6

తెగువవద్ద ఇయ్యి మన్నుల్ని కలుపుకున్నాడు. తెల్లవాళ్లూ మాట్లాడుతున్నారు. రెండువారాలక్రితం ఒక కొత్తసేనవెంట కిత్సుమతా, మిగిలిన కొరియాకు వచ్చారనీ, ఘోరాన్‌వద్ద జరిగిన యుద్ధంలో పాల్గొన్నా యిద్దరూ మరణించారనీ ఆతను చెప్పాడు. ఈసారి వాళ్లు నిజంగానే చచ్చిపోయారు.

రిజర్వు పోలీసు దళాలను ఏర్పాటు చెయ్యటం గురించి జపానులో అధికార ప్రకటన జరిగింది. యుద్ధంలో రెండవ దశ ఆరంభమయేనాటికి మా జపానీ దళాలను వినియోగపరచగూడదని వెంకట అనుకున్నప్పటికీ, పరిస్థితి విపరీతమైనదనీ ప్రధాన జపానీ సేనలను పంపటానికే మాక్ నిశ్చయించాడట. జింటాన్, ముసోలినీలు కూడా కొరియా చేరారు. దోఖీ దళాలు కూడా చేరాయి. త్వరలోనే ఒక రిజర్వు పోలీసు డివిజను యోకహామా కొరియాకు రానున్నది.

ఇయే చెప్పాను, భారీఎత్తున సైనికులనుదించే వ్యూహం తియాసుచెయ్యమని. మాక్ చారిత్రక పరిశోధనమీద తిని ఆశపెంచాడట. అటువంటి వ్యూహాలలో గొప్ప నిపుణుడైన అడ్మిరల్ థామస్ స్ప్రాగ్ ఇప్పుడు తోక్యోలో ఉన్నాడు. అంటే ఏదో జరగబోతున్నదన్నమాటే. సుప్రీం కమాండర్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్న ఆయన్‌ను 10 వ కోర్కుకు నాయకుడుగా నియమించి కొరియాకు పంపిస్తున్నారు. వ్యూహంలో అమెరికన్ పైన్యాల కేంద్రీకరణ జరుగుతున్నది. 7 వ ఫ్లీట్ తాలూకు నౌకలు చాలా వచ్చి చేరాయి. ఏదో పెద్ద తతంగమే జరగబోతున్నది.

మేం ఈ పూసాన్ మిట్టమీద ఎంతకాలమని కూచుంటాం? ట్రూమన్-మాక్ కలిసి ఏం చెయ్యబోతారా అని ప్రపంచమంతా నోరు తెరుచుకు చూస్తున్నది. వారు తమ పాట్టలైనా చీల్చుకోవాలి లేదా ఏదో ఒక చర్య తీసుకోవాలి.

7

విజయం! యిన్చోన్ వ్యూహం విజయవంతమయింది. 1759 లో జనరల్ వుల్ఫ్ తన పైన్యాలను సెంట్ లారెంట్ నది వెంబడి తీసుకువచ్చి ఒక్కపోటున క్విబెక్ నగరాన్ని ప్రెంచివారి వద్దనుంచి కాజేసిన తంత్రాన్నే వినియోగపరిచినట్లు మాక్ తన కింద వారికి తెలిపాడు. 10 వ అమెరికన్ కోర్, ఒక బ్రిటిష్ బ్రిగేడ్, ఒక జపానీదళం ఇన్చోన్ వ్యూహంలో పాల్గొన్నాయి. ఈ బలాలకు 500 విమానాలూ, 300 యుద్ధనౌకలూ అండగా పనిచేశాయి. యుద్ధనౌకలలో వైస్ అడ్మిరల్ కురుదా స్వయంగా నాయకత్వం వహించనవికూడా ఉన్నాయి.

అయినప్పటికీ ఈ వ్యూహం సమగ్ర విజయం సాధించలేదు వ్యూహానికి ఉన్న ఆశయమేమంటే రెండో రోజుకో, మూడోరోజుకో సియోల్‌ను పట్టుకుని ఒక్కదెబ్బతో దక్షిణానగల ఉత్తరకొరియా సేనలను వేరు చేసెయ్యటమూ, ఆతరువాత వాటిని అడుకొద్దిరలో నొక్కినట్టు నొక్కి నిర్మూలించెయ్యటమూనూ. అంతటితో కొరియా యుద్ధం ముగిసి – అసలు పథకంలో ఒక దశ దాటుతుంది.

కాని ఇన్చోన్ దగ్గరే హంసపాదు పడింది. మేం సియోల్ చేరటానికి దాదాపు వారంపట్టింది. సేనలు దిగిన రెండువారాలకుగాని ఆ నగరం మా ఆక్రమణలోకి రాలేదు. ఈ లోపుగా ఉత్తర కొరియా బలాలు వోంమా, మన్చోన్ల మీదుగా ఉత్తరానికి వెళ్ళిపోయాయి. విజయం మా చేతిలో నుంచి జారిపోయింది.

సియోల్ యుద్ధంలో జపాన్‌దళం పూర్తిగా రూపుమాసిపోయింది. అది ఉభయపార్శ్వ ఫిరంగుల కాల్పులకు ఎర అయిపోయింది. చేతి బాంబు పెట్టితిముసోలినీ చచ్చాడు. జింటాన్ తీవ్రంగా గాయపడ్డాడు. చాలా రోజులపాటు సియోల్ వీధులలో యుద్ధం జరిగింది. ఒక కొరియన్ స్త్రీ దళంవారు వేటకు ఉపయోగించే తుపాకులు సంపాదించి సించోన్ పేటలో తూటాలు అయిపోయిన దాకా యుద్ధం చేశారనీ, ఒక్కతె కూడా లొంగుబాటు చెయ్యలేదనీ రాబర్ట్ హామ్ చెప్పాడు.

ఉత్తర కొరియనులు లొంగిపోవలసిందిగా హెచ్చరిస్తూ అట్టోబరు ఒకటిన మాక్ రేడియో ప్రసారం చేశాడు. జవాబులేదు. ఎనిమిదోరోజు లనంతరం తిరిగి అదే హెచ్చరిక చేశాడు. అప్పుడూ జవాబులేదు. అపజయం పొంది ఇంకేంపోట్లాడతారు. మావండి. అని ఉత్తర కొరియనులను హెచ్చరిస్తూ 30 లక్షల కరపత్రాలు విమానాల మీద ఉత్తరకొరియా నగరాలపై వేయబడ్డాయి. ఫలితం కొంచెంకూడా లేకపోయింది. లక్షణాలంచూడగా ఉత్తర కొరియావాళ్లు కొండలమాటున చేరుతుకరకూ పోరాటం సాగించ నిశ్చయించినట్టు కనబడింది.

కొరియనులపై విజయం సాధించినందుకు అభినందించటానికి నాను అధ్యక్షుడు ట్రూమన్ అట్టోబరు 15 న పేక్ దీవిపై మాక్‌ను కలుసుకున్నాడు. పర్యవసానం ఎలా వుండబోతుందని అధ్యక్షుడు అడగగా, మాక్, "చైనా వాళ్ళకి అణువుబాంబంటే భయం. వాళ్ళు కొరియనులకు సాయపడ సాహసించరు. మన బలాలు యాలూ నదీతీరానికి చేరుకోగానే పీకింగ్‌లో ఆందోళన బయలుదేరుతుంది. చైనా అంతటా అల్లరులు సాగుతాయి. అధ్యక్షుడు గారూ మనం ఈసారి ముక్దెన్‌లో కలుసుకుంటాం!" అన్నాడు. అధ్యక్షుడు మాక్‌ను "ఓకే" అనులగుత్తితో సమ్మానించాడు—ఇది మాక్ నాలుగవ సారి పొందిన సమ్మానం–

అట్టోబరు 18 న కొరియన్ గెర్లాలు అమెరికన్ సేనల వెనుక ప్రాంతాన కోచాన్, కుమ్యాన్, చోంజూ, ముంగ్, సమ్చెన్, ఉల్చిన్ అనే ఆరు నగరాలు పట్టుకుని గెలుపుదార్లు ఉత్సాహాన్ని కొంతవరకు పాడుచేశారు. వారి పోనపాత్రలో ఆరు చేరుబోట్లు పడిపట్టయింది.

ఎలాగైతేనేం ఫ్యోంగ్యాంగ్ పతనమయింది. అది యుద్ధం ఆరంభమైన మూడోనాడు కావటానికి బదులు నాలుగు నెలలకు మా వశమయింది. నగరమంతా తిరగ బడుతోంది. ఉత్తర కొరియా ప్రభుత్వాన్ని పట్టుకునే ఉద్దేశంతో మాక్ 187 వ రెజిమెంటును విమానాలమీద సుంచోన్‌కూ, సుశ్చోంగ్‌కూ మధ్య దింపాడు. కాని ఈ ఎత్తు పారలేదు.

మూడురోజులుగా నగరం శత్రువు శ్వేతమంచేసే చర్యలు సాగుతున్నాయి. నగరవాసు లందరినీ తీయేదోంగాంగ్ నదీతీరానికి తోలి అక్కడవారిని విమానాలచేత హతం చేయిస్తున్నారు. ఆడపిల్లలను గుంపులుగా కలియగట్టి వీధులవెంబడి అమెరికన్ ఆఫీసర్ల క్లబ్బుకు ఈడ్చుకుపోతున్నారు.

ఇదంతా చూస్తుంటే నాకు చప్పున ఇడీ దృశ్యాలను ఎప్పుడో ఎక్కడో చూశా ననిపించింది. తరవాత జ్ఞాపకం వచ్చింది— నాన్కింగ్‌ను మేం పట్టుకున్నాక నదీతీరాన ఇలాగే జరిగింది. అక్కడకూడా మా సైనికులు నగరవాసులను నదీతీరానికి తోలి కాల్చి చంపేశారు. చైనీయ స్త్రీలను బందీలుగా వీధివెంట తోలుకుపోయారు. చైనాలోని మా పైన్యాలకు నాయకుడైన జనరల్ మత్సుయి యుద్ధనేరస్థుడుగా ఉరితీయబడినాడు.

"నేను అమెరికన్ పైమానికుణ్ణి. నన్ను చంపవద్దు. ఆహారమూ నీళ్లూ కావలిసి వోటికి వచ్చాండి" అని రాసిఉంది.

ఈ అమెరికన్‌లు కొరియన్లకు "గూర్ఖా" అనిపేరు పెట్టారు. "గూర్ఖా మనుషులు కారు. వాళ్ళని పట్టుకుని చంపినట్టు చంపిపారెయ్యండి" అని సైనికులకు హెచ్చరిస్తారు.

అమెరికన్లకు గెరిల్లాలంటే భయం. విధ్వంసక దళాలంటే మరీనూ. ఈ విధ్వంసక దళాలవాళ్ళు పగలూ రాత్రీ వాళ్ళను తప్పించుకుని రాత్రి వేళ వస్తారు. వాళ్ళు తమను హెడ్ క్వార్టర్స్‌మీద మాత్రమే దాడి చేస్తారు. వాళ్లు నిశ్శబ్దంగా పనిచేస్తారు. కత్తులు మాత్రమే ఉపయోగిస్తారు. పొగలాగ అదృశ్యమైపోతారు. మరీ దారుణ మేమంటే వాళ్ళు అనుకోని వేళల, అనుకోనిచోట్ల దెబ్బతీస్తారు. అంటే వాళ్ల రహస్యశాఖ చాలా సమర్థతతో పని చేస్తున్నదన్నమాట. అమెరికన్ సైనికులు విడిసి ఉన్న ప్రాంతాల ఉండే కొరియన్లందరినీ గెర్లాలకు అంతో ఇంతో తోడ్పడే వారుగా పరిగణించాలని లెఫ్టినెంట్ జనరల్ వాకర్ అభిప్రాయమూ, ప్రతి రహస్యశాఖఅభిప్రాయమూకూడానూ. అందుచేత గెర్లాలనుంచి తమ్ముతాము కాపాడుకునేందుకు అమెరికన్లు అనుమానితు లందరినీ మీదా చర్యలు తీసుకుంటున్నారు.

కిందటివారం నేనూ, హామ్-హామ్ కలిసి ఎగ్వాన్‌కు దక్షిణంగా కారులో పోతూండగా కాలిబాటవెంబడి బాగుగా నడుస్తూ ముగ్గురు కొరియన్ అమ్మాయిలు కనిపించారు. వారికి ఏడెనిమిదేళ్లుంటాయి. వాళ్ళ నెత్తి మీద తట్టల్లో కుండలున్నాయి. హామ్-హామ్ వాళ్ళనుదగ్గరికిపిలిచి, ఎక్కడికి పోతున్నారని అడిగాడు. కొండ వెనకఉన్న తమగ్రామానికి పోతున్నామని చెప్పారు. హామ్-హామ్ రివాల్వరు తీసి ముగ్గుర్నీ కాల్చాడు. కొండ మీదిగా వస్తూ ఇంకో చిన్నపిల్ల కనిపించింది. నన్ను ఆ పిల్ల సంగతి చూడమన్నాడు. తరవాత ఆతను జాగురికి మెచ్చుకుని, "ఈ గూర్ఖాకు వయసూ, సెక్సూ ఒక ముసుగు మాత్రమే" అన్నాడు.

6

తెగువవద్ద ఇయ్యి మన్నుల్ని కలుపుకున్నాడు. తెల్లవాళ్లూ మాట్లాడుతున్నారు. రెండువారాలక్రితం ఒక కొత్తసేనవెంట కిత్సుమతా, మిగిలిన కొరియాకు వచ్చారనీ, ఘోరాన్‌వద్ద జరిగిన యుద్ధంలో పాల్గొన్నా యిద్దరూ మరణించారనీ ఆతను చెప్పాడు. ఈసారి వాళ్లు నిజంగానే చచ్చిపోయారు.

రిజర్వు పోలీసు దళాలను ఏర్పాటు చెయ్యటం గురించి జపానులో అధికార ప్రకటన జరిగింది. యుద్ధంలో రెండవ దశ ఆరంభమయేనాటికి మా జపానీ దళాలను వినియోగపరచగూడదని వెంకట అనుకున్నప్పటికీ, పరిస్థితి విపరీతమైనదనీ ప్రధాన జపానీ సేనలను పంపటానికే మాక్ నిశ్చయించాడట. జింటాన్, ముసోలినీలు కూడా కొరియా చేరారు. దోఖీ దళాలు కూడా చేరాయి. త్వరలోనే ఒక రిజర్వు పోలీసు డివిజను యోకహామా కొరియాకు రానున్నది.

ఇయే చెప్పాను, భారీఎత్తున సైనికులనుదించే వ్యూహం తియాసుచెయ్యమని. మాక్ చారిత్రక పరిశోధనమీద తిని ఆశపెంచాడట. అటువంటి వ్యూహాలలో గొప్ప నిపుణుడైన అడ్మిరల్ థామస్ స్ప్రాగ్ ఇప్పుడు తోక్యోలో ఉన్నాడు. అంటే ఏదో జరగబోతున్నదన్నమాటే. సుప్రీం కమాండర్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్న ఆయన్‌ను 10 వ కోర్కుకు నాయకుడుగా నియమించి కొరియాకు పంపిస్తున్నారు. వ్యూహంలో అమెరికన్ పైన్యాల కేంద్రీకరణ జరుగుతున్నది. 7 వ ఫ్లీట్ తాలూకు నౌకలు చాలా వచ్చి చేరాయి. ఏదో పెద్ద తతంగమే జరగబోతున్నది

మేం ఈ పూసాన్ మిట్టమీద ఎంతకాలమని కూచుంటాం? ట్రూమన్-మాక్ కలిసి ఏం చెయ్యబోతారా అని ప్రపంచమంతా నోరు తెరుచుకు చూస్తున్నది. వారు తమ పాట్టలైనా చీల్చుకోవాలి లేదా ఏదో ఒక చర్య తీసుకోవాలి.

7

విజయం! యిన్చోన్ వ్యూహం విజయవంతమయింది. 1759 లో జనరల్ వుల్ఫ్ తన పైన్యాలను సెంట్ లారెంట్ నది వెంబడి తీసుకువచ్చి ఒక్కపోటున క్విబెక్ నగరాన్ని ప్రెంచివారి వద్దనుంచి కాజేసిన తంత్రాన్నే వినియోగపరిచినట్లు మాక్ తన కింద వారికి తెలిపాడు. 10 వ అమెరికన్ కోర్, ఒక బ్రిటిష్ బ్రిగేడ్, ఒక జపానీదళం ఇన్చోన్ వ్యూహంలో పాల్గొన్నాయి. ఈ బలాలకు 500 విమానాలూ, 300 యుద్ధనౌకలూ అండగా పనిచేశాయి. యుద్ధనౌకలలో వైస్ అడ్మిరల్ కురుదా స్వయంగా నాయకత్వం వహించనవికూడా ఉన్నాయి.

అయినప్పటికీ ఈ వ్యూహం సమగ్ర విజయం సాధించలేదు వ్యూహానికి ఉన్న ఆశయమేమంటే రెండో రోజుకో, మూడోరోజుకో సియోల్‌ను పట్టుకుని ఒక్కదెబ్బతో దక్షిణానగల ఉత్తరకొరియా సేనలను వేరు చేసెయ్యటమూ, ఆతరువాత వాటిని అడుకొద్దిరలో నొక్కినట్టు నొక్కి నిర్మూలించెయ్యటమూనూ. అంతటితో కొరియా యుద్ధం ముగిసి – అసలు పథకంలో ఒక దశ దాటుతుంది.

కాని ఇన్చోన్ దగ్గరే హంసపాదు పడింది. మేం సియోల్ చేరటానికి దాదాపు వారంపట్టింది. సేనలు దిగిన రెండువారాలకుగాని ఆ నగరం మా ఆక్రమణలోకి రాలేదు. ఈ లోపుగా ఉత్తర కొరియా బలాలు వోంమా, మన్చోన్ల మీదుగా ఉత్తరానికి వెళ్ళిపోయాయి. విజయం మా చేతిలో నుంచి జారిపోయింది.

సియోల్ యుద్ధంలో జపాన్‌దళం పూర్తిగా రూపుమాసిపోయింది. అది ఉభయపార్శ్వ ఫిరంగుల కాల్పులకు ఎర అయిపోయింది. చేతి బాంబు పెట్టితిముసోలినీ చచ్చాడు. జింటాన్ తీవ్రంగా గాయపడ్డాడు. చాలా రోజులపాటు సియోల్ వీధులలో యుద్ధం జరిగింది. ఒక కొరియన్ స్త్రీ దళంవారు వేటకు ఉపయోగించే తుపాకులు సంపాదించి సించోన్ పేటలో తూటాలు అయిపోయిన దాకా యుద్ధం చేశారనీ, ఒక్కతె కూడా లొంగుబాటు చెయ్యలేదనీ రాబర్ట్ హామ్ చెప్పాడు.

ఉత్తర కొరియనులు లొంగిపోవలిసిందిగా హెచ్చరిస్తూ అట్టోబరు ఒకటిన మాక్ రేడియో ప్రసారం చేశాడు. జవాబులేదు. ఎనిమిదోరోజు లనంతరం తిరిగి అదే హెచ్చరిక చేశాడు. అప్పుడూ జవాబులేదు. అపజయం పొంది ఇంకేంపోట్లాడతారు. మావండి. అని ఉత్తర కొరియనులను హెచ్చరిస్తూ 30 లక్షల కరపత్రాలు విమానాల మీద ఉత్తరకొరియా నగరాలపై వేయబడ్డాయి. ఫలితం కొంచెంకూడా లేకపోయింది. లక్షణాలంచూడగా ఉత్తర కొరియావాళ్లు కొండలమాటున చేరుతుకరకూ పోరా

భారతదేశంలో నూనె పరిశ్రమకు అపూర్వ అవకాశాలు

సోవియట్ ప్రవీణుల పరిశోధనాయాత్ర విశేషాలు

భారత ప్రభుత్వ ఆహ్వానంపై కొన్ని నెలల క్రితం సోవియట్ ప్రవీణులు భారతదేశానికి వచ్చారు. సహజ సంపద, శాస్త్రీయ పరిశోధనా మంత్రిత్వ శాఖకు సలహాదారునూ, ప్రసిద్ధ భూగర్భ పరిశోధక శాస్త్రజ్ఞుడూ అయిన డాక్టర్ యం. యస్. కృష్ణన్‌ను, ఆ సందర్భంలో న్యూఢిల్లీ ప్రభుత్వోద్యోగుల కార్యాలయంలో సోవియట్ ప్రవీణులు కలిసికొనడం తటస్థించింది.

భారతదేశంలో నూనె పరిస్థితిని గురించి డాక్టర్ కృష్ణన్ సోవియట్ ప్రవీణులకు ఇలా వివరించారు:

"భారతదేశానికి సాలీనా 42 లక్షల టన్నుల నూనె అవసరం. కాని ఒక్క అస్సాం రాష్ట్రంలోనే నూనె ఉత్పత్తి అవుతూంది. అక్కడకూడా రెండు కేంద్రాలలోనే నూనె ఉత్పత్తి అవుతూంది. ఇక్కడ సంవత్సరానికి సుమారు 8 లక్షల 60 వేల టన్నులు మాత్రం తయారవుతుంది. కాని ఈ నూనె గనుల త్రవ్వకం, నూనెను పరిశుద్ధం చేయడం వగైరా అంతా బ్రిటిష్ అస్సాం ఆయిల్ కంపెనీ చేతిలోవుంది.

"ఈ కంపెనీ బర్మా ఆయిల్ కంపెనీ బిడ్డ. దేశానికి అవసరమైన నూనెలో అస్సాం 100 కి 7½ వాగ్లు మాత్రమే సప్లయి చేస్తోంది. మిగతాది అంతా సాలీనా కోట్లకొలది రూపాయిలు వెచ్చించి పశ్చిమ ఆసియానుండి దిగుమతి చేసుకోవలసి వస్తూంది."

భారతదేశం ముఖ్యంగా క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకొంటుంది. దానిని పరిశుద్ధం చేసే కార్యక్రమం అంతా బొంబాయిలో జరుగుతుంది. పరిశుద్ధకర్మాగారాలు (రిఫైనరీస్) స్టాండర్డ్-వాక్యూమ్ పెట్రోలియం కంపెనీ (అమెరికా), షెల్ కంపెనీ (బ్రిటన్) మొదలైన విదేశీ కంపెనీల చేతులలోనే వున్నాయి. పశ్చిమబెంగాల్‌లోని గంగా మైదానంలో నూనె త్రవ్వకానికి స్టాండర్డ్-వాక్యూమ్ కంపెనీకి ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

డాక్టర్ కృష్ణన్ ఇంకా ఇలా అన్నారు.

"భారతదేశం నూనె పరిశ్రమను దాదాపు సరికొత్తగా మొదటినుండి ప్రారంభించవలసి యుంటుంది. దీనికి సహజంగా పెట్టుబడి కావాలి. ఇందులో కొన్ని సాధక బాధకాలున్నాయి. ఈ పరిశ్రమకు సంబంధించిన ప్రారంభ చర్యలు సాగుతున్నాయి. భూగర్భ పరిశోధకుల జట్టులు కాంబే, రాజస్థాన్ మొదలయినచోట్ల పరిశోధన ప్రారంభించాయి.

"ఇది చాలా స్వల్పం. నిజంగా అతి స్వల్పం. మా భూగర్భ పరిశోధక శాస్త్రజ్ఞులలో కలిసి మీరు అనేకజిల్లాలలో పరిశోధన చేసేందుకుగాను మిమ్మల్ని ఆహ్వానించాం. ఆయా స్థలాలలో నూనె బావులుండే స్థలాల్ని మీరు సూచించితే, పెద్ద యెత్తున ఆపుడు పని ప్రారంభమవుతుంది."

ఆ రోజునుండి సోవియట్, భారతీయ భూగర్భ పరిశోధకుల మధ్య సహకారం ప్రారంభమయింది.

భారతదేశంలోని రోడ్లు

ఈ దేశంలో 40 వేల కిలోమీటర్లు (సుమారు 25 వేల మైళ్ళు) తిరిగిన తర్వాత అక్కడి రోడ్లను గురించి చెప్పకుండా వుండలేము. భారత రిపబ్లిక్‌లోని అనేక ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం ఉత్సాహవంతంగా కొనసాగుతూవుంది.

బొంబాయినుండి బరోడావరకు చాలాభాగం కొత్తగా నిర్మించిన కాంక్రీట్ సిమెంట్ రోడ్డుపయిన ప్రయాణంచేశాం. త్రిపురలో కొత్తగా నిర్మించిన పర్వతమార్గంగుండా పయనించాం. పూర్వం ఈప్రాంతంలో ప్రయాణంచేయడం కష్టంగావుండేది. అరోహణలూ, అవరోహణలూ, మలుపులూవిపరీతంగా ఉంటాయి. అందుచే రాత్రిళ్ళు ఈ రోడ్డుపైన ప్రయాణం నిషేధింపబడింది. పగలు జరిగే ప్రయాణంలో కూడా ఒక రోజున ఒక దిక్కునుండి, మరో రోజున అవతలి దిక్కునుండి మాత్రమే ప్రయాణం చేయాలి.

పర్వతప్రాంతపు రోడ్లలో ప్రమాదరహిత ప్రయాణానికి తగు జాగ్రత్తలు వహించుతారు. ప్రమాదమైనప్రాంతానికి కారుచేరగానే, "భద్రతిప్రధానం" "దేవుడిపై భారంవేయకు, జాగ్రత్తగా వుండు", "అజాగ్రత్తగా కారు నడపడంవల్ల మీకేగాక మీకుటుంబానికి కూడా హానికరం" అనే హెచ్చరికలు కన్పిస్తాయి. నిత్రంగా దిగవలసివచ్చినపుడు, మలుపులుమరీ వంకరగా ఉన్నపుడు డ్రైవర్లకుచేసే ఈ హెచ్చరికలు మరీ గమ్మత్తుగా వుంటాయి. ఇవన్నీదాటి సరిసమాన స్థలంపైకి రాగానే "జాగ్రత్తగా నడిపి

ఎట్‌ఖెమ్ సెలిమ్‌ఖనోవ్

నందుకు అభినందనాలు" అనే సైన్ బోర్డు కనబడుతుంది.

భారతదేశపు రోడ్లు యూరోపియన్లకు కనుల పండువగా వుంటాయి ఎర్ర తలపాగాలు వల్లపట్టి లతో పోలిసుల కనపడుతూ వుంటారు. ఎండ తాకిడి భరించలేక వాళ్ళు గొడుగులు వేసుకొంటారు ఆ గొడుగుల పిడికిలిని బెల్టులో దోపుతారు. రోడ్ల ప్రక్క నడచే రకరకాల స్త్రీలు రంగు రంగుల చీరలతో కనపడతారు. చెవులకూ, ముక్కులకూ పోగులుంటాయి. చాలామంది తమ బిడ్డల్ని ఒక చంకలోనూ, రాగి బిందెలు వగైరా నెత్తిపై పెట్టుకొని నడుస్తూవుంటారు. ఇక లారీలవియతు మంచి మంచి రంగులు వేస్తారు. యజమానుల కిష్టమైన దేవుళ్లనూ, భక్తులనూ, వాటిపై చిత్రించుతారు. గ్రామాలలో పైకిల్ రిక్షాలు కన్పడుతాయి చిన్న చిన్న బరువుల్ని, ప్రయాణీకుల్ని మోస్తూ.

రోడ్లప్రక్కన దట్టంగా తాటి, చింత, మామిడి, అరటిచెట్లుంటాయి. ఆ చెట్లకొమ్మలపైన కోతులు కన్పించుతూ వుంటాయి. అమెరికా కాల్టెక్స్ కంపెనీ, మొబైల్ ఆయిల్ కంపెనీ, బ్రిటిష్ బర్మా ఆయిల్ కంపెనీ మోదలైనవి పెట్రోల్ బంకులు దాటిపోతాయి. రోడ్లపైన పెట్రోలుకు కారుడ్రైవర్ ఖర్చుపెట్టే ప్రతిరూపాయి విదేశస్తుల ఖజానాకు చేరుతుంది.

మాటిమాటికీ ప్రయాణానికి ఆటంకాలు ఏర్పడుతుంటాయి. సాధారణంగా ఈ ఆటంకాలకు కారణం ఆవులు. ఇవి రోడ్లలో, రహదారులలో చౌకులలో తిష్టవేసుకొని ఉంటాయి. అక్కడ వాటిదే రాజ్యం.

భారతదేశంలో గోవు పవిత్రమైనది. అందుచే రోడ్డుమీద పడుకొన్న ఆవు లేచి దారి ఇచ్చేదాక ఓపికగా వేచి ఉండాల్సిందే.

మా యాత్రలో దారిలేని అడవులూ, ఎడారులూకూడా ప్రయాణం చేయవలసివచ్చింది. ఒకసారి పాకిస్తాన్ సరిహద్దుజిల్లాకు మేము వెళ్ళాం. రహదారి ఒక గ్రామంతో అంతమవుతుంది. మేం ఏనుగులను ఎక్కి ప్రయాణం చేశాం. తెలివిగల ఆ జంతువులు మమ్మల్ని పొలాలగుండా, కొండలగుండా వేగంగా ప్రవహించే నదులగుండా, తీసుకుపోయాయి. తరవాత అరణ్యంలో ప్రవేశించాం. మార్గాలుకూడా ఆఖరయ్యాయి. మాకు మార్గదర్శకులుగావున్న భారతీయ మిత్రులు దట్టమైన అరణ్యాలను ఛేదించుకుంటూ మార్గం కల్పించారు. ఏనుగులుమమ్మల్ని అరణ్యంలో చాలా దూరప్రాంతాలకు తీసుకుపోయాయి.

అస్సాంలో నూనెకు కనిపెట్టిన గౌరవం ఏనుగులకే చెందుతుందట. గత శతాబ్దాంతంలో రైలుమార్గాన్ని నిర్మించుతున్నప్పుడు ఇది జరిగిందట. ఒక సాయంత్రం ఏనుగులు, శిబిరానికి తిరిగి వచ్చినపుడు వాటి ఒంటినిండా నూనె చుట్టుకొని వుంది. దానితో నూనెశోధనకు పరిశోధనలు ప్రారంభమయ్యాయి.

అడవులూ, ఎడారులూ

అస్సాంలో కొన్ని రోజులు గడిపాం. స్థానిక నూనెగనులలో ఉద్యోగం చేస్తున్న బ్రిటిష్ ప్రవీణులు మమ్మల్ని నూనెపరిశోధన, త్రవ్వకపద్ధతులనుగురించి ఆదుర్దాగా ప్రశ్నించారు. మా బృందంలోని ప్రొఫెసర్ టాజియోవ్, టర్బైట్ డ్రిల్లింగ్ గురించి ఒక ఉపన్యాసం ఇచ్చారు.

"సోవియట్ పద్ధతిని ప్రపంచంలోని నూనె త్రవ్వకం పరిశ్రమదాయలంతా మెచ్చుకొంటున్నారు. షామిలాన్, టాజియెవ్, ఇయెనిస్యాన్, గుస్మాన్ (టర్బో డ్రిల్ పద్ధతిని కనిపెట్టినవారు) లను గురించి ప్రతి నోటా విన్నాను." అని ఒక బ్రిటిష్ ఇంజనీర్ అన్నాడు.

రాజస్థాన్‌లో, ఎడారి చివరల జైసాల్మర్ అనే చిన్న పట్టణంవద్ద క్యాంప్ పెట్టాం. ఇక్కడ ప్రయాణానికి అనువైన వసతులు లేవు. అందుచేత బిడారు మార్గాలు మాత్రమే శరణ్యం. జీపులలో ఎడారులు దాటాం ఇసుక దిబ్బలగుండా ప్రయాణం చేస్తుంటే, ఇసుక మేఘాలల్లే అలముకొనేది.

చిట్టచివరకు ఒక జల ప్రదేశం (ఒయాసిస్) చేరాం. అక్కడ ఒక ప్రాచీనమైన కోట కూడా వుంది

మరికొన్నాళ్ళకు హిమాలయ పర్వత ప్రాంగణాలకు చేరాం. భారతీయ భూగర్భ పరిశోధక శాస్త్రజ్ఞులు యల్. పి. మధుర్, జి. కాల్లీ ప్రారంభ పరిశోధనా కార్యక్రమం జరిగిన చోట్లను మాకు చూపించారు. మాటిమాటికీ కార్లు ఆగేవి అందరూ పలుగులూ, పారలూ, కంపాస్‌లూ, మ్యాప్‌లూ పుచ్చుకొని ఆప్రాంతాన్ని పరిశోధించేవారు.

భారత, సోవియట్ శాస్త్రజ్ఞులు చర్చించుకూంటే చూడటానికి చిత్రంగా వుండేది. ఒకే వృత్తి వారవడంచేత, పరస్పరం అర్థం చేసుకోడం వారికంత కష్టమయ్యేది కాదు. ఈ పరిశోధన కార్యక్రమంలో సాధారణంగా అంతర్జాతీయంగా వాడే పారిభాషిక పదాలతోను, సంజ్ఞలతోను, దుబాసీ అవసరం లేకుండానే చర్చించుకొని నిర్ణయాలకు వచ్చేవారు.

ధర్మసాల హిమాలయ పర్వత ప్రాంతాలలోని జిల్లా కేంద్రం. సముద్ర తలానికి 1600 మీటర్ల ఎత్తున వుంది. పర్వతాగ్రాలపై అడవులు, పర్వత శ్రేణులలో దేవుళ్ళకు తోటలు వున్నాయి దేవదారు వృక్షాల సుగంధంతో గాలినిండి వుంది. కొద్దిగా మంచుకూడా పడుతూ వుంది. హిమాలయా పర్వత శిఖరాలు ఆ గ్రామం నెత్తిన నిలువుగా, తీవిగా నిలబడి వున్నాయి. సూర్యాస్తమయ వేళలలో పంజరెజాయలు, హిమాలయ పర్వత శిఖరాల నీలి-తెలిరంగులపై బడుతూ, అక్కడి దేవదారు వృక్షాలు మండిపోతున్నట్లు కన్పించుతూ, ప్రకృతి ఎంతో రమ్యంగావుంటుంది.

సాయంత్రంవేళల బంగాళా సెలయేరులగుండా పోతూ: వీచేచల్లగాలికి ఎన్ని చలిరుంటులవేసుకొన్నా లాభం లేకుండాచేస్తుంది. "ఉష్ణదేశ" మైన భారతదేశంపై మాకున్న అభిప్రాయాలనుగురించి నవ్వుతూ, భారతదేశ భూగర్భపరిశోధనాశాఖ డైరెక్టర్ సోండీమాకు దూరాలోంతలజాకెట్టుపట్టి చేశారు. కాని ఉదయం ప్రొద్దుక్కగానే, ఈ బొంతలు సేగాక, మామూలు దుస్తులను కూడా కదిలివేయాల్సి వచ్చింది. ఈ ప్రాంతంలో ఎక్కువగా పర్వతాలు ఏర్పడటంగూర్చి పరిశోధించడానికిగాను మేం పర్వతాలను ఎక్కుతుంటే త్వరలోనే శరీరం వేడిమి ఎక్కుతుంది.

పుష్కలంగా నూనె లభించుతుంది

మూడురోజులతర్వాత మాయాత్రా స్థలాలలో ఒకటైన పంజాబ్‌లోని జ్వాలాముఖికి వెళ్ళాం. జ్వాలాముఖి, జఖేరీ, జైసాల్మర్, కాంబే-మొదలైన పేర్లు ప్రతి భారత విద్యార్థికీ పరిచితమైనవే. ఇపుడు వాటికి మరింతప్రాముఖ్యత వచ్చింది. ఈ ప్రాంతాలలోనే జాతీయ నూనె పరిశ్రమ నెలకొల్పే ఉద్దేశ్యంవుంది వచ్చే అయిదేండ్లలోను పరిశోధనా కార్యక్రమం ఎక్కువగా ఇక్కడే కేంద్రీకృతమౌతుంది.

ప్రస్తుతం జ్వాలాముఖిలో, ఏటేటా భారతదేశం నలుమూలలనుండీ వచ్చే యాత్రికుల సంరంభం తప్ప, మరేమంత సందడి లేదు. సహజ వాయువుల్ల ఏర్పడే "నిత్యాగ్ని" చుట్టూ నిర్మించబడిన దేవాలయాన్ని సందర్శించడానికి యాత్రికులు వస్తూ వుంటారు. ఒకసారి పవిత్రమైనభూకంపం వల్ల ఇక్కడ భవనాలన్నీ నాశనమయ్యాయి కాని ఆదేవాలయం ఎలాగో ప్రమాదానికి గురికాలేదు. దానితో ఈ దేవాలయంపై భక్తినమ్మకం హెచ్చింది.

జ్వాలాముఖిలోని సహజవాయువు భూగర్భ పరిశోధనకు అనుకూలమైన పరిస్థితులు, శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకర్షించాయి. మా సోవియట్ నిపుణులు కూడా త్రివ్వకపు పరిశోధనలు ఈ ప్రాంతమైతే బాగుంటుందని సూచించారు. ఎక్కువకాలం నృథా చేయకుండా, భారతీయ మిత్రులు సోవియట్ ప్రవీణులూ అవసరమైన లెక్కలను తియారుచేశారు. పని చేయవలసిన పథకం తయారు చేశారు మొదటి నూనె బావిని త్రివ్వే చోటుకూడా వ్యాలాముఖికి రోడ్డు అవ్వడే నిర్మాణంలో వుంది. త్వరలోనే నివాసస్థావరాలు, ప్రత్యేక నిర్మాణాలు ప్రారంభిమవుతాయి. భారతప్రభుత్వం కోర్కెపైన సోవియట్ ప్రభుత్వం కొన్ని పరికరాలను పంపుతోంది. సోవియట్ కార్మికులు, ఇంజనీర్లు త్వరలో భారతదేశానికి బయలుదేరుతారు. వీరు తమకు గల అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని భారతీయ నూనె కార్మికులకు తెలియజేస్తారు. నూనె బావులను త్రవ్వే క్లిష్టమైన పనిని భారతీయ కార్మికులంకా నేర్చుకోవలసి ఉంటుంది. రెండు మూడేండ్లలో భారతీయ కార్మికులు స్వతంత్రంగా ఈ పనిని నిర్వహించగలరని సోవియట్ నిపుణుల అంచనా.

సోవియట్ నిపుణులు భారతదేశంలో అయిదు నెలలు గడిపారు. భూగర్భ సంపదను గురించి పరిశోధించారు. బహుశా బాగా నూనె లభించే అవకాశాలుగలస్థలాలను అన్వేషించారు. ప్రాథమిక నిర్ణయాలకు వచ్చారు. వచ్చే కొద్ది సంవత్సరాలలో పరిశీలించి, వలసిన త్రవ్వవలసిన పథకాన్ని సూచించారు. ఈ విషయాలన్నిటిలో భారతీయ శాస్త్రజ్ఞులతోడ్డాటు ఎంతో వుంది.

సోవియట్ ప్రతినిధులు ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. సహజ సంపదల శాఖ మంత్రి మాలవీయను, ఇతర ఉద్యోగులనుకూడా ఈ ప్రతినిధులు కలుసుకొన్నారు. డాక్టర్ కృష్ణన్, జియోలాజికల్ సర్వేడైరెక్టర్ సోండీ, ఆయిల్ అండ్ నాచురల్ గాస్ డైరెక్టరేట్‌కు అధ్యక్షుడయిన ఎ. యం. యస్. ఘోష్ మొదలయిన వారితో సన్నిహితంగా సోవియట్ ప్రతినిధులు పనిచేశారు.

భారతీయ ప్రవీణులతో సంబంధం వల్ల, వారితో కలిసి పనిచేయడంవల్ల, తమపనిని ప్రేమించుతూ, తమ నూతన జాతీయ ఆర్థిక విధానాన్ని నిర్మించుటలో ఉత్సాహవంతంగా పాల్గొంటున్న ప్రజలు భారతదేశంలో కొల్లలుగా ఉన్నారని మాకు నమ్మకమయింది.

కట్టుకథ - వాస్తవం

భారతదేశపు నూనెకార్మికుల కష్టనష్టాలు ఏమంత సులభమైనవికావు విశాల ప్రదేశాలను విమానాలద్వారా సర్వేచేయవలసివుంటుంది పెద్దపెట్టున భౌగోళిక పరిశోధనలు చేయాల్సి వుంటుంది. మచ్చుకు కొన్ని నూనె బావులను త్రివ్వవలసి వుంటుంది దృఢమైన శాస్త్రీయ పద్ధతులతో ఈ పనిఅంతా చేయవలసివుంటుంది.

ఏదైనా కొత్తకార్యం తలపెట్టినపుడు సాధారణంగా కొన్నిచిక్కులు తప్పకుండా వస్తాయి. అలాంటి వాటిలో పాత భారతీయ ప్రవీణులకు వచ్చే సందేహాలు. భారత దేశంలోని వలసపరిపాలనా ప్రభావం వారి నిరాశావాదానికికూడా కారణమే. స్వంత జాతీయ నూనె పరిశ్రమను భారతీయులు నిర్మించుకోలేరనీ, విదేశీయుత్త వ్యాపారసంస్థల వల్లగాక భారతీయులవల్ల ఈ పని కాజాలదనీ గతంలో విదేశీయులు ప్రచారంచేస్తూ వచ్చారు. భారతీయ నూనెప్రవీణులలో అత్యంత నిరాశావాదులుసైతం, సోవియట్ ప్రవీణుల తమపరిశోధనా ఫలితాలను, సహజసంపద మంత్రిత్వశాఖతో జరిపిన సమావేశంలో నివేదించినతర్వాత ఎంతో ఆశావాదులుగా మారిపోయారు.

ఈ సమావేశంలో మంత్రి శ్రీ మాలవీయ ఇచ్చిన ఉపన్యాసం ధనిమధ్యస్తులో భారతీయులు ఎంతో ఆశపెట్టుకొని ఉన్నట్లు స్పష్టంచేసి ఆయన భారతదేశంలో ప్రచారంలోనున్న ఒక కథను చెప్పారు. ఇద్దరు స్నేహితులుండేవారు. ఒకడు అత్యంత అద్భుత బల సంపన్నుడు. నదీ ప్రవాహాలను నిరోధించగలడు. హిమాలయపర్వతాలను గిరాటు వేయగలడు. కాని పట్టి బద్ధకస్తుడు. ఎప్పుడూ నిద్రపోతూ, తనకుగల అపారశక్తిని మరచిపోతూవుంటాడు. అతని స్నేహితుడు ఇంకోరకం. అతడంతగా బలమైనవాడుకాదు. కాని తెలివిగలవాడూ, ఉత్సాహవంతుడూ. ఎప్పుడూ అతని స్నేహితునికి అతడితో బలమంతుడని జ్ఞాపకం చేస్తూ వుండేవాడు. ఈ స్నేహితుడులేకుండా ఒంటరిగా ఉన్నప్పుడు బద్ధకస్తుడు నిద్ర పోయేవాడు. కాని స్నేహితులిద్దరూ కలిసివున్నప్పుడు వారు చేయలేని పని అంటూ వుండేదికాదు.

భారతీయ ప్రజల విషయంకూడా ఇంతే. బలసంకల్ప పరిపాలన క్రింద పేర్కొనగా ఉంటున్నప్పుడు, తమ బలంలో వారికి నమ్మకంలేదు వారికి నిజంగా ఎంత బలమున్నదో అపుడు వారికి తెలియదు. ఇపుడు వారు ఐక్యమయ్యారు.

జాతీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించారు. తాము తలచుకొన్న కార్యాన్ని జేసినైనా చేయగలరు. ఆత్మబలంలో వారికిపుడు విశ్వాసం వుంది.

ఇప్పుడిదేమీ కట్టుకథ కాదు ఇది వాస్తవం. భారతదేశానికి స్వతంత్రంగా నూనె పరిశ్రమలూ కూడా ఏర్పడతాయి. నూనె దొరుకుతుంది. మరొక ఆర్థికరంగంలో (నూనె) కూడ ఎక మిందట విదేశ పెత్తనం పోతుంది.

("న్యూఏజ్‌ను 30-8-56 నుండి చదవండి)

గ్రంథ సమీక్ష

భారతతత్వశాస్త్రపరిశీలన

(వేదాల నుండి శంకరుని వరకు)

రచన: శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు

ప్రచురణ: నవోదయ పబ్లిషర్స్, గుడివాడ

406 పేజీలు: వెల 3—0—0

త్రిపురనేని భారతీయ తత్వశాస్త్రమను ప్రాచీన సాంకేతికమూ బొన్నత్యాన్ని కొనియాడ్డంలో కొన్ని ముఖ్యమైన వాస్తవవిషయాలను మరుగుపరుస్తున్నారు. భారతదేశం మొదటినుంచీ ఆధ్యాత్మిక వాదాన్నే బలంచిందనీ, భౌతికవాద "ఛాయలు" అప్పుడప్పుడు చెదురు చెదురుగా బయల్దేరినా త్వరలోనే నశించిపోయేవనీ, భౌతికవాదం భారతదేశ సాంప్రదాయాలకే విరుద్ధమనీ "నిరూపించడాని" కెందరో తత్వశాస్త్రజ్ఞులు, పండితులు ఎన్నో గ్రంథాలు రచించారు.

ఇట్టి పరిస్థితుల్లో భారతీయ తత్వశాస్త్రాన్ని ఉన్నదున్నట్లుగా పరిశీలించడం, ఏయే చారిత్రక దశల్లో ఏయేతాత్విక సిద్ధాంతాలు తలెత్తాయో తెలియజేయడం, వాటి సాంఘిక ప్రయోజనాలను వివరించడం ఎంతేని అవసరం. ముఖ్యంగా భారతీయ తత్వశాస్త్రాన్ని మార్క్సిస్టు దృక్పథంతో (ఇదే శాస్త్రీయమైన దృక్పథం) పరిశీలించి, విభిన్న తాత్వికరీతులు విశిష్టతను తెలియజేయగల రచయితలు మనకు కావాలి.

అట్టి ప్రయత్నమే "భారతతత్వశాస్త్ర పరిశీలన (వేదాలనుండి శంకరునివరకు)."

ఈ గ్రంథంలో శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావుగారు, భారతదేశంలో ఆధ్యాత్మికవాదమే మొదటినుంచీ ప్రాబల్యం వహించిందన్న వాదాన్ను సమర్థతితో, సోదాహరణంగా ఖండించారు. ఉపనిషత్తులు బోధించిన కర్మ సిద్ధాంతం ఆనాటి బానిససమాజాన్ని చెక్కు చెదరకుండా కాపాడ్డానికీ, అగ్రవర్ణాల అత్యాచారాలను సమర్థించడానికీ మాత్రమే ఉపయోగపడింది అట్టి వర్ణ వ్యవస్థ మీద, బానిస సమాజం మీద తిరుగుబాటుగా బయల్దేరిన భౌతికవాద శాఖలు మనదేశంలో చాలా ఉన్నాయని తెలియజేశారు. క్రీ. పూ. 7 వ శతాబ్దానుంచి 7 లేక 8 వందల సంవత్సరాలవరకు "భారతదేశశాస్త్రికంగా భౌతికవాద యుగం"లో ఉందని వివరించారు. "వార్యామతి"నుని పిలువబడే లోకాయతి భౌతికవాదం, చతుర్భూతాల (నీరు, నిప్పు, గాలి, భూమి) సంయోగ వియోగాలవల్ల ప్రపంచంలో సమస్త రూపాలు ఏర్పడతాయనీ, పదార్థానికి గమనశక్తి సహజసిద్ధమనీ చెప్పడమేగాక ఆత్మ, పునర్జన్మ, కర్మవాదం, మోక్షం మొదలైన వాటిని తిరస్కరించింది. లోకాయతులు "యజ్ఞాలను పరిహసించి, పురోహితులనూ స్వర్గనరకాలనూనిరసించి, ఆనాడు మాంసాహారంలో మునిగి తేలుతున్న బ్రాహ్మణులకు అహింస బోధించి, అన్నిటినీ నాశ్రయించి వర్ణవిడనను వ్యతిరేకించి, వర్ణభేదాలులేని సమానతను లోకానికి వినిపించడంచేత పాలకవర్గాల వారందరూ ఏకైక కంఠంతో ఆయన్ను ఖండించడం ప్రారంభించారు" (పేజీ 126) ఇందుకు తార్కాణంగా ఉపనిషత్తులలోను, పురాణాల్లోను (మహాభారతం) చార్వాకులు గాక్షులుగా, నీతిబాహ్యులుగా, స్వార్థపరులుగా చిత్రింపబడ్డట్లు రచయిత స్పష్టపరిచారు.

జైన, బౌద్ధమతాల్లో భౌతికవాద ధోరణులేకాక, గతితార్కిక దృష్టికూడా ఉన్నట్లు రచయిత నిరూపించారు ప్రపంచ నిర్మాణం ఆరు మూల ద్రవ్యాలవల్ల ఏర్పడిందనీ, సృష్టికర్త ఉన్నాడనే భావనకు చోటు లేదనీ జైనమతం సూత్రీకరించింది బౌద్ధంకూడా యిలాగే, ఆరు మూల ద్రవ్యాలతో ప్రపంచం ఏర్పడినట్లు చెప్పింది.

జైనులు "పదార్థానికి చలనం సహజ సిద్ధమైన ధర్మమన్నారు. సాధారణ గమనం, కదలిక — ఆనగా యాంత్రిక చలనాలు — అన్నవానిని జైన పరిభాషలో 'పరిస్పందం' అని పిలుస్తారు ఇదేగాక పరిణామాత్మక, గుణాత్మక మార్పులను 'పరిణామం' అని పిలుస్తారు. ఆ విధంగా పరిస్పందన శక్తి, పరిణామశక్తి అన్నవానిని పుద్గల ధర్మాలుగా వర్గీకరించారు రెండు పరమాణువుల సంయోగం చెందుటకు పై రెండు శక్తులూ కారణభూతమవుతున్నాయి. ఈశ్వరేచ్ఛవలనే చైతన్యమూ త్రిమో 'అదృష్టం'వంటి జడతత్రిమో సహకారపడకుంటే పరమాణు సంయోగం సాధ్యం కాదని వాదించే ఆస్తిక, నాస్తిక వైశేషిక లిద్దరూ చూపలేని గతితర్క దృష్టిని జైనులు ప్రదర్శించగలిగారు" (పేజీ 150) "ప్రపంచం అనుక్షణం మారిపోతోంది. వస్తువులన్నీ, ప్రకృతి విషయాలన్నీ పరస్పర సంబంధాలతో పారస్పరిక ప్రభావాలతో, కార్యకారణ సూత్రంతో ముడిపడియున్నాయి. ఒక్కొక్క వస్తువుకు తక్కిన ప్రపంచమంతటితోనూ అనంతకోటి సంబంధాలున్నాయి" (పేజీ 160).

ఇక బుద్ధుని గతితర్కం మూడు సూత్రాలపై ఆధారపడి వుంది. మొదటిది "ఏదీ స్వతంత్రమైనది కాదు: ప్రతి ఒకటీ మరొకదానిపై ఆధారపడి వుంది. దీనికి ఆధారభూతమైన ఆ ఒకటికూడా అస్వతంత్రమైనదే." రెండవది-"జగత్తు స్వయంసిద్ధం. ఒకదాని ఉనికి ఉత్పత్తులకు మరొకదాని ఉనికి ఉత్పత్తులు అవసరమని, కారణమంటే 'మూలకారణము'ని, 'ఆదిహేతువ'ని ఒకటి ఉన్నట్లు చెప్పనీ వీలుపడదు ఆ 'మూల కారణం' కూడా కార్యకారణ సూత్రానికి లోబడవలసిందే." మూడవది - "సర్వం అనిత్యం. ప్రపంచంలో సర్వం మారుతోంది. ఏదీ నిలకడగా ఉండదు. 'జననం, జరా, మరణం' ప్రతిదానికీ ఉన్నాయి. 'ఆత్మ'కూడా శాశ్వతంకాదు." (పేజీ 199 - 208)

జైన, బౌద్ధమతాలు రెండూ ఆనాటి వర్ణ వ్యవస్థను, బానిస విధానాన్ని నిరసించినట్లూ, తత్ఫలితంగా "బౌద్ధమతంతోపాటు జైనంకూడా హిందూ క్రూరత్వానికి గురయింది" నట్లూ రచయిత పేర్కొన్నారు బుద్ధుని 'మధ్యేమార్గం' ఆనాటికల్లోలిత సంఘానికి కొంత ఉపశాంతిని కలుగజేసిందని పేర్కొంటూ, "ఆయన స్వతంత్ర భావనను ప్రోత్సహించాడు. హేతు దృష్టికి సహాయకారి అయ్యాడు. మూఢ నమ్మకాలను, అగ్రవర్ణాహంకారాలను పోరాడాడు. యజమానులలో ఉదారతను ప్రోత్సహించుటచేత బానిసవర్గంకుండి ప్యూడలిజంలోకి శాంతియుత పరివర్తనకు దోహదం జరిగింది..." అని వివరించారు.

అయితే జైన, బౌద్ధమతాల బలహీనతలను కూడా రచయిత పేర్కొన్నారు. "గుణాత్మక మార్పులు చలన, పరిణామాలను పదార్థానికి స్వతఃసిద్ధ ధర్మాలుగా ఊహించకలిగిన జైనులు జీవం, చైతన్యం, అనుభూతులకూడా పరిణామ పర్యవసానంగానే ఏర్పడుతున్నవని చార్వాకులవలె ఊహించలేకపోయారు" (పేజీ 150). బుద్ధుని నిర్వాణ భావంలో కూడా యిట్టి లోపమే వున్నదని స్పష్టం చేయబడింది. "నిర్వాణ భావం మాత్రం గతితర్క దృష్టికి శుద్ధ విరుద్ధమైనది. భౌతికమైన గమన చలనాలన్నీ స్తబ్ధముగా నిలిచిపోతాయట. అందుకే 'నిర్వాణం శాంతం' అన్నారు. కదలికలేనిముద్దగా, స్థాణువుగా నిర్వాణం వుంటుంది...బౌద్ధమతం రాను రాను శంకరుని అద్వైతానికి దగ్గరగా మారిపోవడానికి నిర్వాణ భావంలో గల లాసుగుతనం ఒక కారణం." (పేజీ 214).

జైనమతం, "ఇంద్రియ సహాయం లేకుండా ఆత్మ స్వయంగా నూటిగా తెల్సుకోవడమే ప్రత్యక్ష (జ్ఞాన) మనిపించుకొంటుంది"నని చెప్పడం మరొక లోపమని స్పష్టం చేశారు.

రచయిత యీ గ్రంథంలో మార్క్సిస్టు సిద్ధాంతపరిత్తలు నిరూపించిన కొన్ని ముఖ్యాంశాలకు విరుద్ధమయిన ప్రతిపాదనలు చేశారు.

ఉదాహరణకు, భావవాదానికీ భౌతికవాదానికీ గల వ్యత్యాసాన్ని వివరిస్తూ ఎంగెల్స్, చైతన్యానికి మూలం పదార్థమనీ, అదే ప్రధానమనీ నమ్మేవారు భౌతికవాదులని చెప్పారు. అలాకాకుండా పదార్థానికి మూలం చైతన్యమనీ, అదే ప్రధానమనీ నమ్మేవారు భావవాదులన్నారు. కాని వెంకటేశ్వర్రావుగారిలా వ్రాశారు:

"చైతన్యమే ఆత్మ, ఆత్మయే చైతన్యం, చిద్రూపం అని నొక్కి చెప్పితేనే, 'ఆత్మ' 'స్వయంజ్యోతి' 'స్వతః ప్రమాణం' అని అంటేనే భావవాదం. ఆత్మస్వతః ప్రమాణం కాదు, ఆత్మలో చైతన్యం ఆగంతుక ధర్మం అనేవారంతా భౌతికవాదులు. చైతన్యం, ఆత్మ అన్నవాటి మధ్య కేంద్రుకవాసిలేదా చూసినట్లయితే చాలా అదిభౌతికవాద శ్రేణిలోనిది. చైతన్యం ఆత్మ గుణమని చెప్పితేచాలు అదిభౌతికవాదం. చైతన్యం కనిపించకుండానే ఆత్మ ఉండగలదనాలి. అంతేగాని చైతన్యం స్వయం ప్రకాశమా కాదా అన్నదానిలో లేదా ఉన్నా బాధలేదు. ఇలాచూస్తే సాంఖ్య, అద్వైత, విజ్ఞానవాద (బౌద్ధశాఖ) శాఖలు భావవాదులు: చార్వాక, న్యాయ, వైశేషికులు, ప్రభాకర కుమారిల భట్టులు, బౌద్ధ, అజీవకులు భౌతికవాదులు" (పేజీ 49).

భావవాద - భౌతిక వాదాల నిర్వచనం తత్వశాస్త్ర పరిశీలనకంతా మూలం ప్రాథమికమైన నిర్వచనాల్లో మార్క్సిస్టులు సాధారణంగా అంగీకరించిన వాటికి ప్రత్యామ్నాయంగా కొత్త సూత్రీకరణలు చేయడం (నిరూపణలు లేకుండా) ఉచితం కాదనుతుంటాను.

ఇలాగే, శాస్త్రవిజ్ఞానం అతి ప్రాథమిక దశలో ఉన్న వేదకాలంలో ఆర్యులు ప్రకృతి శక్తుల్ని దేవతలుగా పూజించేవారు (అగ్ని, వాయువు, వరుణుడు మరియూ). ఆ రోజుల్లో వారు చైతన్యం అంతిమన్న ముగిసిపోలేద

శాంతియుత పద్ధతుల ద్వారా సోషలిస్టు పరివర్తన

ఏ పరిస్థితులలో సాధ్యం?

దేశంలోని, విదేశాలలోని పరిస్థితిని బట్టి, విప్లవ బలప్రయోగం (రివల్యూషనరీ వైలెన్స్) ద్వారాగాని, శాంతియుత పద్ధతులద్వారాగాని రాజకీయ విప్లవాన్ని కొనసాగించిన విప్లవపార్టీల కార్యక్రమాన్ని బట్టి జరిగే సంఘటితపోరాటంబట్టి, రాజ్యాధికారాన్ని, సామాజిక నాయకత్వాన్ని శ్రామికవర్గం చేపట్టగలదు.

1

బలప్రయోగ విప్లవం ద్వారా గాకుండా శాంతియుతంగా అధికారం శ్రామికవర్గం చేతిలోకి, కష్టజీవుల చేతులలోకి వచ్చినట్లయితే, దానికి కొన్ని ప్రత్యేక లక్షణాలున్నాయి. సాయుధ సంఘర్షణలు, బలప్రయోగ చర్యలు, తిరుగుబాట్లు, అంతర్యుద్ధాలు వీనితో వుండవు. తమకు అధికబలం లేకపోయినందువల్ల, తీవ్రమైన ప్రతిఘటనను తాము సాగించే శక్తిలేనందువల్ల, ప్రజానీకం సాగించిపోరాటం వత్తిడికి తట్టుకోలేక విప్లవ ప్రతీఘాతవర్గాలు ప్రజలకు అధికారం ఇవ్వక తప్పదు.

ఒకానొక ప్రత్యేక పరిస్థితిలో, ఒకానొక దశలో అధికారాన్ని శాంతియుతంగా సంపాదించవచ్చునని మార్క్సిజం – లెనినిజం గుర్తించుతోంది. 1872 లో అమ్స్టర్డామ్‌లో ఒకమీటింగ్‌లో ఉపన్యసించుతూ కార్ల్‌మార్క్స్ ఇలా అన్నారు:

"ఒక నుదినాన కార్మికుడు రాజకీయాధికారాన్ని తన చేతుల్లోకి తీసుకొనక తప్పదు. కానిదీ కి ఒకేరకమైన పద్ధతులు అవసరమని మేమెన్నడూ చెప్పలేదు. వివిధదేశాల సంస్థలు, ఆచారాలు, సంప్రదాయాలు మొదలైన వాటిని మనమంతా పెట్టుకోవాలి. అమెరికా బ్రిటన్ లలాంటి దేశాలలో కార్మికులు తమధ్యేయాన్ని శాంతియుతంగా పొందవచ్చునేమో మనం కాదనలేం."

ఈమాటలన్నీ ఆరోజుల్లో బ్రిటన్ అమెరికాలలో ఇప్పటికన్నా ఎక్కువ ప్రజాతంత్ర హక్కులు, స్వేచ్ఛలూ వున్నాయి. పైనికుల, ఉద్యోగులతో కూడిన భారీ సైనిక, నిరంకుశోద్యోగుల సంస్థ ఇప్పటిలా అపుడు ఆదేశాలలో లేదు.

సాయుధ తిరుగుబాటు, బలప్రయోగ చర్యలద్వారానే అన్ని దేశాలలోను అన్ని పరిస్థితులలోనూ సోషలిస్టు విప్లవం జరుగుతుందనికాని, ఆ విప్లవం ఎపుడూ బలప్రయోగం, అంతర్యుద్ధంతో సంబంధించి ఉండాలనిగాని లెనిన్ భావించలేదు. 1917 ఫిబ్రవరి విప్లవానికి పూర్వం, ఆనాటి పరిస్థితి దృష్ట్యా, సాయుధ తిరుగుబాటుకు, పార్లమెంటరీ యుద్ధానికి అంతిమయుద్ధంగా మార్చాలని, లెనిన్ ప్రబోధించాడు. ఫిబ్రవరి విప్లవం తర్వాత, 1917 జూలై నెలకు, బూర్జువా ప్రజాతంత్ర విప్లవాన్ని సోషలిస్టు విప్లవంగా శాంతియుత పద్ధతులద్వారా మార్చాలని పార్టీని లెనిన్ కోరాడు; మెన్షివిక్‌లను సోషలిస్టు-రివల్యూషనరీలను పేరుపరచి సోవియట్‌లలో మెజారిటీని సంపాదించాలని కోరాడు.

జూలైలో కార్మికులు, సైనికుల శాంతియుతంగా సాగించిన ప్రదర్శనను తాత్కాలిక ప్రభుత్వం అణచివేసిన తర్వాత, సాయుధ బలాలనుపంపి అదిలోపల్ విక్ పార్టీని అణచడానికి ప్రయత్నించిన తర్వాత, శాంతియుత పద్ధతులు అంతర్ధాన మయ్యాయి. అపుడు మనపార్టీ, బూర్జువా అధికారాన్ని కూలద్రోసి, సోవియట్ అధికారాన్ని నెలకొల్పడానికిగాను, సాయుధ తిరుగుబాటుకు సన్నాహాలు చేసి కొనసాగించ నిశ్చయించింది.

దానిని శ్రేయోదాయ ప్రపంచయుద్ధానికి పూర్వం శాంతియుతంగా విప్లవాలను సాధించడానికి చాలాపరిమితమైన అవకాశాలుండేవి. కాని యుద్ధకాలంలో సోవియట్ సైన్యం విజయాలు సాధించినఫలితంగానూ, పెట్టుబడిదారీదేశాలలోని కార్మికవర్గ సంఘటితశక్తి, కార్యకలాపాలూ హెచ్చినందువల్లా, జాతీయ స్వాతంత్రానికై ఉద్యమం అభివృద్ధి చెందినందువల్లా, పెట్టుబడిదారీ విధానం మొత్తంమీద బలహీనపడినందుచేతా, అనేకదేశాలు సోషలిజానికి శాంతియుతంగా పరివర్తనం చెందడానికి పరిస్థితులు అనుకూలమయ్యాయి. తూర్పు యూరప్ ప్రజాతంత్ర రాజ్యాలలో క్రమక్రమంగా శ్రామికవర్గ పరిస్థితి బలపడటంద్వారా ప్రజాబాహుళ్యాన్ని, కష్టజీవులను తన వైపుకు చేర్చుకొనుటద్వారా, బూర్జువాయొక్క ఆర్థిక, రాజకీయ స్థానాలను బలహీనపరచుటద్వారా, సాయుధ తిరుగుబాటు లేకుండానే శ్రామికవర్గ నియంతృత్వం ఏర్పడింది. కొన్ని దేశాలలో – ఉదాహరణకు జెకోస్లోవేకియాలో – శ్రామికవర్గ నియంతృత్వ స్థాపనకోసం పోరాటం పార్లమెంటుద్వారా జరిగింది. జెకోస్లోవేకియా కమ్యూనిస్టు పార్టీ, కార్మిక వర్గంలోని అత్యధిక సంఖ్యను తనవైపు ఆకర్షించింది; కార్మికవర్గానికి కష్టజీవులైన రైతాంగానికి మధ్య బలమైన మైత్రిని ఏర్పరచింది; ప్రజానీకం యొక్క విప్లవోద్యమానికి ఆధారపడి, ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తపరచే నిజమైన సాధనంగా పార్లమెంటును మార్చింది. పార్లమెంటు తోడ్పాటుతో ప్రజాతంత్ర, సోషలిస్టు సంస్కరణలు చేయబడినాయి. 1948 ఫిబ్రవరిలో అభివృద్ధి నిరోధక వర్గాలు తిరుగుబాటు లేవదీయడానికి, పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించడానికి చేసిన ప్రయత్నం సాయుధ పోరాటం లేకుండానే ఓడింపబడింది.

చైనాలో 1848 లో ప్రజానిప్లవం విజయం పొందింది. ప్రజాతంత్ర కర్తవ్యాలు పరిష్కరించబడ్డాయే, క్రమక్రమంగా శాంతియుతంగా అది సోషలిస్టు విప్లవంగా అభివృద్ధి చెందింది. మధ్య యూరప్‌లోని, ఆగ్నేయ యూరప్‌లోని దేశాలలో ఒక్క చెకోస్లోవేకియాలో తప్ప మిగిలిన దేశాలలో కొన్ని పెట్టుబడిదారీ దేశాలలోను, కొన్ని మాజీ వలసదేశాలలోను, అధికారం స్వీకరించి సోషలిజాన్ని నెలకొల్పడానికి పార్లమెంటరీ మార్గాన్ని అవలంబించడం సాధ్యం అనే సూత్రాన్ని, ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన పిదప సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ ముందుపెట్టింది. ఎన్నికలపోరాటంద్వారాను, ఇప్పుడు అనుభవంలో వున్న పార్లమెంటరీ సంస్థలను ఉపయోగించుట ద్వారాను, రాజ్యపరిపాలనా నిర్వహణలో నిశ్చితపాత్రను శ్రామికవర్గం తీసుకోడానికి అనువైన పరిస్థితులు రావాలి.

ఆ పరిస్థితులేమిటి?

మొట్టమొదట, సంస్కరణ వాదానికి వ్యతిరేకంగా దిట్టంగా పోరాటం సాగించే సుసంఘటిత శ్రామికవర్గపార్టీ ఉండాలి. అది అన్ని ప్రజాతంత్ర పార్టీలనూ ఆకర్షించ కలిగేటందుకు అనువైనదిగా వుండాలి. అనేక దేశాలలో, మార్క్సిస్టు-లెనినిస్టు ప్రజాపార్టీ విడివరకేకుండి పనిచేస్తున్నాయి ఇవి శ్రామికవర్గంలోని అధికభాగాన్ని తమవైపు ఆకర్షించాయి. దోపిడి గాండ్లతో రాజీపడే విధానాన్ని పూర్తిగా తిరస్కరించాలి. అవకాశవాదులను తమలోనుండి తరిమివేయాలి. కార్మికవర్గంలో చీలికరాకుండా చూడాలి విప్లవపేజకై కార్మికవర్గాన్ని ఐక్యపరచాలి. కార్మికవర్గ ఐక్యకాసమస్య, కార్మికసంఘాల ఐక్యతా సమస్య, అభ్యుదయ ప్రజాతంత్రంలో పదవులకోసం రాజకీయపార్టీల ఐక్యకార్యాచరణ- శాంతి, ప్రజాతంత్రం, సోషలిజం ధ్యేయసాధనకు చాలా ప్రాముఖ్యమైనది.

ప్రజాతంత్ర వేదికపైన దేశంలోని అత్యధిక సంఖ్యాక ప్రజలను ఐక్యపరచడం అవసరం; దేశంలోని ప్రజాతంత్ర శక్తులను, దేశభక్తియుత శక్తులను అన్నింటిని ఐక్యపరచడం అవసరం. ప్రజా వ్యతిరేక, అభివృద్ధి నిరోధక శక్తులను ప్రజలనుండి వేరుపరచి ఓడించడ అవసరం; సంఘటిత ప్రజా పోరాటాల ద్వారా అభివృద్ధి నిరోధకవర్గాల ప్రతిఘటనను బలహీనపరచాలి; శ్రామిక ప్రజలను ఐక్యపరచడానికి బలప్రయోగ విధానాలను అవలంబించడం అవసరం లేకుండా చేయాలి.

ప్రజావిప్లవ ఉద్యమ మీద ఆధారపడుతూ, పార్లమెంటులో బలమైన మెజారిటీని సంపాదించడం అవసరం బూర్జువా ప్రజాతంత్ర సంస్థగా ఉన్న పార్లమెంటును ప్రజాస్వామ్యపరచి నిజంగా వ్యక్తిపరచే సాధనంగా మార్చాలి. అంటే సామాజిక సంస్కరణలను కొనసాగించే పార్లమెంటుగా మార్చాలి.

ఎన్నికల పోరాటంద్వారాను, ప్రస్తుత పార్లమెంటును ఉపయోగించుకొనుటద్వారాను అధికారాన్ని సంపాదించడం సాధ్యమనే మాట్రాం అంటే, సంస్కరణవాద విధానం సరియైనదని గుర్తించినట్లు కాదు. మార్క్సిస్టు – లెనినిస్టులకూ, సంస్కరణ వాదులకూ సిద్ధాంతి రీత్యానే విభేదాలున్నాయి. అన్ని కాలాలలో, అన్నిదేశాలలో, పార్లమెంటరీ మార్గమే ముఖ్యంగా అనుకూలమైనదని సంస్కరణ వాదులంటారు పార్లమెంటరీ మార్గం ప్రస్తుత కాలంలో కొన్ని దేశాలలో సాధ్యమనిమార్క్సిస్టులూ, లెనినిస్టులూ అంటారు. పార్లమెంటరీ మార్గం ఒక్కటే బహు అవకాశాలుగల మార్గమని సంస్కరణ వాదులంటారు. పార్లమెంటు ఎన్నికల పోరాటానికే వారు పరిమితి మౌతారు. ప్రజల విప్లవ స్వాతంత్ర్యోద్యమాన్ని వారు గుర్తించనూ గుర్తించరు, దానిపైన ఆధారపడనూ పడరు. పరిపాలకవర్గాల అభివృద్ధి నిరోధక పాత్రను బయటపెట్టడానికి, ఆందోళన చేయడానికి బూర్జువా పార్లమెంటు ఒక వేదిక అని గుర్తించి ఉపయోగించుకొనరు. పార్లమెంట్ లోనూ బయటా కూడా శాంతిమార్గమే అవలంబించుతారు. అధికారాన్ని బూర్జువా చేతులనుండి శ్రామికవర్గం చేతుల్లోకి మార్చడానికిగాని, బూర్జువా పార్లమెంటును ప్రజాపార్లమెంటుగా మార్చడానికిగాని దానిని వుపయోగించుకోవాలని వారు భావించరు. అధికారాన్ని వారు పూర్తిచేయరు. సంస్కరణవాదులు చెప్పే పార్లమెంటరీ మార్గం సోషలిజానికి ఎన్నడూ దారితీయదు.

పార్లమెంటులో మెజారిటీని సాధించటంద్వారా, దానిని ప్రజాపార్లమెంటుగా మార్చుటద్వారా ప్రస్తుత కాలంలో ఆ విధంగా శాంతియుత విధానాలద్వారా సోషలిస్టు పరివర్తనను సాధించవచ్చు. ఒక దేశంలోగాని మరో దేశంలోగాని పార్లమెంటరీ మార్గంవల్ల సోషలిజాన్ని సాధించడం, ఆయా దేశాల నిశ్చిత చారిత్రక పరిస్థితిపైన వర్గశక్తుల బలాబలాలపైన, బూర్జువాప్రతిఘటన ఎంత ఉంటుందనే దానిపైన, దోపిడి గాండ్రు ఉపయోగించే హింసాకాండపైన ఆధారపడి వుంటుంది.

మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ సూత్రాలనుబట్టి నడుస్తూ, విప్లవ సిద్ధాంతాన్ని స్వాతంత్ర్యోద్యమ ఆచరణనూ కలిపి, ప్రస్తుత చారిత్రక దశ అవసరాలకు అనుగుణ్యంగా మార్క్సిజం – లెనినిజం సూత్రాలను పుష్టవాత్మకంగా పెంపొందించి అనుసరించవచ్చు, సోవియట్ పార్టీ ఇరవయ్యో మహాసభ ఒక నమూనాను చూపించింది

(కజక్ స్టాన్ స్కూల్ ప్రవదా)

పి ప్రెస్నియకోవ్

(తత్వశాస్త్రాచార్యుడు)

యూరప్‌లోని దేశాలలోపలి ఒక్క దెబ్బతో గాకుండా, ప్రభుత్వ పరిపాలన, ఉత్పత్తి రంగాలలో కార్మికవర్గ స్థానాలను బలపరుచుటద్వారా, చైనాలో శ్రామిక వర్గనియంతృత్వం ఏర్పడింది.

2

అధికారాన్ని శాంతియుత మార్గాన చేపట్టే సమస్యను గురించి కొత్త పద్ధతిని పరిశీలించేందుకు వీలుగా ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో తీవ్రమైన మార్పులు జరిగాయి.

సోషలిజం ఒకదేశం పరిమితినిబాటి ప్రపంచ విధానంగా మారింది. కోట్లకొలది ప్రజలు సోషలిస్టు పతాకక్రిందనూతన జీవితాన్ని నిర్మించుకున్నారు. సోషలిస్టుదేశాలు తమ ఆర్థికసంపదను, సంస్కృతిని పెంపొందించుటలో విజయం పొందాయి. శ్రామికప్రజల క్షేమాన్ని, సాంస్కృతిక ప్రమాణాన్ని పెంపొందించాయి. ఈ దేశాల అభ్యుదయకర ఆర్థిక విధానాలు స్వభావంలోనే దోపిడీగాని, సంక్షోభంగాని ఎరుగవు దురాక్రమణ యుద్ధాలకు కూడ ఇవి వ్యతిరేకం. ఈ విషయాలన్నీ ప్రపంచ ప్రజల సానుభూతినిపొంది సోషలిజంవైపు వారు ఆకర్షింపబడుతున్నారు. పెట్టుబడిదారీ దేశాలలో లక్షలాది ప్రజలు సోషలిజంవైపు ఆకర్షింపబడుతున్నారు. కార్మికులకు, రైతులకు, మేధావులకు సోషలిజం పెద్ద ఆకర్షణశక్తి అయింది.

సోవియట్ యూనియన్‌లో సోషలిజం విజయం పొందడంవలన, తూర్పు యూరప్ దేశాలలో విజయం పొందుతూవున్నందువలనా, ఇతరదేశాలలోకూడ సోషలిజం విజయం పొందడానికి అనుకూలమైన పరిస్థితు లేర్పడ్డాయని, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ఇరవయ్యో కాంగ్రెస్ నొక్కివక్కాణించింది.

గత కొద్దిసంవత్సరాలలో సోషలిస్టు, ప్రజాతంత్ర శక్తులు అపారంగా బలపడ్డాయి. పెట్టుబడిదారీ విధానం చాలా బలహీనపడింది. యూరప్‌లోను, ఆసియాలోను అనేక దేశాలు పెట్టుబడిదారీ విధానం నుండి విడిపోయాయి. పెట్టుబడిదారీ దోపిడి రంగం మరింత సంకుచితమైపోయింది. ఏకైక పెట్టుబడిదారీ మార్కెట్ అనేది అంతర్ధానమైపోయింది. బలమైన పెట్టుబడిదారీ విధానం రూపుమాసిపోతూంది. పెట్టుబడిదారీ విధానంయొక్క పురాతన పునాదులు కూలిపోతున్నాయి.

ఆయుధాల ఉత్పత్తికి పనుకూలీయడం, పన్నులు పెరగడం, జీవన వ్యయప్రమాణం హెచ్చడం, పనిరణలను కొనసాగించే పార్లమెంటుగా మార్చాలి.

ఎన్నికల పోరాటంద్వారాను, ప్రస్తుత పార్లమెంటును ఉపయోగించుకొనుటద్వారాను అధికారాన్ని సంపాదించడం సాధ్యమనే మాట్రాం అంటే, సంస్కరణవాద విధానం సరియైనదని గుర్తించినట్లు కాదు. మార్క్సిస్టు – లెనినిస్టులకూ, సంస్కరణ వాదులకూ సిద్ధాంతి రీత్యానే విభేదాలున్నాయి. అన్ని కాలాలలో, అన్నిదేశాలలో, పార్లమెంటరీ మార్గమే ముఖ్యంగా అనుకూలమైనదని సంస్కరణ వాదులంటారు పార్లమెంటరీ మార్గం ప్రస్తుత కాలంలో కొన్ని దేశాలలో సాధ్యమనిమార్క్సిస్టులూ, లెనినిస్టులూ అంటారు. పార్లమెంటరీ మార్గం ఒక్కటే బహు అవకాశాలుగల మార్గమని సంస్కరణ వాదులంటారు. పార్లమెంటు ఎన్నికల పోరాటానికే వారు పరిమితి మౌతారు. ప్రజల విప్లవ స్వాతంత్ర్యోద్యమాన్ని వారు గుర్తించనూ గుర్తించరు, దానిపైన ఆధారపడనూ పడరు. పరిపాలకవర్గాల అభివృద్ధి నిరోధక పాత్రను బయటపెట్టడానికి, ఆందోళన చేయడానికి బూర్జువా పార్లమెంటు ఒక వేదిక అని గుర్తించి ఉపయోగించుకొనరు. పార్లమెంట్ లోనూ బయటా కూడా శాంతిమార్గమే అవలంబించుతారు. అధికారాన్ని బూర్జువా చేతులనుండి శ్రామికవర్గం చేతుల్లోకి మార్చడానికిగాని, బూర్జువా పార్లమెంటును ప్రజాపార్లమెంటుగా మార్చడానికిగాని దానివుపయోగించుకోవాలని వారు భావించరు. అధికారాన్ని వారు పూర్తిచేయరు. సంస్కరణవాదులు చెప్పే పార్లమెంటరీ మార్గం సోషలిజానికి ఎన్నడూ దారితీయదు.

పార్లమెంటులో మెజారిటీని సాధించటంద్వారా, దానిని ప్రజాపార్లమెంటుగా మార్చుటద్వారా ప్రస్తుత కాలంలో ఆ విధంగా శాంతియుత విధానాలద్వారా సోషలిస్టు పరివర్తనను సాధించవచ్చు. ఒక దేశంలోగాని మరో దేశంలోగాని పార్లమెంటరీ మార్గంవల్ల సోషలిజాన్ని సాధించడం, ఆయా దేశాల నిశ్చిత చారిత్రక పరిస్థితిపైన వర్గశక్తుల బలాబలాలపైన, బూర్జువాప్రతిఘటన ఎంత ఉంటుందనే దానిపైన, దోపిడి గాండ్రు ఉపయోగించే హింసాకాండపైన ఆధారపడి వుంటుంది.

మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ సూత్రాలనుబట్టి నడుస్తూ, విప్లవ సిద్ధాంతాన్ని స్వాతంత్ర్యోద్యమ ఆచరణనూ కలిపి, ప్రస్తుత చారిత్రక దశ అవసరాలకు అనుగుణ్యంగా మార్క్సిజం – లెనినిజం సూత్రాలను పుష్టవాత్మకంగా పెంపొందించి అనుసరించవచ్చు, సోవియట్ పార్టీ ఇరవయ్యో మహాసభ ఒక నమూనాను చూపించింది

(కజక్ స్టాన్ స్కూల్ ప్రవదా)

గ్రంథసమీక్ష

భారత తత్వశాస్త్రి పరిశీలన

(4 వ పేజీ తరువాయి)

"ఆయనలో కామ్రేడ్ బుద్ధుణ్ణి దర్శించాలని నేను మాత్రం యత్నించదలచడం లేదు" అంటూ రచయిత, ఎవరో యిత్నించిన ట్లూహించుకొని వ్రాసిన ఎత్తిపొడుపు వాక్యం అనుచితం బుద్ధుడు కమ్యూనిస్టు సిద్ధాంతాలను బోధించినట్లూ ఎవ్వరూ చెప్పలేరు. బుద్ధజయంతి ఉత్సవాలలో కమ్యూనిస్టులుకూడా పాల్గొన్నారంటే, ఆనాటి సామాజిక పరిస్థితుల్లో బుద్ధుడు గొప్ప సంఘ సంస్కర్తగా ప్రసిద్ధుడైనవిషయాన్ని గుర్తించడం వల్లనే.

భారతీయ ప్రముఖ తత్వవేత్తలలో ఒకరైన డాక్టరు రాధాకృష్ణ యెడల రచయిత ప్రదర్శించిన వైఖరికూడా సరియైనది కాదు. "రాధాకృష్ణన్ కొంతకాలం లౌకికం, వినయం నటించడం కర్దు. స్వప్రయోజనాత్రంగా చెప్పడం ప్రత్యేకత", అని రచయిత గ్రంథప్రారంభికలో వ్రాశారు. రాధాకృష్ణ అభిప్రాయాలలో లోపాలుండవచ్చు; వాటిని విమర్శించవచ్చు. కాని ఒక ప్రముఖ తత్వవేత్తను పైవిధంగా కించ పరచడం అభివృద్ధిలోకి రావలసిన యువ పరిశోధకులకు తగదు.

ఈ గ్రంథంలో కొన్ని వివాదగ్రస్త విషయాలు, కొన్ని పొరబాట్లు ఉన్నప్పటికీ, "పరిపక్వతకు అంతెక్కడ?" అని రచయిత చెప్పినట్లు, యీ గ్రంథం మరింత పరిశోధనా కృషిని ప్రోత్సహించగలదనడంలో సందేహంలేదు.

— కంభంపాటి సత్యనారాయణ

నాగార్జున సాగరం

ప్రబంధ బంధాలనుంచి కవితను తప్పించినవాడు శ్రీ గురజాడ అప్పారావు. విడివడిన తెలుగు కవితను కథాకావ్యలోకంలో ప్రతిష్ఠించిన వాడు కూడా అప్పారావుగారే.

కాని ఆతర్వాత తెలుగు కవిత 'అహం' కార 'మమ'కారాల అవరుంతనం వేసుకొని అదొకరకం భ్రాంతి అయింది.

ఇటీవలనే తిరిగి గురజాడ జాడ ననుసరించి యువకులు కథాకావ్యాలల్లుతున్నారు. అలాంటి వాటిలో నారాయణరెడ్డిగారి 'నాగార్జున సాగరం' ఒకటి.

ఎప్పుడో ఇక్ష్వాకుల కాలంనాడు నాగార్జునకొండ లోయలో బౌద్ధ సంస్కృతి, బౌద్ధ ధర్మం నూడు పూవులు ఆకులయలుగా సుమించి ఫలించినవాటి 'ఆధునిక' గాథ నాగార్జున సాగరం.

పద్మదేవుడనే శిల్పి నాగార్జునకొండ ఆ నామంలో శిల్పాలను మలుస్తూవుంటాడు. చిత్రాలను రచిస్తూ వుంటాడు. అతడిని ఆ పనిలో బౌద్ధాచార్యుడే నియోగిస్తాడు.

పద్మదేవుడు వైశాఖపౌర్ణమినాడు ఒకవాడు ఒకవాడు అతను ఏకాగ్రతతో బొమ్మలు చేస్తూవుండగా శాంతిశ్రీ అనే తరుణి అక్కడికి హఠాత్తుగా వస్తుంది. శాంతిశ్రీ నాగార్జున విశ్వవిద్యాలయంలో బౌద్ధధర్మాన్ని అభ్యసిస్తున్న విద్యార్థిని.

ఇరువురూ చూపులూ కలుస్తాయి మనసిచ్చిన దొంతరులు మొలుస్తాయి ఏవేవో ఊహలు గుండెలలో మండిగాలు వేస్తాయి.

మర్నాడు శాంతిశ్రీ చిత్రశాలవద్దకు వచ్చేటికి ఆమె రూపచిత్రం గీసివుంటుంది. అప్పుడు శాంతిశ్రీ పద్మదేవునితో వాదన పెట్టుకొంటుంది పవిత్రమైన కళనుబుద్ధదేవుని జీవితాని తత్వానికి వినియోగించాలి కానిమానవి రూపచిత్రణానికి వినియోగించడం తగునా అంటుంది. తనలాంటి క్షుద్రజీవులనుచిత్రించడం చిత్రకళకే కళంకం అంటుంది.

దానితో పద్మదేవుడు ఉరిమిపడతాడు. మతోన్మాద ఒక పెద్ద ఉపన్యాసం ఇస్తాడు.

తాను బౌద్ధుడు కాదనీ, ముండితశిరస్కుడూ, కాషాయాంబరధారి, సన్యాస్తాఖిలభోగుడనూ తాను కాదలుచుకొనలేదనీ చెపుతాడు. శాంతిశ్రీ సౌందర్యాన్ని కన్నిస్తాడు. ప్రతి అణువులోనూ సౌందర్య గుప్తమై వుంటుందనీ; దాన్ని మేలుకొల్పడమే కళ అనీ అంటాడు. శాంతిశ్రీ ఒళ్ళు పులకింతుంది. సిగ్గుతో జేవురిస్తుంది. ఇద్దరినీ ఏదో అవ్యక్తబాధ అలుముకొంటుంది.

మతాచార్యులు ధర్మబోధ చేస్తూవుంటారు. శాంతిశ్రీ ముందు వరసలోనే కూర్చుంటుంది కాని ఆమెకు బోధలు వినిపించడంలేదు – దూరాన పద్మదేవుడు మురళీగానం తప్ప. ఆ మురళీగాన తరంగాలు ఆమె మనుంచెత్తుతాయి. లేచి తిన్నగా కృష్ణానదీ తీరానికి బయలుదేరుతుంది. అక్కడ – "అతను పాడుచునుండె, ఆ మె ఆడుచునుండె ... ఇరువురికి నడుమగల తెరలు మాయమ్మయె ... అలలవలె కలలవలె ఎగిసిపోయిరి వారు, సాగిసిపోయిరి వారు."

అలాగ ఎన్నో కడియాలు కడిచిపోయాయి. శాంతిసేనటికి మేల్కొని "లేచి మూర్ఛనొందెను, లేచిమ్రొచ్చె నామె. అతడు నింగికిమాచె, ఆమె నేలకుచూచె... అతడు లజ్జాధరమ్మతి కయించగవడిచె, ఆమె భయసంత్రస్తయగుచు అతని విడిచె."

తర్వాత ఆరామంలో గుసగుసలు మొదలౌతాయి. పద్మదేవుడూ శాంతిపతితులయ్యారని సంఘం అంటున్నట్లు శాంతిచెలి సుజాత చెపుతుంది. శాంతిశ్రీ ఏడుస్తుంది. ఇదంతా ఏటి పట్టున జరుగుతుంది. అక్కడనుంచి వారు ఆరామానికి పోబోతూవుండగా దారిలో పద్మదేవుడు ఎదురౌతాడు. తాని శాంతి మాట్లాడకుండా ముందుకు సాగుతుపోతుంది. పద్మదేవుడు కేమీ అర్థంకాదు. మందుకు వెళ్లి శాంతిని నిలేస్తాడు. శాంతి సంఘ గుసగుసల సంగతి చెపుతుంది. పద్మదేవుడు నుండిపడతాడు. మనమనస్సులు నిర్మలంగా వుంటే ఒకటి అపవాదులతో భయపడేమిటి అంటాడు. మతం తరువాత్తరికే అర్థంలేదో దాటాడు మానవతలోనం మతాన్ని పరిత్యజించుచుంటాడు. కాని శాంతిశ్రీ మనసు

(మిగతా ప్రక్కకాలంలో)

సంస్కృత కథలు

వినోదా పబ్లికేషన్స్, విజయవాడ వారు పద్య శ్రేష్ఠమైన సంస్కృత కథలను తెలుగు పాఠకులకు పరిచయం చేయబూనుకున్నారు. కాదంబరి (బాణభట్టు), శకుంతల, రఘువంశం (కాళిదాసు), నాగానందం (హర్షవర్ధనుడు), ఉత్తర రామచరితం (భవభూతి), మృచ్ఛకటికం (శూద్రకుడు) వగైరా కావ్య, నాటక కథలను సంక్షిప్తంగా తెలుగులో వ్రాయించారు. కావ్య కథలను తెలుగులో వ్రాయించి ఒక్కొక్క దాని వెల ఆరు అణాలు.

ఇందులో 'నాగానందం' బుద్ధుని అహింసా ప్రబోధానికి సంబంధించినది. కథ వ్యావహారికంలో సాగనడచింది. పిల్లలకుగూడా సుబోధకంగావుంది. కాలచక్రంలో సుఖదుఃఖాలను వర్ణించే కథ 'కాదంబరి'. కథ పూర్తిచేసేవరకూ వదిలిపెట్టబుద్ధి పుట్టదు. ఆర్యకుడను గొల్లవాడు ప్రజాధీష్టాన్ని అనుసరించి రాజైన కథ 'వృషలకటకం.'

ఈ కథలన్నీ ఒకరి చేతనే వ్రాయించినప్పటికీ, భాష అంతటా ఒకే రకంగా లేదు. 'తెలుగెత్తి నాటాడు', 'మలయాదల పర్వతం' వంటి తప్పులు తిక్కిన గారి కథలలో రాకుండా చూడాలి.

—'రెడ్డి'

వనకుమారి

స్వర్గీయ దువ్వూరి రామిరెడ్డిగారి పద్యకావ్యం. 1918 వ సంవత్సరంలోనే విజయనగర సంస్థానంచే సన్మానింపబడి, ఇప్పటికి మూడుముద్రణలు పొంది, పండితులు, సాహితీప్రముఖుల ప్రశంసలందిన గ్రంథం

"భరణీఖండములేలు రాజునకు
మోదంబారజన్మించి బం
గరు టుయ్యాలల నూగియున్ విని
తిరస్కారంబునం గొండలన్
గాఱెలన్ మేపుచు లోకవృత్తము
లభాగుల్ - ంచ"ని ముగ్ధ తరుణి "వనకుమారి" తనతండ్రి రాజ్యచ్యుతికి కారకుడైనమంత్రి కుమారుని పౌరుషం చేతితిరిగి తన రాజ్యాన్ని పొందిన కథ వనకుమారి. 'కవి కోకిల' రామిరెడ్డిగారి కవితా ప్రతిభను ఆయన తక్కిన రచనలలాగానే ఇది నిరూపించుతుంది

వెల. రు 1—8—0

ప్రతులకు:
కవికోకిల గ్రంథమాల, పెమ్మారెడ్డిపాలెం ఎల్లాయపాలెంపోస్టు, నెల్లూరుజిల్లా.

—— తుమ్మల

విజయనగర సామ్రాజ్యము

గ్రంథకర్త:
శ్రీ జుర్గిగాల రామచంద్రయ్య
హనుమాన్ పేట, విజయవాడ.

వెల రు. 3—4—0

1913 లో విజ్ఞానచంద్రికా గ్రంథమండలివారిచే రూ. 500 ల బహుమతిపొంది, సుప్రసిద్ధమైన ఈ నవలను రచయిత నేడు పునర్ముద్రించారు.

విజయనగర సామ్రాజ్య పతనం ఈ గ్రంథానికి కథావస్తువు. విజయనగర రాజులలో ఆఖరివాడైన రామరాజు అహంభావాన్ని, అమానవత్వాన్ని అవకాశంగా తీసుకొని, బీజాపూర్ నవాబు ఆదిల్‌షా, విజయనగరం కొలువులో చేరుతాడు. రామరాజును తాను పితృభావంతో గౌరవిస్తున్నట్లు నటిస్తాడు.

ఆదిల్‌షాను రామరాజు పూర్తిగా నమ్ముతాడు. విశ్వాసపాత్రుడైన మంత్రి బుద్ధిసాగరుని కైలాసలో పెడతాడు. స్వామిద్రోహులైన చక్రధర, తాతాచార్యులను చేరదీస్తాడు. చివరకు తళ్లికోట యుద్ధంలో చక్రధర తాతాచార్యుల కుహకం ఫలితంగా రామరాజు మరణిస్తాడు. విజయనగర సామ్రాజ్యం అంతరిస్తుంది.

ఈ చారిత్రక వస్తువుతోపాటు జనమోహినీ, విజయసింహుల ప్రేమవృత్తాంతాన్ని జోడించి రచయిత నవలను పదుపుకుపోతారు.

సుమారు 40 సంవత్సరాలకు పూర్వం తెలుగుభాషలో ప్రచురించబడి బహుమతి పొందిన ఈ గ్రంథానికి సహజంగా కొన్ని పరిమితులున్నాయి. భావ గ్రంథికం రచన మొత్తంమీద సాధ్యమైనంత సరళమైన వ్యావహారిక భాషా రచనలను చదువుటకలవాటుపడ్డ నేటి తెలుగు పాఠకునికి కొంత పట్టినట్లుగా ఉంటుంది.

వినవచ్చటికి, ఆంధ్రుల చరిత్రలో ఒక ఉజ్వల ఘట్టాన్ని చిత్రీకరించి, తెలుగులో స్వతంత్ర నవలా రచనకు మార్గదర్శకమైన ఈ నవల పాఠకునికి నేటికీ ఆకర్షణీయంగానే ఉంటుంది.

బలరామమూర్తి.

స్వీకారం

దేవుని బిడ్డలు (నాటకం)
రచన: శ్రీ కె. అంజయ్య
వెల: రూపాయి
ప్రతులకు: జనసాహితి - తెనాలి.

* *

మల్లెపూలు (కథల సంపుటి)
సంపాదకుడు: శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి
వెల: రు 0—9—0
ప్రతులకు: మాదిరెడ్డి జగన్నాథరావు
అండ్‌కో - కాకినాడ

* * *

అంతర్గోళాలు (ఖండకావ్యం)
రచయిత: శ్రీ దుర్గానంద్
వెల: రు 1—9—0
ప్రతులకు: కిక్స్ పబ్లిషర్స్, తెనాలి.

* * *

ఆహార్యం (మేకప్)
రచన: శ్రీ కుమార్
వెల: ఆరణాలు
ప్రచురణ: ఆంధ్ర థియేటర్స్ ఫెడరేషన్, రాజమండ్రి.
ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం,
విజయవాడ 2.

* * *

పోలోనియా పబ్లిషింగ్ హౌస్ – వారన్సా వారు ఇంగ్లీషులో ప్రచురించిన ఈ క్రింది గ్రంథాలు మా కార్యాలయానికి చేరాయి.

1. పోలిష్ డెకరేటివ్ ఆర్ట్
2. మ్యూరల్ ఆర్ట్ ఇన్ పోలెండ్
3. మ్యూజియమ్స్ అండ్ కలెక్షన్స్ ఇన్ పోలెండ్.

* *

సినిమా

ఇంటూరి వెంకటేశ్వరరావుగారి సంపాదకత్వాన వెలువడుతున్న సినిమా (వార పత్రిక) మా కార్యాలయానికి చ

చిన్నారిలోకం

వీరగాథం

భాయీబందగీ

శ్రీ టి. రామాంజనేయులు

చిన్నారిబాలలూ! మీ కొక తెలంగాణా యోధుని జీవితాన్ని పరిచయంచేస్తా. శ్రద్ధగా వింటారుగదూ?

"భాయీ బందగీ – నీ జీవితమే జీవితమూ..." అనే పాటను మీరు విని వుంటారు. "మా భూమి" అనే గొప్ప నాటకంలో మొట్ట మొదటి రంగంలో తొలిగా వుందా పాట. ఇప్పుడా నాటక ప్రదర్శనాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిందిలే! ఆ పాటలోవున్న బందగీ జీవితాన్నే మీకోసం రాస్తున్నా.

నల్లగొండజిల్లా జనగామ తాలూకాలో కామారెడ్డి గూడెమనే పల్లెటూరు మన బందగీది. అక్కడికి ఆరు మైళ్ల దూరంలో దిసునూరనే మరొక పల్లెవుంది. ఆ వూరు దేశముఖు పెద్ద భూస్వామి. అరవై గ్రామాలకు, ఆయన కిరీటంలేని చక్రవర్తి! కష్టజీవులైన, రైతు, కూలీలను జాలిలేకుండా దోపిడీ చేస్తుంటాడు. అనేకమంది రైతుల నోళ్ళుకొట్టి, వేల ఎకరాల భూమికి భామందయ్యాడా దిసునూరు దేశముఖు! ఆయన స్వందరూ, 'కలియుగ రావణాసురు' డంటారా అరవై గ్రామాల్లో!

అప్పటికా పల్లెల్లో ప్రజాసంఘాలు గానీ, ఉద్యమాలుగానీ ఆ వాసనే లేదు. ఇటీవల ఆంధ్రమహాసభే, ఆ దేశముఖుతో, ఢీకొని, ఆ ప్రాంతం నుండే పట్నానికితరిమింది దేశముఖుని! కాని, నే నిప్పుడు వ్రాసే బందగీ గాథ, నేటికి యిరవై సంవత్సరాల కింగా అవతలదే.

బందగీ అన్నదమ్ములు నల్గురు. పెద్దవాడు, అబ్బాసలీ. బందగీ రెండోవాడు, తమ్ముళ్ళు యిద్దరూ చిన్నవాళ్లు.

పెద్దవాడైన అబ్బాసలీ పరమ ధూర్తుడు. ఎప్పుడూ, దేశముఖ్ దొడ్డ గ్యాంగులో, తీరి బత్తెం లేని కోతరీ చేస్తూ, అమాయకుల్నుండరించి లెదర్చియి బతుకుతూ వుంటాడు బందగీ తమ్ముళ్ళు, బ్రతిమలాడి నీతులు చెప్పాడన్నకు. అతగాడెందుకు వింటాడు? వినకపోగా, పెద్దలు సంపాదించిన ఆస్తి విభాగాలు చేయాలన్నాడు. ఆస్తి పంచిస్తే, మూడో నాటికే తన అన్నమెంగి, చేతులు కడుక్కుంటాడని బందగీ బ్రతిమలాడి చూశాడు లాభం లేక పోయింది.

పెద్ద మనుషుల్ని రప్పించి, తమ తన్న ఖంరకై ఎకరాల భూమిలో, నలుగురన్న దమ్ములకు నాల్గు నాల్గు చొప్పున, తల్లి కొక రెండెకరాలూ, మిగిలిన రెండు ఎకరాలుగూడా, శ్రేష్ఠ భాగంగా, పెద్దవాడైన అబ్బాసలీకే పంచారు బందగీ!

బతే బందగీ తమ్ముళ్ళిద్దరూ, వృద్ధురాలైన తల్లిని, తనతోనే అట్టేపెట్టుకొని, అభూమిమీదనే పారకలాడి, యీ పెద్ద కుటుంబాన్నీడుస్తూ వున్నాడు.

కాని, బందగీ అనుకున్న దక్షరాలా జరిగింది. అన్న పేరుబడ్డ కొద్దికాలానికి ఆ కరాలు కొంజ్రా పోగొట్టాడు. పోగొట్టి వూరుకున్నాడా? బందగీ యింటిమీదకొచ్చి, ఆ వున్న ఆస్తిని తిరిగి తనకూ పంచాలన్నాడు! యిదెక్కడిన్యాయం? తనలాగే, మమ్ముల్ని భిక్షమ్ము చేయాలనా? పంచింది నిర్వాకమైందని, మళ్ళీ పంచేమా? అనుకొని, పంచేది లేదుపొమ్మన్నాడు బందగీ. గ్రామస్తులుగూడా అబ్బాసలీనే చీవాట్లు పెట్టారు.

దొరదగ్గరకు వెళ్ళాడు అబ్బాసలీ. అభియోగపత్రం మిచ్చాడు దేశముఖు. ఒకవాడు బందగీకి, విసుమారు రమ్మని కబురొచ్చింది. వణకిపొయ్యాయి బందగీ, అల్లీ, యిద్దరు తమ్ముళ్లు! ఇరుగు పొరుగు రైతులంతా, "ఎంతఅన్నేలం! గని, మనవల్లే మైతిరీ..." అని నిట్టూర్చారు బందగీ ధైర్యంగానే వెళ్లాడు దొరవద్దకి. యీతీరైనలో పండుతున్న దొరకు, నేలదాకావంగి సలాం పెట్టాడు బందగీ.

"ఏరా! ఒకరడుపున పుట్టినోళ్ళు, ఒకపారి పంచినారే అనుకో, ఆ బద్మాష్ పాడుచేసుకున్నాడే అనుకుందాం, పాపం, గుంపెడు సంపారంలో, ఘోషగావుండిగా బాడి కొంప! దెబ్బతిన్న మీ అన్నతోడు పడండిరా నీల్గాళ్ళా!" అంటున్నాడు తాపీగా తాంబూలంతింటూ దొర. మాటరాలేదు. బందగీకి దొరచెప్పింది వరకూ, ఏ ఒక్కడూ బందగీకి ప్రముఖ వ్యక్తిగా పైనాదగాచేసినాడు. తామే పెద్దలం, సమస్తుల మనకాళ్ళనే వాళ్ళినుండి, సామాన్యుల మాకా, అంతా అతన్నాకాళ్ళని కట్టేస్తున్నాడే! ఎవరూ యిదని చెప్పలేదా మాన్పరు కాని, ప్రతివానిలో మార్పు కనిపిస్తుంది.

పేదను, అంతా కాప్పుకోరణో "అంచే ఛే" అని మూడేళ్లు మెంగసిరిగా పోరాడి నెగ్గడంటే సామాన్యమా? నీదవారుగా వుండి, అంతరాదనా కుక్కల్ని పిలిచేమన్న తేళాడంటే, ఏ నీదవాడి మనస్సువుప్పొంగదు? నిజంగా బందగీ నాటినుండీ, ఒక హిందువని ముస్లిమని లేకుండా అందరికీ, ఆశాకిరణమయ్యాడు.

నాటినుండి, దొర ఏజంట్లంటే ప్రజలకుండే భయం మారింది. ఓడిపోయింది అబ్బాసలీగారు. దొర! తాలూకాకే వ్యాపించింది మాట!

దొరకు నిద్రపడతదా? కల్లుతాగిన తిమ్మన్నయ్యాడు. ఏ పూట్లోనోవున్న, బందగీ పెత్తండ్రి కొడుకు, ఫకుర్ద్దీనసే ఒక కాడీని పట్టుకొచ్చాడు. తన తండ్రి వాటా బందగీ ఆస్తిలో వుందంటూ, వాడితో ఆశ కోర్టులో దావా వేయించాడు. తొమ్మిదేండ్ల దాకా తిప్పాడు బందగీని జనగామ కోర్టుకు. తప్పేదేముంది? తలరాయి దేసుకున్న బందగీ ధైర్యంగానే తిరిగి, తానే నెగ్గాడా వ్యవహారంగూడా!

తాలూకా మొత్తంగా బందగీ పేరు తలవని మనిషంటూలేడు. పన్నెండేళ్ళు! ఎంత ధైర్యముంటే తిరగాలే? పైస కర్చుగాకుండా!

పోనీ, అబ్బాసలీ పూర్తిగాఆఖరికి అడక్కతినే గతి కొచ్చాడు. పాపం కాస్తపర్చగా వుళ్ళాడు ఫకుద్దీన్. వాడూ ఫకీరయ్యాడే తొమ్మిదేళ్లల్లో! యిక దొరగారు, పరాయివాళ్ల వ్యవహారాల్లో, పాతికో పక్కో జొక్కిసంలో వేసుకునేవాడు. యీ కార్యాయిలో రెండువేల రొళ్ళుం ఖర్చు తేలింది ఖజానాలో!

ధనమన్న మెట్లాగన్నా తగలకే, పరువెంత పల్చనైంది? తరతరాలుగా లేని మచ్చ, తన వూరాంలో వచ్చిందంటే, అందులో ఒక ఆదనావాడితో, తల తిరిగి పోవటంలా?

తాచుపాము పరబట్టాడు దొర. రోడ్డుకు, కామారెడ్డి గూడెంకు, రెండు ఫర్లాంగులే ఏడం. డొంకబాట బాట కిరుప్రక్కలా గుబురైన తాటి బొత్తలు, యీత పొదలు. ధైర్యంగా వస్తున్నాడు బందగీ. కాస్త నక్కళ్ళు తెచ్చుకుంటున్నాడు బందగీ.

అది సంధ్యాసమయం– చుచుకు వచ్చిన ఎండపొడ, చమటబట్టిన బందగీ ముఖంమీద పడుతుంటే, నడక బడలికతో నెమ్మదిగా రోడ్డుదిగి డొంక బాట బట్టాడు. యిరవై గజాలొచ్చాడో లేదో ఫైరుమంది నెత్తి! పడుగు పడేముందు మెరుపులాగా, తపుక్కుమంది బందగీ కడుపులో "అమ్మా!" అంటూనే వెనక్కుదిగిగాడు బందగీ! నడి కడుపులం మీద దూకిందొక గండ్రగొడ్డలి.. ప్రత్యక్షమైంది తల కెక్కని కేకతో విరుచుకుపడ్డాడు బందగీ.

హంతకు లప్పటికే తప్పుకున్నారా పొదల చాటుగా. ఎంత తన్నుకుంటున్నా దంకలో యిరికించుకున్న నక్కళ్లు మాత్రం, జీవమొల్లిన పదల్లేదు; బాటకడ్డంగా భయంకరంగా పడివున్నాడు బందగీ.

చెల్కలనుండి యింట్లకొచ్చేవారు చూడనేచూశారు. వెంటనే అప్పటికప్పుడే ప్రాకింది వూరంతా. కుమిలిపోని హృదయమేలేదు. బందగీ కుటుంబంతోపాటు, వల్లెంతా కదలింది బందగీ దగ్గరకు. ఒకహిందువనిలేదు ముస్లిమనిలేదు. ఓకరా విలపించారు ప్రజలు. ఆరాత్రంతా వూరే ఒక వల్లకాడు. బందగీ శవమున్న ఆ ప్రాంతమంతా జాగరణం!

ఆవిధంగాముగిసింది బందగీగాథ! శవమైతే సర్కారు పరమైంది. కాని, ప్రజలంతా బండ్లుగట్టి, రాయి,మన్నుంతోలి, బందగీ సమాధినిగట్టారు బలిగాబడ్డ స్థలంలో. మత వివక్షతలేదు హిందూముస్లింలందరూ, తమ కన్నీటి కాల్వలతో చేశారు ఆవీరబందగీకాం! అదే బందగీపుట్టు! ఆంధ్రమహాసభ ఆ ప్రాంతాల్లో బలంగా పుట్టడమన్నది లేపింది. బందగీలా ప్రతివ్యక్తీ తియాగవ్వాలనే సంఘంపిలుపనుకున్నారా ప్రాంతప్రజలు. బరిదగీలాగే ఢీకొన్నారు దొరమీద! దొరకు నవాబు సర్కారు అండగానిలిచింది. ముస్లిం ప్రజల్ని సంఘంనుండి చీల్చాలని తన పాతికబ్బా చేతబట్టింది. కాని అర్థం చేసుకున్నారు ముస్లిం ప్రజలు.

బందగీ ముస్లిం. చంపించినదొర హిందువు! నవాబు సర్కారైనా ఆనాడు హంతకుడైన దొరను రక్షించింది. ఈ సర్కారు ధనవంతుల సర్కారు. పీదవాడు ఏమతస్థుడైనా దిక్కులేని దానికేదిక్కు ప్రభుత్వంలో. ఈ రహస్యాన్నే మన బందగీ బలిదానం చాటిచెప్పింది! అందుకే బందగీ అమరజీవయ్యాడు. ఆ యోధునిపేరు పల్లెపల్లెనా పాటలుగా, బుర్రకథలుగా ప్రచారమైంది! తెలంగాణా పోరాటంలో, ముస్లింప్రజలు కొంత వరకూ నిల్వనట్లారు.

చిన్నారి బాలలూ!

ఇది కల్పితగాథ కాదు. 1945 లో నేను బందగీవున్నప్పుడు. అది మాచి బందగీయింటికి వెళ్ళా. ఆయన తల్లి పండుముసలి కొడుకు జీవితాన్నంతా చెప్పింది ఏడుస్తూ. తమ్ములు, భార్యా. గ్రామస్తులు, చాలా చాలా చెప్పారాయన జీవిత విశేషాలు. వేలాది సంఘం కవితనీ, బందగీ జీవితం బుర్రకథ రాస్తానని, నావంట వచ్చిన, ఆ గ్రామాల సంఘ నాయకులు చెప్పంగే నాకొక్కమాట్కా చెప్పలేదు. సర్కారు మనిషివేమో అనుకున్నారు మంచిది.

కథ రాయడమేతేడవు. అనేక బుర్రకథ దళాలు పాడుకున్నాయి. నేనూ పాడుకున్నా. రామారెడ్డి గూడెంలో నా దళం కథ. అబ్బ! ఏమి జనం? పుట్టపగిలినట్లుందా సాయంత్రం. కథ ముగించి స్టేజీమీద నుండి విప్పుకుంటూ కూర్చున్నా. వచ్చేసింది బందగీమాత. చిన్నగా ఎక్కించారా స్టేజీమీదికి. గజ్జలు విప్పుటమైపోయి. తలవంచుకే లేస్తున్నా. ఆమాంతం కౌగలించుకుందా వృద్ధమాత.

ఆమె ఆనందానికింతులేదు. "నా బందగీ బతికేవున్నాడు. నా బందగీ చావలేదు..." అంటే. యిక మాట పెగల్లేదా తల్లికి.

ఆటపాటలు

చిత్రకారుడు: కె. బి. ధరుమ

చిత్తూరు జిల్లా బాలసంఘాలు

చిత్తూరు జిల్లాలోని బాలసంఘాల అధ్యక్షు, కార్యదర్శులు, జిల్లా కార్యనిర్వాహక వర్గాల సంయుక్త సమావేశం జిల్లా బాలానంద సంఘ కార్యాలయంలో ఆగస్టు 26 తేదీ సాయంత్రం శ్రీ ఎ. దామోదరంగారి అధ్యక్షతన జరిగింది. జిల్లానుండి 40 మందికిపైగా ప్రతినిధులు వచ్చారు. కార్యదర్శి శ్రీ జి. మునిరత్నం నాయుడు గారు ప్రతినిధులకు స్వాగతం చెబుతూ సమావేశాన్ని ప్రారంభించారు. రాష్ట్ర బాలసంఘం తాలూకా సంఘాలు జిల్లాలోని కొన్ని సంక్షేమ కార్యక్రమాలు నడిపించి యీ దిశవు తీర్మానాలు యేకగ్రీవంగా చేశారు.

1. గుంటూరులో జరిగిన తృతీయ అఖిలాంధ్ర బాలసమితి సభలలో రాష్ట్ర సంఘం నిబంధనావళి యేర్పాటు చేయడానికి నియమింపబడిన స్థాయిసంఘం కార్యనిర్వాహక సభ్యుల కమిటీలను యింతదనుక సమావేశ పరచక వారితో సంప్రదించకనే మదరాసులో ప్రస్తుతమున్న కేంద్ర కార్యాలయాన్ని హైదరాబాదుకు మార్పుచేస్తూ, స్వతంత్రంగా నిబంధనావళిని యేర్పాటుచేస్తున్న కేంద్ర బాలానంద సంఘాధ్యక్షులవారి చర్యలకు ఈ సభవారు తీవ్ర నిరసన తెలియజేస్తున్నారు., జిల్లాసంఘాధ్యక్షుడు స్థాయిసంఘ సభ్యులైన శ్రీ ఎ. దామోదరంగారు స్థాయి సంఘం కార్యనిర్వాహక సభ్యుల కమిటీల సమావేశం త్వరలో యేర్పాటుచేసి రాష్ట్ర నిబంధనావళి కమిటీలను ఏర్పాటు చేయాలని యీ కార్యక్రమం గా కోరుతున్నారు.

2. గ్రామ డెవలప్‌మెంటు కమిటీలలో బాలసంఘాల కార్యకర్తలకు ప్రాతినిధ్యమిచ్చి వారి ఆధ్వర్యంలో జరిగే కొన్ని సంక్షేమ కార్యక్రమాలకు సమన్వయం యేర్పాటు చేయాలని యీ సభవారు ఆంధ్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.

3. బాలసంఘాల నిధిగానూ ప్రదర్శించుకొను యే సినిమాలపైనా వినోదపు పన్ను మినహాయించాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

4. నవంబరు 14 తేది నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో బాలల దినోత్సవం జరపాలని ఆనాడుజిల్లాలో 200 బాలసంఘాల, రెండువందలఉచిత పాలసరఫరా కేంద్రాలు జిల్లా సంఘం తరఫున ప్రారంభించాలని కార్యకర్తలు తీర్మానించారు.

5. తిరుత్తని బాలానంద సంఘ స్థాపకులలో ఒకరైన శ్రీ ఎ. కులశేఖరంగారి ఆకాలమరణానికి ఈసభవారు తమ సంతాపాన్ని తెలియజేశారు.

కార్యదర్శి వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

పల్లెటూరు

పల్లెటూరి రైతుఅన్న
పలుగు, పార పుచ్చుకుని
తెల్లవారకుండ మున్నె
పొలముకడకు చేరెను!
గల గలమని కాలువలో
కదలి నీరు పోవగ
కడు ఆనందముతో సతము
గండికొట్టి పొలము తడిపి
కూలీలను పిలిపించగ
వాలెను వొకదండు చేలో!
పోటా, పోటీల్ పరుగులతో
పరినాటుల పండెముతో
నాటువేయ రైతన్న
రాత్రి పగలు నీరుబెట్టి
పసిపాపల పైరుపెంచి
పండించగ ధనరాసులు
పుట్లకొలది పెరిగి పెరిగి
కొట్లునిండె కొదువలేకయె!
కార్తిక మాసమందు
కబురుపెట్టి కూలీలకు
కొలిచియిచ్చె గింజలెన్నో!
మలివంటలో తీర్చమన!
ఆనాటినుండి "పల్లెటూరు"
ఆకలిమంటలు లేక
రైతు కూలి సామరస్యం
రంజిల్లుచునుండె తమ్ముడూ!

—వె. ప్రసాద్

జాబిల్లితో పాప

రావె మాయింటికి
రావె జాబిల్లి,
ఆడుకొందాం మిచట
ఆటల్లు బాల
అలసిపోయేదాక
ఆడుకొందాము,
ఆడుకొని అమ్మకడ
కరుగుదామంతి.
అమ్మ కడు మంచిది
ఆదరిస్తుంది,
పెరుగు బువ్వాకలిపి
పెడుతుంది మనకు.
కడుపునిండా బువ్వ
గబగబా తిందాం;
కాసేపు పండుకొని
కళ్ళుమూద్దాము.
నిద్ర లేచుటతోనె
నీడ కలిసి
నింగికే నొస్తాను
నిక్కమ్ముగాను.
రాచాబత్తుని వీరరాఘవయ్య.

సినిమా

'మూడు బిడ్డలు'

శరత్ బాబు రచించిన, 'పరుగు రబ్బాయి' అను నవల ఆధారంగా అనుపమ వారు ఈ చిత్రాన్ని నిర్మించారు.

రేమయ్య, మధులు నవతి అన్నదమ్ములు. కాని ఆ భ్రాతృభావం ఏ మాత్రమూ చూపక, రేమయ్య, మధుల స్వంతి తిమ్మునిగానే భావించి, డాక్టర్ పరీక్షకనకు చదువు చెప్పిస్తాడు. తన భాగం ఆస్తినంతా ఖర్చుచేసి, తిమ్మని భాగం అలాగే ఉంచుతాడు. రేమయ్య భార్య సీత కూడా మరదిని స్వంత కుమారునిగా మా మనసే ఆదరిస్తుంది. అన్న, వదినల ప్రేమాభిమానాలకు తగినట్లే మధు కూడా, వారిని ఎంతో గౌరవ భావంతో చూస్తూ వారి కోరికపై, స్వగ్రామంలోనే ప్రాక్టీసు పెట్టి గ్రామస్తులకు వైద్యసహాయం చేస్తుంటాడు.

ఇట్టి అన్యోన్యభావంగల సమిష్టి కుటుంబంలోకి రాధ చిన్నకోడలుగా ప్రవేశిస్తుంది. రాధ అభిమానంతో పాటు అహంభావంకూడా కల ధనికుల ఆడబిడుచు. బావగారంటే ఎంతభక్తి, తన యింట్లో ప్రతివిషయంలోనూ తన మాటే చెల్లాలనే పట్టుదల కూడా అంతగా కల వ్యక్తి.

సీతమ్మ కుమారుడైన వేణును, రాధ స్వంతకుమారునివలె పెంచుతుంటుంది. వేణును పెంచే ఉత్సాహంలో రాధకు అంతకుముందున్న మూర్ఖవ్యామోహమంతా తొలగిపోతుంది. మరదలి ఆరోగ్యం ఈవిధంగా పైకి కుంగుటబడ్డందుకు అన్న, వదినలు సంతోషించి వేణు పెంపకం బాధ్యత పూర్తిగా రాధకే వదలుతారు.

కుటుంబంలో కలహాలు పెట్టి వేణును రాధనుండి దూరంచేసి, తన కొడుకైన నారాయణను రాధకు పెంపకంచేయించుకు, వేలువిడిచిన ఆడబడుచు పేరమ్మ ఎన్నో కుతంత్రాలు చేస్తుంది. ఈ కుతంత్రాల ఫలితంగా, తోడికోడళ్ళ మధ్య కలహాలు పెరుగుతాయి. సమష్టి కుటుంబం విడిపోతుంది. వేణు రాధకు దూరమౌతాడు. చిట్టచివరకు రాధ మరణశయ్యపై ఉండగా, తోడికోడళ్ళు పట్టాదలలు సడలి, ఆడబడుచు కుతంత్రం బైటపడి, కథ సుఖాంతమౌతుంది.

బెంగాలీకథను తెలుగు వాతావరణానికి మలచటంలో నిర్మాతల విజయం పొందారు అన్న వదినల సాన్నిహిత్య, సౌమ్యస్వభావం, తమ్ముని లో తాత్కాలికంగా కలిగిన అనుమానాలను, మరదలి మొండి పట్టుదలను, ఆడబడుచు కుతంత్రాలను, అధిగమించి, చిట్టచివరకు, కుటుంబక్షేమాన్ని ఎలా కాపాడ కలిగినారో చిత్రం నిరూపిస్తుంది. పిల్లలను అతిగారాబం చేయటంవల్ల కలిగే దుష్ఫలితాలనుకూడా చిత్రం తెలియజేస్తుంది.

కథలో మంచి పట్టుతుంది. చిత్రంలోని ప్రథమార్ధభాగంలోని ఘటనలు చకా చకా సాగుతూ ప్రేక్షకుణ్ణి తమతోకూడా తీసుకు వెళ్ళుతాయి. రెండవభాగంలో, తోడికోడళ్ళ కుటుంబ కలహాగాథ కొంత ఈడేరగా ఉన్నా వీళ్ళిద్దరి పుత్రులు, పిల్లల అల్లరి ఆ విసుకు కొంత తొలగిస్తాయి. చివరభాగంలో కథ తిరిగి ప్రేక్షకులను ఆకట్టుతుంది.

సావిత్రి, లక్ష్మీరాజ్యం, జమున, జగ్గయ్య, తిరుపతి వెంకటేశ్వరులు అందరూ సమర్థతతో తమ పాత్రలను నిర్వహించారు. ఇంటి గుట్టును కాపాడుతూ, సౌమ్య స్వభావంతోనే అన్ని అడ్డంకులను అధిగమించిన అన్నా వదినల పాత్రలను సావిత్రి, లక్ష్మీరాజ్యం గారలు ప్రశస్తంగా నటించారు.

చిత్రంలో కొన్ని లోపాలు లేకపోలేదు. 'నీ భద్ర నిన్నువదలి పోలేను. నీ ఇష్టం నిన్నువదలి పోలేను. నీ ఇష్టం నిన్నువదలి పోలేను' ఒక సందర్భంలో చెప్పుకు రాధతో సాగిలపడుతుంది. వెంటనే రాధ మూర్ఛ వచ్చివడిపోతుంది. మూర్ఛ తేరుకున్న తర్వాత ఈ అనుమానం అమెకు కలిగేదా ఉండదా? కాని కథలో ఆ విధంగా వదలివేయబడ్డది. 'నీవు చూస్తే మా అమ్మ వచ్చిపోతుంది' అని బాలుడైన వేణుతో పేరమ్మ చెప్పిన అర్థం పొందనే కథ వాలాలపు నడుస్తుంది. అదికొంత అసహజంగా ఉంది.

ఎల్లలు చెరిపి సామరస్యమూలంగా ఎలా వడిపోయేదీ తెలియజెప్పే ఘట్టంలో పీఠి నర్తకులచే పాడించిన మోటు శృంగారపు పాటలు చిత్రస్థాయికి తగినట్లుగా లేవు.

అయ్యంగార్యయ్య. ఏనుదాను డప్పుల వాయిద్యం, ఇతర జానపద నృత్యాలు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఈ చిత్రానికి కథను తాపీ, ఆరుద్ర, పాటలు ఆరుద్ర సమకూర్చారు. ఫోటోగ్రఫీ లక్ష్మణగోరే, సంగీతం పెండ్యాల, అట్ట సూరన్న, నృత్యం వేణుగోపాల స్వామి గారు సమకూర్చారు.

ప్రథమ ప్రయత్నంలో జయం పొందిన డైరెక్టర్ తిలక్ తెలుగు ప్రజా జీవితాన్ని ప్రతిబింబించే మరికొన్ని చిత్రాలను అర్పించగలరని ఆశించవచ్చు.

—మోహన్.

వార్తలు

బాలబేల్పు శత దినోత్సవాలు ఈ నెల 28 వ తేదీ నుండి ప్రారంభమౌతాయని తెలుస్తూంది.

బాలసన్యాసమ్మ కథ

ఈ చిత్రం ఈ నెల 29 వ తేదీన విడుదల కావచ్చునని తెలుస్తూంది.

పరాశక్తి

కేంద్ర సెన్సార్‌బోర్డు పరిశీలనలో చాలకాలం నిలుపుదల చేయబడిన ఈ చిత్రం అక్టోబర్ 6 వ తేదీన విడుదల అవుతుందని తెలుస్తూంది.

సతీసావిత్రి

దసరా పండుగకు ఈ చిత్రాన్ని విడుదల చేయాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

హిందీలో దొంగరాముడు

అన్నపూర్ణావారి 'దొంగరాముడు' చిత్రాన్ని హిందీలో తీయడానికి నిర్మాతలు సంకల్పించారు. ఎ.వి.యం. ప్రొడక్షన్స్‌వారుకూడా నిర్మాతలతో భాగం కలుస్తారట. హిందీ చిత్రంలో కూడా నాగేశ్వరరావు కథానాయకుని పాత్ర వహించుతారు.

సాంధి కొత్త చిత్రం

సాంధివారు కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. జనవరిలో విడుదల చేసే సంకల్పంతో చిత్రతీస్తున్నారు.

తోడుకోడళ్ళు

అన్నపూర్ణావారి "తోడికోడళ్లు" ఎనిమిది రీళ్ళవరకు పూర్తి అయిందని తెలుస్తూంది.

శశిరేఖా పరిణయం

1957 జనవరిలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహం చేస్తున్నారు.

ఆంధ్రలో హిందీచిత్రాలు

సెప్టెంబర్, అక్టోబరులలో చాలా హిందీచిత్రాలను ఆంధ్రలో విడుదల చేయడానికి డిస్ట్రిబ్యూటర్లు ప్రయత్నించుతున్నారు. న్యూఢిల్లీ, బసంత పంచమి, నౌరోజ్, సతీసావిత్రి, జాగ్ తేరా, పైసాహీపైసా, నయా ఆందాజ్ మొదలైనవి విడుదలయిన, విడుదలకానున్న హిందీ చిత్రాలలో కొన్ని.

పూర్తి డాక్యుమెంట్ చిత్రాలు

భారతప్రభుత్వం నిర్మించిన పూర్తి డాక్యుమెంటు చిత్రాలు నెహ్రూ రష్యాయాత్ర (2) నెహ్రూ చైనా యాత్ర(3) భారతదర్శక (బుల్గానిన్, క్రుశ్చేవ్‌ల భారత యాత్ర) వల్ల ప్రభుత్వానికి అల్లా 85 వేల 761 రూపాయలు ఆదాయంవచ్చింది.

బెంగాలు సినిమా థియేటరు పనివారల కోర్కెలు

బెంగాలులోని 350 సినిమాహాలులలో పని చేయుచున్న 7,500 మంది పనివారలు తమ కనీసపు జీతం కోసం పోరాడ పూనుకొన్నారు. పట్టణ ప్రదేశ పనివారలకు ముఖ్యపట్టణాలలో 25 నుండి 30 రూపాయలవరకు పల్లె ప్రాంతాలలో 15 నుండి 20రూపాయలవరకు జీతాలుఉంటాయి. ఈనాటి జీవిత పరిమాణాలనుబట్టి ఆ జీతం ఎంత తక్కువో వేరే వివరించనక్కరలేదు. థియేటర్లలో ఫ్యాక్టరీచట్టంఅమలుజరుపబడినాకూడా రోజుకు 14 గంటల వరకు పనిచేస్తున్నారట.

లాక్‌సభలో కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ఈ పనివారలసంఘం అధ్యక్షుడు. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన పత్రికా విలేఖరుల సభలో మాట్లాడుతూ హీరేన్‌ముఖర్జీ హాలు ప్రొప్రయిటర్లకు లాభాలు అధికంగా వున్నా పనివారలకు చాల తక్కువ జీతాలు ఇస్తున్నారని వారికి జీతాలుకాని, జేబాలుకాని పెంచాలని కోరారు. అలా చేయనిపక్షంలో వారి సంఘం చాల తీవ్రంగా పోరాటం సాగించాల్సి వస్తుందని వివరించారు.

సోవియట్‌కు ఫిలిమ్ ప్రతినిధులు

సోవియట్ యూనియన్‌కు పదిమంది సభ్యులతో కూడిన ఫిలిమ్ ప్రతినిధివర్గం త్వరలో వెళుతుంది. భారతప్రభుత్వసమాచారశాఖ ఈప్రతినిధుల పేర్లను త్వరలో ప్రచురిస్తుంది.

బొంబాయిలో జెక్ ఫిలింకంపెనీ

జెకోస్లొవేకియా ప్రభుత్వం ఒక ఫిలిం కంపెనీని ఇండియాలో స్థాపించటానికి నిశ్చయించారు. వారి దేశపు చలన చిత్రాలను డిస్ట్రిబ్యూట్ చేస్తారు. బొంబాయిలో ఒక ఆడియోలు ప్రదర్శనశాలను నిర్మించటానికి వీరు నిశ్చయించారట.

భారతీయచిత్రాలకు ఆఫ్రికను మార్కెట్

ఆఫ్రికాలోని కెన్యా, యుగుండా, టాంగనీకా, వెస్టిండీస్ మొదలగు ప్రాంతాలలో భారతీయ చిత్రాలకు మంచి ఆదరణవుంది. 1954 లో 5,20,000 రూపాయలు, 1955 లో 5,33,000 రూపాయలు ఈచిత్రాలకు ఆదాయం వచ్చింది.

భవానీ జంక్షన్‌కు అనుమతి నిరాకరణ

జాన్ మాస్టర్స్ వ్రాసిన "భవానీ జంక్షన్"ను ఆధారం చేసుకొని యం. జి. యం. వారు (అమెరికా) తీసిన చిత్రాన్ని సెన్సార్‌బోర్డు అనుమతి నిరాకరించింది. దానిపై భారత ప్రభుత్వానికి యం. జి. యం. సంస్థవారు అపీల్ చేశారు.

ఉచిత నేత్ర వైద్యం

ఈనెల 26, 27 తేదీలలో విజయవాడలో

విజయవాడ, సెప్టెంబరు 18 'వీహార్ ఫ్లయిందు రిలీఫ్ మిషన్' (ఆంధ్ర త్వ నివారణ సంస్థ వైద్యదళంవారు విజయవాడ పట్టణంలో ఈ నెల 26, 27 తేదీలలో ఉచిత నేత్ర చికిత్స చేయటానికి వస్తున్నారు, కొత్తపేటలోని హిందూ హైస్కూలులోను, శివాలయం వీధిలోని కన్యాకాపరమేశ్వరీ అన్నసత్రంలోను, గాంధీనగరంలోని హిందూహైస్కూలులోను ఉచిత నేత్ర పరీక్ష, చికిత్సా చేస్తారని విజయవాడ రోటరీ క్లబ్‌వారు తెలియజేస్తున్నారు.



విజయవాడలో రాజ్యం పిక్చర్స్‌వారి హరిశ్చంద్ర శతదినోత్సవం సందర్భంలో తీయబడిన చిత్రం ఈ సందర్భంలో నవయుగా ఫిలిమ్స్‌వారు మహాన్‌పా మహల్‌లో నీటివిందు చేశారు.

ఈనెల 21 విడుదల

త్రివిగుణ కేంద్రాలలో

మ్యాటినీతో ప్రారంభం

మారుతి విజయవాడ
శ్రీ లక్ష్మి గుంటూరు
అశోక్ రాజమండ్రి
సత్యనారాయణ తెనాలి

ఇది ఒకద్దాంతో ఒకద్దాంతో, ఒకద్దాంతో ఎత్తు. ఒకరాత్రి పెద్దపులితో, నరుడితో గొప్పవారని చెప్పునే కుటుంబంలో జరుగుతున్న మోసం, దాడి, నేరాలతో గ్రతిమటించిన పోరాటం చిత్రించిన నల్లుచూపిన చిత్రం.



ఆర్. కె. ఫిలింస్‌వారి

జాగ్ తే రహో

రాజకపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, స్మృతిబిశ్వాస్, సులోచనాచటర్జీ, మోతీలాల్ పహారిసన్యాల్.

సంగీతం: సలీల్ చౌధరి

డైరెక్షన్: శంభుమిత్రా, అమిత్‌మైత్రా

నవయుగ రిలీజ్

బజారుధరలు

విజయవాడ, సెప్టెంబరు 16

(ఉద్యోగస్తుల కు. 1 వరకు)

బంగారం ధరలు

కుతిమి పాట్లు	105	0 0
మూసా	102	8 0
నవరసు	68 8 0 జాన్సి	67 8 0
కెంపి 100 తులములు	173	0 0
1 తులము	1	12 6

ధాన్యం ధరలు

14 సెంబరు	26	8 0
కంకనన్నాలు	25	0 0
12 సెంబరు	24	0 0
అక్కుళ్ళు	24	0 0
కనుము	23	12 0
కొణాయిణి	24	12 0

బియ్యం ధరలు

24 సెంబరు	62	0 0
కంకనన్నాలు	59	0 0
12 సెంబరు	57	8 0
అక్కుళ్ళు	57	8 0
కనుము	55	0 0
కొణాయిణి	55	0 0

అవరాల ధరలు

మినుములు 240 పౌ॥	60	8 0
కందులు	38	4 0
పల్లి పెసలు (మాగాణి)	40	0 0
పచ్చ పెసలు 280	40	0 0
పచ్చ పెసలు (మెట్టది)	42	8 0
పెసరలు (జేకవాలీ)	40	0 0
పెసరలు (పంజాబు)	35	0 0
ఫనియాలు 90 పౌనులు	32	0 0
ఉలవలు	30	0 0
ఆముదాలు	40	0 0
పంచదార (ఉయ్యూరు)	91	13 6
బెల్లం మణుగు 4-8-0	5	0 0
మిర్చి ,, 16/-	21	0 0
రీహల్లి ,,	1	11 0
నల్లుల్లి ,,	8	8 0
చింతపండు (మణుగు) 4 12	6	4 0
నువ్వుల నూనె (మణుగు)	23	0 0
కొబ్బరినూనె డబ్బా	27	8 0
పేరు పెసరపప్పు 177పౌ॥ 58-12-0	60	0 0
,, నూనె మణుగు	16	8 0
,, కేజీ 160 పౌ॥	15	14 0
,, నడ్డిపిండి 160 పౌ॥	18	0 0
కొబ్బరికాయలు 1000	140/-145	0 0
పసుపు పుట్టి	140	0 0
నంచులు 100	105	0 0
,, ఫార్వర్డు	100	0 0

బియ్యం ఎగుమతి ధరలు

2 మణుగుల బస్తా సంచితో సహా

ఉప్పుడు బియ్యం

హల్లరు పాలిష్	35	0 0
కోస్ పాలిష్	36	4 0

పచ్చి బియ్యం

కనుము	35	8 0
అక్కుళ్ళు	39	0 0
కె. 12	39	0 0
ఢిల్లీ భోగాలు	40	0 0
కృష్ణకాటుకలు	41	0 0
సన్న కృష్ణ కాటుకలు	42	0 0
నెం. 24	42	8 0
బంగారు తీగెలు	42	4 0

అపరాలు

కందిపప్పు	45/-; 52	0 0
శెనగపప్పు బస్తా	89	8 0
గోధుమలు పంజాబ్	42	0 0
ఆస్ట్రేలియా	42	0 0
జవలు	కే. 1 కి 0	8 6
మైదా బస్తా	54/-55	0 0
కుంకుళ్ళు	50/-51	0 0

రేడియో

సెప్టెంబరు 17 సోమవారము

విజయవాడ

ఉదయం: 7-15 గానసుధ; 7-30 సుప్రభాతములు; 12-30 గాత్రసంగీతం; 1-0 గానసుధ; 1-30 గీతిమంజరి; 2-0 గిరిజాకళ్యాణం; 5-30 మేడూరి వరదాచార్యులు: వీణ; 6-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-15 తరంగాలు గోస్వామి; 7-30 నల్లపల్లి కృష్ణమూర్తి: కృతులు; 7-45 పోటీ ఆటల సమీక్ష: ఎమ్. బాలచంద్రరావు మరియు; 8-0 గానకవిసమ్మేళనం: ముఖారి; 8-30 మేడూరి వరదాచార్యులు: వీణ; 9-30 నల్లపల్లి కృష్ణమూర్తి: కృతులు; 10-0 సమాప్తి

మద్రాసు బి.

ఉదయం: 7-15 ఎమ్. ఎస్. వసంతకుమారి; 7-30 నాదస్వరం; 12-0 భక్తిగీతములు; 12-30 లఘుసంగీతం; 1-0 గీతిమాలిక; 1-40 సమాజ; 2-10 వయోలిన్: వి. వి. సుబ్రహ్మణ్యం; 6-15 గ్రామస్థులకు; 7-15 తరంగాలు - గోస్వామి గానం; 8-0 విపులా కృష్ణమూర్తి: కృతులు; 8-30 సుప్రభాతం: రాజగోపాలశర్మ; 9-15 అతని చెల్లెలు (నాటిక); 10-30 సమాప్తి

హైద్రాబాద్

ఉదయం: 7-15 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి; 8-30 వి. వి. పాటకర; 12-30 సంగీత్; 1-0 దుర్గ 1-10 గానమాధవి; 3-45 పాతకాలపు 5-30 జవాహిర్ షెరీఫ్: ఖయాల్; 6-0 గీతావళి: ఎమ్ శ్రీనివాసరావు; 6-15 బాలూవాఖాన్: సారంగి; 6-30 తెలంగాణాలోని పుణ్యక్షేత్రాలు: యాదగిరి (ప్రసంగము); 7-15 గీతావళి: ఎమ్ శ్రీనివాసరావు; 7-30 తులసీదాస్ రామాయణము (ప్రసంగము) వి. రామమూర్తి 'రేణు' 7-45 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి; 8-15 బ్రహ్మానంద్ ఎస్సెనాగ్; 8-30 బాలూవాఖాన్: సారంగి; 8-45 పరుగుగాన ఖమిట్ కర: ఖయాల్; 9-30 వి. వి. పాటకర: ఖయాల్ జోగ్; 10-30 సమాప్తి.

పరకట్న నిషేధం బిల్లు: సెలెక్టు కమిటీ విచారణ

విజయవాడలో వివిధ మహిళా సంఘాల తరఫున వివేదికలు

విజయవాడ, సెప్టెంబరు 14

పరకట్నాలని షేధం బిల్లు పై ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం పంపిన్నట్టుగా వచ్చిన సెలెక్ట్ కమిటీకి క్రిస్టియన్ మహిళా సంఘం, విజయవాడ, గిన్నెపరం తాలూకాల మహిళా సంఘాలు, విజయవాడ పట్టణ మహిళా సంఘం నివేదికలు సమర్పించాయి. ఆంధ్ర శాసనసభ ఆశయ సమావేశంలోనే బిల్లును ఆమోదించాలని వీరు కోరారు. స్త్రీల హక్కుల సంఘం తదితర సంస్థల వారుకూడా బిల్లును సత్వరం చట్టం చేయాలని కోరారు.

ఈ సెలెక్టుకమిటీకి కన్వీనరుగా ఉన్న ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, సభ్యులైన వెల్లంకి విశ్వేశ్వరరావు, శ్రీ దుర్వాసుల వెంకటసుబ్బారావు, బిల్లు ప్రతిపాదకులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, శ్రీమతి అమ్మన్నరాజా, శ్రీలక్ష్మీకాంతమ్మ, శ్రీ గాదిరాజు బసవన్నగారు, శ్రీ రంగనాథ మొదలియార్, శ్రీ జియ్యరుదాసు, శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు, శ్రీ పప్పూరి రామాచారి, శాసనసభ అసిస్టెంటు కార్యదర్శి, న్యాయ వ్యవహారాల డిప్యూటీ కార్యదర్శిగార్లు హాజరయ్యారు.

స్థానిక మ్యూజియం హాలులో నేటి ఉదయం 11 గంటలనుండి సాక్ష్యాలు సేకరించారు.

శ్రీమతులు నాగళ్ళ రాజేశ్వరమ్మ, కేసులపల్లి పుణ్యవతి, నోస్య భట్ల సుబ్బమ్మ మున్నగువారు సుమారు నలభైమంది కమిటీ సభ్యులకు ఒక మెమొరాండం యిచ్చారు. మెమొరాండంలో మహిళాసంఘ ప్రతినిధులు ఈ విధంగా తెలియజేశారు:

"ఆంధ్రదేశంలో కట్నాల పద్ధతి రోజురోజుకూ విపరీతంగా తయారవుతోంది. ఈ కట్నాలకొరకు వివాహంలో యీడుజోడు, గుణగణాలు పరస్పర ప్రేమలకు బదులుగా ఆర్థిక విషయాలే ప్రధానపాత్ర వహిస్తున్నాయి. ఈ కట్నాలు ఇచ్చుకోలేక యుక్తవయస్సు వచ్చిన ఆడపిల్లలు పెండ్లిండ్లు కాకుండా వుండిపోతున్నారు. తల్లిదండ్రులు మనోవ్యథతో కృంగిపోతున్నారు.

ఆడపిల్లలను చదివించడం కూడా ఒక పెద్ద సమస్యగా తయారైంది. స్త్రీలకు చదువు కోడానికి తగినన్ని సౌకర్యాలు లేకపోగా చదివించితే ఆ అంతస్తులో వరుణ్ణి తేవడానికి వేలకు వేలు కట్నాలు యిచ్చుకోవలసిన స్థితి ఏర్పడి ఆడపిల్లలను చదివించకూడదనే స్థితికి వస్తున్నారు. ప్రాథమిక విద్యతోనే చదువు మానివేస్తున్నారు. చదువుకు ఖర్చుపెట్టే మొత్తం కట్నం ఇస్తే తమబిడ్డల భుక్తికి లోటులేని భర్తలు కలవని సంతుష్టి చెందుతున్నారు. శీఘ్ర పురోభివృద్ధికి ముందుకు సాగాలనుకుంటున్న దేశంలో ఇంతకంటే అనర్థదాయకమైన పరిస్థితి వేరేమీ ఉండదు. ఆంధ్రాలో సగభాగంగా ఉన్న స్త్రీలు ముందుకు రాకుండా మనదేశం పురోభివృద్ధి నందలేదు.

పై విషయాన్ని పరిశీలిస్తే మన సామాజిక పరిస్థితిని బాగుచేయడానికి వరకట్నాలను నిషేధించడం అత్యవసరం. రిపబ్లిక్ ఆవతరణ తరువాత ప్రత్యేక వివాహాల చట్టం, హిందూ వివాహాల చట్టం, హిందూ వారసత్వ చట్టం మొదలైనవి చేయబడినవి. బహుభార్యాత్వం నిషేధించబడింది. స్త్రీలకు విడాకులహక్కు ఏర్పడింది. పసితనంగా అన్యోన్యపాత్రకు లభించిన కట్నాల నిషేధపుబిల్లు చట్టమైతే స్త్రీజాతి సమున్నతికు మరొక ముఖ్య సాధనంగా తోడ్పడుతుంది.

శ్రీ కాళేశ్వరరావుగారు ప్రతిపాదించిన ఈ వరకట్న నిషేధబిల్లు సంవత్సరకాలంనుండి శాసనసభముందున్నది. ఇంతకాలం దీనిని చట్టం చేయకపోవడం విచారకరం. అందుచేత రానున్న శాసనసభా సమావేశంలో ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాము.

నేడు స్త్రీలకు తండ్రి ఆస్తిపంచుకోవడానికి లేదు. అందుచేత తండ్రి ఆస్తినుండి ఆడపిల్లకు స్త్రీధనంగా యిచ్చే పద్ధతి అమలులో ఉంది. ఇప్పటివరకు పొందుతున్న ఈ అరకొరగా కాన్ని ఈ బిల్లు తొలగిస్తారు.

వరకట్నాలు ప్రోత్సహించినవారికి ఆరు నెలలు శిక్ష అని బిల్లులో వుంది. దానిని సంవత్సరంగా మార్పుచేయాలి.

నేరము జరిగిన తరువాత రెండు సంవత్సరాలలోగా రిపోర్టుచేయడానికి వ్యవధి యివ్వాలి."

కృష్ణాతూర్పు డెల్టాలో నీటి ఎద్దడి

విజయవాడ, సెప్టెంబరు 13

కృష్ణా తూర్పు డెల్టాలో ఈస్టు బ్యాంకు కాలువ, నందిగామ కాలువ, వైపేరు కాలువల క్రింద వున్న అయకట్టులోని నేల ఎకరాలూని పక్షానికు గత ఇరవై రోజులనుండి వర్షాలు లేనందువల్ల కాలువలలో తగినంత నీటి సప్లయి లేనందువల్ల భూములు బీళులుకొట్టి పైరు మాడిపోతున్నది.

వరదముంపు పోయిన తర్వాత రైతులు విశేషంగా రసాయనిక ఎరువులు వేశారు. అందువల్ల పైరు పుష్కలంగా నీరు సరఫరా కావలసి వుంది. కాలువల్లో అవసరమైన దానికన్నా తక్కువనీరు ప్రవహించడం వల్ల ఎకరాలకొద్దీ క్రింద వున్న ఆవులూరు, పోడవరం, తాడిదేవు, నేలపాడు వగైరా గ్రామాల రైతులకు నీరు ఏ మాత్రం అందకపోవడం వల్ల పైరు పూర్తిగా ఎండిపోతున్నందున రైతాంగం ఆందోళన చెందుతున్నారు.

విజయవాడ తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కళ్ళం సూరారెడ్డి పత్రికలకు పి.డబ్ల్యు.డి. అధికారులను కలుసుకొని నీటిఎద్దడివలనవైరుకు కలుగుతున్న ప్రమాదాన్ని వివరించి నీరు వెంటనే సరఫరా అవడానికి తగిన యేర్పాట్లు చేయాలనీ, అవసరమైతే పంతుల వారేరు నీరు సప్లయి చేయాలనీ కోరారు. అందుకు అధికారులు సమ్మతించారు.

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ పేట రామారావు, శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు అడిషనల్ చీఫ్ ఇంజనీయరుగారిని కలుసుకొని నీటి ఎద్దడి తగ్గించాలని కోరారు.

పంచాయితీ ఎన్నికలు

మరికొన్ని గ్రామాల ఫలితాలు

రేపల్లె, సెప్టెంబరు 11

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాలోని వివిధ పంచాయితీబోర్డులకు ఈ క్రిందివారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

కొండపాలెం పంచాయితీబోర్డుకు శ్రీ మేకా బలరామయ్యగారు, పొట్లగుంట పంచాయితీకి మాజీప్రెసిడెంటు శ్రీ పీతా రామయ్యగారు, లంకవానిబ్బ పంచాయితీ బోర్డుకు శ్రీ బొమ్మిడి సముద్రాలుగారు, సింగుపాలెం పంచాయితీబోర్డుకు శ్రీ సజ్జా రామలింగయ్యగారు, పెద్దగొట్ట పంచాయితీబోర్డుకు శ్రీ కామరాజుగడ్డ శివానందంగారు, పైకేనివారిపాలెం పంచాయితీబోర్డుకు శ్రీపుయ్యూరు ఆదయ్యగారు, చాట్రగడ్డ పంచాయితీ బోర్డుకు శ్రీ దాసె బ్రహ్మయ్యగారు, ఆరవపల్లి పంచాయితీబోర్డుకు శ్రీ కస్తూరి కాశీగారు, పల్లూరుపాలెం పంచాయితీబోర్డుకు శ్రీ పర్వతనేని వెంకట్రామయ్యగారు, ఉప్పూడి గ్రామ పంచాయితీబోర్డుకు శ్రీ గుజ్జా మాడి సామేలుగారు, అడవులదీవి పంచాయితీబోర్డుకు మాజీ ప్రెసిడెంటు శ్రీ యల్లాప్రగడ వెంకటరామణారావుగారు, చేతిపూడి పంచాయితీబోర్డుకు శ్రీ పర్వుచు కుమారస్వామిగారు, పజ్జూరివారిపాలెం పంచాయితీబోర్డుకు శ్రీ సూర్యదేవర సత్యనారాయణగారు, కారుమూరుపంచాయితీబోర్డుకు శ్రీ అయినంపూడి వీరయ్యగారు, పెద్దలంకి పంచాయితీబోర్డుకు శ్రీ తేలప్రోలు నారాయణగారు, పెదలంకి పంచాయితీ బోర్డుకు మాజీ ప్రెసిడెంటు శ్రీ రామచంద్రయ్యగారు, ప్రస్తుం పంచాయితీ బోర్డుకు శ్రీ పుప్పాల సూర్యనారాయణగారు, పెదపల్లి పంచాయితీ బోర్డుకు శ్రీ ఈపూరు అంబయ్యగారు, పట్లపూడి పంచాయితీ బోర్డుకు మాజీ ప్రెసిడెంటు శ్రీ అబ్దుల్ రహమాన్ గారు అధ్యక్షులుగా యన్నికైనారు.

పిగట్లంక పంచాయితీకి మాజీ ప్రెసిడెంటు శ్రీ మాస్తరెడ్డి శ్రీరాములుగారు అధ్యక్షులుగాను, శ్రీమతి చెన్నుపల్లి సుబ్బమ్మ మహిళాసభ్యులుగాను ఎన్నికయ్యారు.

తెనాలి తాలూకా పేమూరుపంచాయితీకి మహిళాసభ్యురాలుగా శ్రీమతి పజ్జ పరలక్ష్మమ్మగారు ఎన్నికయ్యారు.

రాయచోటి తాలూకా

కడపజిల్లా రాయచోటి తాలూకా జెన్నెపాడు పంచాయితీ బోర్డుకు శ్రీమతి పాపు కారణాంగారు, గుల్లకుట్టపల్లి పంచాయితీకి శ్రీ ఎ. వెంకటరామిరెడ్డిగారు, సుద్దామళ్ల పంచాయితీకి శ్రీ జి. రామసుబ్బారెడ్డిగారు, నీలకంఠరావుపేట బోర్డుకు జనాబ్ సయ్యద్ బడేసాహెబుగారు, శెట్టిపల్లి పంచాయితీ బోర్డుకు శ్రీ జి. ఎస్. కొండారెడ్డిగారు శిబ్యాల పంచాయితీబోర్డు శ్రీ కె. రంగారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

దరిశి

దరిశి పంచాయితీబోర్డుకు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కనకం వెంకయ్యగారు అధ్యక్షులుగా ఎన్నికయారు. శ్రీమతి దరిశి సుబ్బమ్మగారు మహిళా సభ్యురాలుగా ఎన్నికయారు.

సంబవరం

కర్నూలుజిల్లా శిరువెళ్ల తాలూకా సంబవరం పంచాయితీ బోర్డుకు శ్రీయుతులు పోళం పుల్లారెడ్డి, జాపల్లి వెంకటరామణారెడ్డి, ఎర్రవడికట్టన్న, చింతమానుపెద్దసాహెబ్, పబ్బతి స్వామిదాసు, పబ్బతి ఓబన్నగార్లు ఎన్నికయ్యారు. మహిళా సభ్యురాలుగా శ్రీమతి కాజెల లింగమ్మగారు ఎన్నికయారు.

oooooo

గరివిడి ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీ కార్మికులు

శ్రీకాకుళం, సెప్టెంబరు 12

శ్రీకాకుళం జిల్లా గరివిడి ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీ నిర్మాణంలో 400మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇకపైన కార్మికులందరూ కంట్రాక్టర్ల ద్వారానే పనిలోకిరావాలని యీ నెల 10వ తేదీన యజమానులు తెలియజేశారు. కాని కార్మికులు అందుకు ఇష్టపడక, 11వ తేదీన యథాప్రకారం పనిలోకి వెళ్ళారు. యజమానులు నేట్లు మూయించి, కంట్రాక్టు కూలీలను మాత్రమే పనులలోకి రానిస్తున్నారు. అంతట కార్మికుల సమావేశమై తమ ప్రతినిధి యం. అబ్బాయి నాయుడుగారిని యజమానుల వద్దకు రాయబారం పంపారు.

శ్రీ అబ్బాయినాయుడుగారు యజమానులను కలుసుకొని కంట్రాక్టర్లనుండి కార్మికులకు తగురక్షణలు కల్పించాలని కోరారు. అందుకు యజమానులు సమ్మతించారు. కాని, కంట్రాక్టర్లు మాత్రం తమ కనుకూలాలను గొనసాగిస్తూనే వున్నారు. కంట్రాక్టుకూలీలను వారి కార్మికులు కొడుతున్నారనీ, పనులలోకి పోకుండా అడ్డుతగులుతున్నారనీ తప్పుడు రిపోర్టులిచ్చారు. వీటిని ఆధారం చేసుకొని తమకు అన్యాయం తలపెట్టకుండనీ, తగురక్షణలు కల్పించాలనీ, పాతకార్మికులు జిల్లా లేబర్ ఆఫీసరుకు తంతిపంపారు.

చౌకడిపోల కొరకు తీవ్ర ప్రజాందోళన

పేదలు పస్తులకు గురికాకుండా తోడ్పడాలని అభ్యర్థనలు

అనంతపురం, సెప్టెంబరు 13

అనంతపురం పట్టణ ప్రజాసోషిష్టు, కమ్యూనిస్టుపార్టీల యజమాన్యాన యీ నెల 10 వ తేదీన పాతపూరు పార్కుకట్ట గంభీరంగా సభ జరిగింది. సభకు శ్రీ గోపాలకృష్ణగారు అధ్యక్షత వహించారు. జానికి వ్యాయామవాదులు శ్రీ వై. శేషగిరి (ప్రజాసోషిష్టు) గారు సభలో ఉపన్యసిస్తూ ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగినందున పేదలు పడుతున్న అవస్థలను వివరించారు. చౌకడిపోలు పెట్టి సరసమైన ధరలకు ఆహారధాన్యాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ తిరిమెల నాగిరెడ్డిగారు ప్రసంగిస్తూ చౌకడిపోల కొరకు అన్నిపార్టీలవారు ఐక్యమై ఆందోళన సాగించవలసిన ఆవశ్యకతను వివరించారు. ఈ ధరల పెరుగుదలవల్ల బాగుపడేది పెద్ద వ్యాపారస్తులు, ధాన్యం నిల్వదారులేగాని రైతులు మాత్రం కాదని శ్రీ నాగిరెడ్డిగారు అన్నారు.

శ్రీ యస్. రామచంద్రరావుగారు మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న ఆహారధాన్యాల ధరలను కంట్రోళ్ళు కాలాన్ని బట్టికి తెస్తున్నవన్నారు. ప్రభుత్వం వెంటనే చౌకడిపోలు పెట్టి ఆహారధాన్యాల ధరలను అదుపులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు.

కమలాపురం తాలూకాలో

కడపజిల్లా కమలాపురం తాలూకా కమ్యూనిస్టు సర్వసభ్య సమావేశం యీనెల 8, 9 10 తేదీలలో పాయసంపల్లి గ్రామంలో జరిగింది. శ్రీ యస్ కొండారెడ్డిగారధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ యస్ శివరామరెడ్డిగారు పాలఘాట్ పార్టీ కాంగ్రెస్ రాజకీయ తీర్మానాన్ని వివరించారు.

అనంతరం తాలూకా అంతటా చౌకడిపోలు యేర్పాటు చేయాలనీ, ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో రాజకీయ ఖైదీలందరినీ విడుదలచేయాలనీ, భూకమతాలకు గరిష్ట పరిమితి నిర్ణయించాలనీ, అదనపు పన్నుల విధానం మార్చుకోవాలని కొన్ని తీర్మానాలు ఆమోదించారు. ఇటీవల జరిగిన పసిరెడ్డిపల్లె, గడ్డంవారిపల్లె కేంద్రాల కమ్యూనిస్టు సర్వసభ్య సమావేశాలు కూడా పై విధంగా తీర్మానాలు చేసాయి.

ఉదయగిరిలో

నెల్లూరుజిల్లా ఉదయగిరి పట్టణ ప్రజల తరఫున శ్రీ యస్. భాగవుల్లు (కమ్యూనిస్టు) మున్నగువారు ఇటీవల ఉదయగిరి నుంచి నడుస్తున్న కాలిడిప్యూటీ కలెక్టరును తమ సమస్యని పట్టణంలో చౌకడిపోలు యేర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. డిప్యూటీ కలెక్టరు రాయబారులకు సమాధానం చెప్పుతూ యీ విషయం ప్రభుత్వానికి, పైఅధికారులకు తెలియజేసి త్వరలో తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. తాలూకాలో

సంగీత కచేరి

విజయవాడ, సెప్టెంబరు 15

శ్రీ కనకదుర్గా కళాసమితి ఆధ్వర్యాన, విజయవాడ శ్రీ రామకృష్ణా మిషన్ హాలులో 16-9-56 నాడు సాయంకాలము 7 గంటలకు మైసూరు టి. నారాయణయ్యగారి శిష్యురాలైన కుమారి కె. యస్. అనూరాధ, వారి బృందంచే సంగీత కచేరి జరుగును.

మద్రాసునుండి వెళ్ళక బదలాయించుకున్న మలబార్, కాసర్గోడ్ తాలూకాలను మాతృ రాష్ట్రంలో కన్నూర్, కోజికోడ్, పాల్ఘాట్ అనే జిల్లాలో మూడు జిల్లాలుగా చేస్తారు.

కాస్మోస్
హిందూ కాలేజి తెనాలి
ఉత్తమోత్తమం గ్రంథమాలు
పరీక్షలకు మోక్షమిచ్చే పరమౌషధాలు
వివరాలకు రేపుమాపుగా వేచియుండండి
వాడుకలో మీ కాస్మోస్ రావు

పశ్చవాతములకు
జామ్మా జతేంద్ర
పెరాలసిస్ స్పెషలిస్టు
నెల్లూరు
బస్సు రోడ్డు తెనాలి ★ కిటార్టజి రోడ్డు మదనపల్లి

సెప్టెంబరు 18 న విడుదల: "పూలబుట్టలో శవం"

[పిక్చర్ పబ్లిసిటీ]

రచన: మాగావుపాపన్

వెల: 0-8-0 అణాలు

పిల్లలు 25% మినహాయించుకొని మందుగా డైరెక్టుగా వంపాలి.

V. P. P. వర్తించదు

ప్రకాశకులు:

మాగావుల్ల శేషన్న, డి. వి. నెం-4.

బెంగుళూరు-4.

సభలు సమావేశాలు

పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరు, పోలవరం తాలూకాల కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతి పరుల సర్వసభ్య సమావేశం ఈ నెల 18 వ తేదీన చిన్నాయగూడెంలో మధ్యాహ్నం 1 గంటనుండి జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావుగారు పార్టీ పాలసీ కార్యక్రమాన్ని వివరిస్తారు.

Published on the 1st of every Month:

NEW AGE

Political Monthly of the Communist Party of India

Editor: AJOY GHOSH

September Issue contains:

Ajoy Ghosh:	The General Elections and the Communist Party of India.
V. M. Bhave:	Struggle of the Maharashtra People.
P. C. Joshi:	Suez and Colonial Collapse.
Arnold Borman:	Method in Political Economy.
K. P. Subramanya Menon:	Aspects of Agriculture in the Second Plan.

Annual: Rupees Six
Half-yearly: Rupees Three
Single Copy: Annas Eight

Manager, **NEW AGE** (Monthly)
6/4 Asaf Ali Road : : NEW DELHI

ఆంధ్రప్రదేశ్ అంతటా
ఈ నెల విడుదల
వినోద్ ఫిలింస్ వారి
గౌరీ పూజ
(హిందీ)

నిరూపరాయ్, అభిభట్టాచార్య, బిపిన్‌గుప్త, లలితాపవార్

★ ఆమె మాంగల్యమును అంటి యున్నదేమను ప్రశ్నయందు పతాక్తి కొట్టవేసెను.
★ ఆమె భర్తను, పిల్లవాడ్రాత్రిపాలు మరి కలిసిపోవడం చూసి కుమిలిపోయేలా చేసింది.

ఆమె 'మంగళగౌరి' ని పూజించి, శవరాసమును దీవనగా మార్చగలిగిన కథ

—చిత్రారిలీజ్

ఎన్నికలతేదీలనిషయమై అనిశ్చిత పరిస్థితి

ప్రభుత్వ ధోరణికి శ్రీ గోపాలన్ ఆక్షేపణ

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

పార్టీ ఫిరాయింపులతో జరుగుతోయే జనరల్ ఎన్నికలకు తేదీలను నిర్ణయించే మాసంలో ప్రకటించుతామని ప్రభుత్వం అనడంలో ఏమాత్రం న్యాయం కనబడటంలేదని నిన్న యిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ భారత కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటరీ బోర్డు అధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్ విమర్శించారు.

ఆయన నిలా అన్నారు:

ఫిరాయింపుల మాసంలో ఎన్నికలు జరపడానికి తమ యంత్రాంగాన్నంతటినీ సంసిద్ధంచేశామని ఎన్నికల కమిషన్ ఇప్పటికిప్పుడే రెండుసార్లు ప్రకటించింది. అలాంటి పరిస్థితిలో ఎన్నికలను ఫలానాప్రకారం జరుపుతామని ప్రభుత్వం ఇప్పుడే ఎందుకు ప్రకటించడంలేదో నాకు అర్థంకావడంలేదు. ఎన్నికలపై ప్రభుత్వప్రకటన వచ్చినట్లయితే పార్టీ ప్రతిపక్షాలు ఎన్నికలకు సంసిద్ధం కావడానికి సుమారు మూడు నాలుగు వ్యవధిమాత్రమే వుంటుంది. ఈ వ్యవధి పాలకవర్గపార్టీకి సరిపోతుంటేమోగాని ప్రతిపక్షాలకు ఏమాత్రం సరిపోదు.

కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటరీబోర్డు ఈ నెలలో సమావేశమై ఎన్నికల విషయమై ప్రభుత్వంపైనొత్తిడితేకుండ కూడదానికి యత్నిస్తుందన్నారు.

బ్రిటిష్ పార్లమెంటులో సూయెజ్ సమస్యపై బ్రిటిష్ప్రధాని ఈడెన్ చేసిన ప్రకటనపై శ్రీ గోపాలన్ వ్యాఖ్యానిస్తూ యిలా అన్నారు:

ఈప్రకటన ఫలితంగా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడింది. బలప్రయోగానికి సంబంధించిన ఎలాంటి ఛర్యలనూ సహించబోమని ఖచ్చితంగా భారతప్రభుత్వంపట్టుకున్నట్లయితే తెలియకుండా జరగవలసిన సమయం మాకున్నదైంది. ఈజిప్టు సర్వంసహాధికారానికీ, ప్రపంచ శాంతికీ ఎలాంటి భంగం కాకుండాచూడగలిగినదీయనాడు. శాంతి కోసం, సంప్రతింపులద్వారా సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం తీవ్రంగేకాంగా కృషి చేస్తున్నది. అయితే మన ప్రభుత్వం ఇప్పుడు మరొక ముందడుగు వేయవలసి వుంది.

ఉత్తరప్రదేశ్‌లో అల్లర్లు

ముస్లిముల మనస్సును నొప్పించే ఒక పుస్తకాన్ని ముస్లిం సంబంధించిన విద్యాశాఖవారు ప్రచురించిన ఫలితంగా ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన అల్లర్లనుగురించి శ్రీ గోపాలన్ తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ఇలా అన్నారు.

కొంతమంది ఈ గ్రంథ ప్రచురణను అవకాశంగాతీసుకొని తమస్వార్థ ప్రయోజనాలను సాధించుకోడానికి యత్నిస్తున్నారు. అందువలన ఈ విషయంలో కొంత జాగ్రత్త తీసుకోవడం అవసరం. ప్రభుత్వం యిప్పటికే ఈ గ్రంథాన్ని నిషేధించింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంకూడా ఆ గ్రంథాన్ని నిషేధించాలని చూస్తున్నది. దేశంలోని వివిధ ప్రాంతాలనుండి ముఖ్యంగా మలబార్‌నుండి ఈ గ్రంథాన్ని గురించి నాకు అనేక టెలిగ్రామ్‌లు వచ్చాయి. అందువలన పాఠకులకు అవకాశం యివ్వకుండా కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఈగ్రంథాన్ని నిషేధించడం అవసరం. ఈ సందర్భంలో నా సూచనను తెలుపుతూ ప్రధానమంత్రికి ఒకలేఖ వ్రాశాను.

గుజరాత్‌లోని ఇటీవల పరిస్థితి

"మహా విపత్తు సంభవిస్తోంది"

లంక ప్రధాని హెచ్చరిక

కొలంబో, సెప్టెంబరు 14

సూయెజ్ కాలువ సమస్యపై ఏర్పడిన విపత్కర పరిస్థితి, ప్రపంచాన్ని మహా విపత్తుకు గురిచేయబోతున్నదని లంక ప్రధాని సిరిమావో బండారునాయకే నేడు ఆత్రుతతో వెలిబుచ్చారు.

"బ్రిటన్, ఫ్రాన్సులు యుద్ధానికై పెద్ద ఎత్తున ఆయుధాలు సేకరిస్తున్నాయి. శీఘ్రగతిగా ఏర్పడిన పరిస్థితిలో యుద్ధాన్ని ఎలా నివారించడమో తెలియడంలేదు" అని ఆయన అన్నారు.

కాలువనినియోగదారులసంఘాన్ని నెలకొల్పడమంటే, బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు సూయెజ్‌ని స్వాధీనం చేసుకున్నట్లేనట. దీనిని ఈజిప్టు సాయుధ బలంతో ప్రతిఘటించడం తప్ప గత్యంతరంలేదు అని అన్నారు.

సూయెజ్ సమస్యపై సంప్రతింపుల సంఘాన్ని ఏర్పరచడానికి వాడు చేసిన ప్రతిపాదన విషయాలు నిన్న రాత్రి తమకు అందాయన్నారు.

ఐ. రా. స. ద్వారా పరిష్కరించాలి

జపాన్ విదేశాంగమంత్రి సూచన

టోకియో, సెప్టెంబరు 14

సూయెజ్ కాలువ తగాదాను పరిష్కరించడానికి సాధ్యమైనంత తరచు ఐ. రా. స వేదికనే ఉపయోగించడం అవసరమని జపాన్ విదేశాంగ మంత్రి మామురో షిగెమిట్సు నేడు మంత్రివర్గసమావేశానంతరం పత్రికా విలేఖరులకు చెప్పారు.

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు ఏర్పాటుచేస్తున్న కాలువ వినియోగదారులసంఘంలో జపాన్ చేరుతుందా అని అడ్డగా, ఈ విషయాన్ని ఇంకా బాగా పరిశీలించిగాని నిర్ణయం తీసుకోలేదు అన్నారు.

యుద్ధోన్మాదులతో పాకిస్తాన్ ఇక పాత్తు పెట్టుకోరాదు

తూర్పు బెంగాల్ అవామీ లీగ్ నాయకుని హెచ్చరిక

ఢాకా, సెప్టెంబరు 14

"యుద్ధాన్ని రెచ్చగొట్టే పక్షంతో పాకిస్తాన్ ఇక ఏ-రాంటి పొత్తూ పెట్టుకోదు. అమెరికాతో మైత్రి సంధిచేసుకోవడంద్వారానూ, ఆస్ట్రేలియా, బాగ్దాదుకూటమిలో చేరడానికి సమ్మతించడం ద్వారానూ, పాకిస్తాన్ గతంలో తన స్వేచ్ఛా, పార్శ్వతటస్థ విధానాలను పారద్రోలివేసింది. అమ్ముకొంది. పారద్రోలబడ్డ సమస్యలకు అనుకూలంగా కాదానికి సిద్ధపడింది" అని తూర్పు బెంగాల్‌లో ప్రభుత్వపార్టీ అయిన తూర్పు బెంగాల్ అవామీలీగ్ అధ్యక్షుడు మౌలానాభసాని నేడొక పత్రికాగోష్ఠిలో తెలిపారు.

అవామీలీగ్ ఇప్పుడు తూర్పు బెంగాల్లోనే కాకుండా, కేంద్రంలో కూడా అధికారంలోకివచ్చిన విషయం పాఠకులకు తెలిసినదే.

"ఇకముందు సత్యమైన తటస్థ విదేశాంగ విధానం అనుసరించడం ద్వారా అంతర్జాతీయ రంగంలో పాకిస్తాన్ ప్రతిష్ఠను పెంచేందుకు పాటుపడడమే అవామీ లీగ్ కర్తవ్యం కావాలి" అని అన్నారు.

జోక్యం వ్యవహారాలను గురించి మాట్లాడుతూ, "రాష్ట్రీయ స్వపరిపాలనను గుర్తించకపోతే తూర్పు బెంగాల్ ఇక శ్మశానంగా మారిపోతుందని" ఆయన అవామీ లీగ్ మంత్రివర్గాన్ని హెచ్చరించారు. "పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా తూర్పు బెంగాల్‌ను దోచుకుంటున్నది. ఆ దోపిడీ ఇకనైనా పోతే ఆఫ్రికాలోనివీ గ్రోల్లా తూర్పు బెంగాల్ ప్రజలుకూడా కలసి బాగా పశ్చాత్తాపానికి గురి అవుతారని" ఆయన అన్నారు.

జిబ్బల్‌పూర్‌లో మత కలహాలు

నలుగురి మరణం, పలువురికి గాయాలు

జబ్బల్‌పూర్, సెప్టెంబరు 14

ఈనెల మధ్యాహ్నం ఇక్కడ జరిగిన సంఘర్షణల్లో నలుగురు చనిపోయారు. మరికొంతమంది గాయపడ్డారు.

వెంటనే నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించబడింది.

కర్ఫ్యూ ఉల్లంఘనలు లేవు పాయంత్రం ఆరుగంటలవరకూ అమలులో వుంటాయి.

నగరంలోని కొన్ని ప్రాంతాల్లో దాడులు జరిగాయి. కొన్నిచోట్ల ఉద్రిక్త వాతావరణ కర్ఫ్యులతో పాడుచుకోవడంకూడా జరిగింది.

నిన్న మతకలహాల ప్రారంభం కాగానే పాక్షికంగా కర్ఫ్యూ విధించబడింది. నేటి ఉదయానికి కర్ఫ్యూ ఉపసంహరించుకోబడ్డారు. పరిస్థితి ప్రశాంతంగానే వుంది. గుంపులుగా కూడా తెలియాలు. కాని మధ్యాహ్నానికి మళ్లా సంఘర్షణలు ప్రారంభమయ్యాయి. ఘర్షణల్లో నలుగురు మరణించారు. పలువురు గాయపడ్డారు. అందువలన మరల కర్ఫ్యూ విధించబడింది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

తూర్పు పాకిస్తాన్‌లో ఆహార కొరతను తీర్చడానికి 50 వేల టన్నుల బియ్యం ఇవ్వకపోతే పాకిస్తాన్ ప్రభుత్వం పంపిన అభ్యర్థనను భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది

బ్రిటిష్ యుద్ధోన్మాద వైఖరి

లేబర్‌పార్టీ సభ్యుల తీవ్ర విమర్శ

లండన్, సెప్టెంబరు 14

బ్రిటిషు ప్రభుత్వంపై లేబర్ పార్టీ ప్రతిపక్షపార్టీ అభిరుచుల తీవ్రమైన విమర్శ జరిగింది. పార్లమెంటులో మాట్లాడుతూ ప్రతిపక్షం తరఫున విదేశ వ్యవహారాల నిపుణుడు ఆర్థికి గాడ్రేస్ ఇలా అన్నారు:

"యుద్ధానికా, శాంతికా అనేదానిని ప్రభుత్వాన్ని ఈ ప్రశ్నేగా మన కేళాన్ని యుద్ధంలోకి ఈడ్వకుండా, నివారించడం ప్రతిపక్షం కర్తవ్యం" అని అన్నారు. (ఈ తీర్మానంపై ఓటింగు తరువాత వివరాలను ఇవ్వగలరు ఇవ్వాం—పం)

ఈ మాటలతో ప్రతిపక్షసభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

నిన్న ఈడన్ చేసిన ప్రసంగం కర్వింబే ఘోరణిలో వుందని, ఆ ప్రసంగం బలప్రయోగాన్ని సూచిస్తోందని చాలమంది భావించారని గాడ్రేస్ అన్నారు. భారతదేశమూ, బలగమూ కేవలం, ఆస్ట్రేలియాకూడా వినియోగదారుల సంఘం పథకం గురించి అనుమానంగా వున్నదన్నారు.

కాలువను వడపడానికి బలవంతంగా ఒక అంతర్జాతీయ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చునే, కాలువలో స్వేచ్ఛాసంచారాన్ని గ్యారంటీ చేయడం సాధ్యంకాదన్నారు. అరబ్బులు తమకున్న అనుమతిని సాంకేతిక పరికరాలతో వారు కాలువను నియంత్రణ చేయవలసివస్తుందన్నారు.

ఈజిప్టుపై చర్యతీసుకునే పక్షంలో బ్రిటిష్ యూనియన్‌లోగల కమ్యూనిస్టు నోటలపై ప్రతీకార చర్యలు జరుగుతాయని లాక్ నోట కార్మికుల పక్షాన మాట్లాడుతూ రాడెక్స్ ప్రస్తావించారు. కన్సర్వేటివ్ సభ్యులు వెక్కిరింతగానవ్వారు.

"అపిసూడేశాలలో ఎక్కడెక్కడ బ్రిటిష్ ప్రయోజనాలుంటే అక్కడంతా అట్టి ఉద్యమం ప్రారంభమవుతుంది" అని ఆయన హెచ్చరించారు. బలప్రయోగానికి మద్దతు పూనుకున్నట్లయితే అసియా, ఆఫ్రికాలలో బ్రిటిష్ ప్రయోజనాలకు ప్రమాదం వాటిల్లుతుంది అని అన్నారు.

విశ్వరాజ్యసమితికి వెళ్లినట్లయితే, సమాధానం సుదీర్ఘమవుతుందని చెబుతూ, ఒకవేళ అందువల్ల ఆలస్యం జరిగినప్పటికీ, యుద్ధం కన్నా అదే మెరుగన్నారు. ఇది మూడో సమస్యగనుంచి తగాదామాత్రమే కాదు. ప్రపంచంలో కొంగి ఉండాలంటే శాంతి మార్గణ ఘోరమని సాగుతూ ఉండాలంటే అనేకమయం ఇప్పుడు నిర్ణయం కావలసివుంది అని అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు గెయిట్ స్కెల్ దర్పంలో జోక్యం కలిగించుకున్న ఐ. రా. స. మార్గాలప్రకారమే ప్రభుత్వం బలప్రయోగానికి సమకట్టుగుందని హామీ ఇవ్వాలన్నారు. అందుకు సెల్విన్ లాయిడ్ జవాబు చెబుతూ, "శాంతి మార్గం ప్రకారం శాంతియుత పరిష్కారం సాధించడానికి ప్రయత్నిస్తాం. ఈ కృషి విఫలమైనప్పుడే ఆ తర్వాత తీసుకొనే చర్యల ప్రస్తావన తలెత్తుతుంది" అని అన్నారు.

అంతట లేబర్ సభ్యులు "సిగ్గు, సిగ్గు", "రాజీనామా ఇవ్వు" అని కేకలు వేశారు.

అర్హతల రద్దు చట్టం సవరణ

కర్నూలు, సెప్టెంబరు 14

కేంద్రంచేత, రాష్ట్ర ప్రభుత్వం చేత ఏ కమిటీలోనన్నా సభ్యులుగానో, అధ్యక్షులుగానో నియమించబడినవారు తమ శాసనసభా సభ్యత్వం కోల్పోకుండా చట్టాన్ని మార్చేటందుకు ఆంధ్ర ప్రభుత్వం ఒక బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టింది.

ప్రభుత్వ భీమా కార్పొరేషన్లో గాని, దాని స్థాయి సంఘంలోగాని, దానికి సంబంధించిన వైద్యకమిటిలో గాని నియమించ బడినవారిలో శాసన సభ్యులుంటే వారి సభ్యత్వం రద్దయి అనర్హత వుండదని, దానిని సవరించిన మీద రాష్ట్రప్రభుత్వం తలిల్లును తెస్తోంది.

ఉత్కృష్ట వృత్తియే నిజమైన వైభవము

ప్రభాత్

* స్టవులు * లాంతర్లు * మెంటల్లు * బోలాంతర్లు

ప్రభాత్ ప్రొడక్ట్స్ కంపెనీ.
నోబుల్ చెంబర్స్, పార్సిబజార్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి.

"నీటిసరఫరా పథకాలకు ఇక గ్రాంట్లు ఉండబోవు"

—ఆంధ్ర ప్రభుత్వ ప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 14

పట్నాలలో మంచినీటిసరఫరా పథకాలకూ, మురుగు కాలువ పథకాలకూ అయ్యే ఖర్చును ఆ పట్టణప్రజలే భరించాలికాని సాధ్యమైనంతవరకు రాష్ట్రప్రభుత్వం గ్రాంట్లు ఇవ్వరాదనే నూతన విధానాన్ని అనుసరిస్తున్నామని ఆంధ్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఈ పథకాలకయ్యే ఖర్చును కాట్టుకోడానికి మున్సిపాల్టీలూ, పంచాయితీలూ ప్రజలపై సాధ్యమైనంత ఎక్కువ నీటి పన్ను కేయడమే కాకుండా ప్రతి పన్నుకట్టే ఇంటిలోనూ నీళ్ళు కొళాయిని విధిగా పెట్టుకొని తీరాలంటూ నిర్బంధంకూడా చేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇలా కొత్తగా పెట్టిన కొళాయిలకు నీటి పన్నుతో పాటు బాగు ఉపయోగించే నీటి పరిమాణాన్నిబట్టి అదనపుపన్ను వసూలు చేయవలసివుంటుందన్నారు.

ఇంతకూడా ప్రభుత్వం ఆయా మంచినీటి పథకాలకైన ఖర్చునుబట్టి నీటిపన్నును నిర్ణయిస్తూ వచ్చింది. ఆదిగంగా నిర్ణయించిన పన్నును మునిసిపాలిటీలు 40 సంవత్సరాలు వసూలుచేస్తే ఎంత మొత్తంఅవుతుందో అంత మొత్తానికి ఖర్చులోంచిపోగా మిగిలినదానిలోటుసొమ్ము కేంద్రప్రభుత్వం గ్రాంటు ఇస్తూ వుండేది.

ఇప్పుడు నీరు అమ్ముకోవడం వల్ల ఆదాయం నీటిపథకం ఖర్చులను, దాని నిత్యనిర్వహణ ఖర్చులను, మురుగు కాలువల నిర్మాణం ఖర్చులనుకూడా కొంతవరకు భరించే అంతగా వుండాలి.

నీటి సరఫరా పథకాలు స్వయం పోషకంగా వుండాలని ఆంధ్ర పురపాలక సమితి కార్యదర్శిగారు తీర్మానించారు. తక్కినవారికూడా ఈ విషయాన్ని ఆమోదించవలసిందని సలహా ఇచ్చారు.

ప్రభుత్వం ఈ నూతన విధానాన్ని జిల్లా కలెక్టరులకు పేర్కొంటూ ఆర్థిక క్లిష్టతలవల్ల ఈ గ్రాంట్లు భారాన్ని ప్రభుత్వం భరించజాలదని ఆ ప్రకటనలో చెప్పారు. అందువలన ఆశేక మంచినీటి సరఫరా పథకాలు వాయిదా పడ్డాయన్నారు.

ఈ పథకాలకయ్యే ఖర్చును వాటిని ఉపయోగించేవారే భరించాలికాని పల్లెలనుంచి వసూలు చేసిన పన్నుల ధనంతో పట్నాల పథకాలకు గ్రాంట్లు ఇవ్వడం, పల్లెలను దోచి పట్నాలకు పెట్టినట్లు వుంటుందని ఆ ప్రకటనలో ప్రభుత్వంవారు పేర్కొన్నారు.

బలప్రయోగానికి నార్వే విముఖత

ఆస్లో, సెప్టెంబరు 14

సూయెజ్ తగాదాలో బలప్రయోగానికి దాటితే విధానాన్ని నార్వే ఆమోదించదని నార్వే లేబర్ ప్రభుత్వ పత్రిక "అక్బిదర్ బ్లాడెట్" ప్రకటించింది.

కాలువ వినియోగదారులసంఘం పథకాన్ని తయారుచేసేముందు బ్రిటన్, ఫ్రాన్సులు అమెరికా సూత్రాలను సంప్రతించినందుకు ఈ పత్రిక ఆశ్చర్యం వెలిబుచ్చింది.

వచ్చేఏడాదినుంచీ కర్నూలు వైద్య కళాశాల

కర్నూలు, సెప్టెంబరు 14

వచ్చే ఏడాదినుంచీ కర్నూలు వైద్యకళాశాలలో మొదటి సంవత్సరం కోర్సు ప్రారంభం కానున్నదని కర్నూలు వైద్యకళాశాల ప్రత్యేకాధికారి నేడు పత్రికలవారికి చెప్పారు. వాలంటరుల కిమ్మట్టుగల స్టైపెండ్ పథకాలకోసం అర్థిస్తామనీ, అవి వస్తే రెండవసంవత్సరం కోర్సునూకూడా వచ్చేసంవత్సరంనుంచీ ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

(వి. వి.)

కోస్తా రాష్ట్రంగా నూతన కేరళలో మత్స్యపరిశ్రమకు గొప్ప భవిష్యత్తు ఉండగలదని కేంద్రమంత్రి శ్రీ కృష్ణమాచారి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

సంపాదకవర్గం:
పుచ్చలపల్లి సుందరయ్య
రాజగిరి రాజగోపాలరావు
పాటిబండ్ల రామమూర్తి
పబ్లిషర్, ప్రింటర్ & ఎడిటర్
రాజగిరి రాజగోపాలరావు
స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-2

ఆంధ్ర, రాయలసీమలంతటా త్వరలో విడుదల!

దొర, దొంగగా మారిన కథ

సి. ఐ. డి. (C. I. D.)

దేవ్‌ఆనంద్, షకీలా, వహీదా రహమాన్, జానీవాకర్ నటించిన చిత్రం

సంగీతం: ఓ. పి. నయ్యర్ దర్శకత్వం: రాజ్‌ఖోస్లా

పంపిణీదారు:
హేమలీలా పిక్చర్స్, 66/2 గాంధీనగరం, బెంగుళూరు - 9